ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 27-6-2019 గురువారం సిటీ సంపుటి 45 సంచిక 318

రూ. 6-50. పేజీలు 16+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

కోతికి కోత

సికింద్రాబాద్ వారాసిగూడలో

కోతి చేష్టలంటే ఎవరికైనా ముప్పుతిప్పలే ఉంటుంది. అవి వచ్చి ఇళ్లలోకి చొరబడితే మాత్రం వాటి చేష్టలు భయాందోళన కలిగిస్తాయి. అందుకే వానరాల సంఖ్యను తగ్గించడం కోసం కోతులకూ 'కుటుంబ నియంతణ'.. సారీ.. సంతాన నియంతణ కోసం అటవీశాఖ ఏర్పాట్లు చేస్తోంది. దొరికినవాటిని దొరికినట్లు తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి మళ్లీ అడవిలో వదిలేస్తారట. ఇందు కోసం నిర్మల్ జిల్లాలో ఒక ఆపరేషన్ థియేటర్‌ను సిద్ధం చేస్తున్నారు. ...వివరాలు 2లో

...అయితే ఓకే!

అమ్మానాన్నలు మెచ్చి తెచ్చినా... తమకే నచ్చినా... జీవితభాగస్వామి ఎంపిక విషయంలో నేటి తరం అమ్మాయిలు అచితూచి వ్యవహరిస్తున్నారు. తమ ఆశలకు అనుగుణంగా ఉందనిపించే సంబంధానికే మొగ్గు చూపుతున్నారు. తల్లిదండ్రులను నొప్పించకుండానే, వారి అపార అనుభవాన్ని గౌరవిస్తూనే తమకు నచ్చిన వ్యక్తినే భాగస్వామిగా ఎంపిక చేసుకుంటున్నారు. తల్లిదండ్రులూ ఈ పరిణామాన్ని అంగీకరిస్తున్నారు. పట్టణ భారతావనిలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోందని వత్సరాజ్యసమితి నివేదిక పేర్కొంటోంది. యువతలో వచ్చిన ఈ మార్పుతో కొత్త కాపురంలో అంతా పచ్చదనమే అంటోంది. ఇలాంటి వివాహాలు చేసుకుంటున్న కుటుంబాల్లో ఆర్థికవ్యవహారాలు, సంతానం వంటి కీలకాంశాల్లో ఆడపిల్లల నిర్ణయానికే బలం ఉంటోందని కూడా విశ్లేషించింది. ఘర్షణలు, గృహహింస పాళ్లూ తక్కువేనన్నది వారాస నివేదిక సారాంశం. ...వివరాలు 16లో

చిరుతకు చెర

చిరుత అంటే ఎవరికైనా భయమే. అది ఏకంగా కార్యాలయాల ప్రాంగణంలో సంచరిస్తుంటే ఇంకేమైనా ఉందా! హైదరాబాద్ శివారు పటాన్‌చెరులోని అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన సంస్థ (ఇక్రిశాట్)లో మూడు నెలలుగా సంచరిస్తూ శాస్త్రవేత్తల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న చిరుత ఎట్టకేలకు చిక్కింది. బుధవారం తెల్లవారుజామున ఎరను చూసి బోనులోకి వెళ్లి దొరికిపోయింది. దానికి తుపాకీతో మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహ తప్పాక జూపార్కుకు తరలించారు.

– న్యూస్‌టుడే, పటాన్‌చెరు

ఎంసెట్ ఐచ్ఛికాల వాయిదా

రుసుములపై గందరగోళమే కారణం

జులై 1 నుంచి 4 వరకు అప్షన్లకు అవకాశం

నేటి నుంచి యథాతథంగా ధ్రువపత్రాల పరిశీలన

ఈనాడు, హైదరాబాద్: ఎంసెట్ కౌన్సెలింగ్‌లో కీలక ఘట్టమైన ఐచ్ఛికాల(ఆప్షన్ల) ప్రక్రియ ఊహించినట్లుగానే వాయిదా పడింది. ఈనెల 24 నుంచి కౌన్సెలింగ్ జరుగుతుండగా ఆప్షన్ల ఎంపిక నేడు (గురువారం) ప్రారంభమవ్వాలి. దానిని తాజాగా జులై 1కి మార్చారు. ఆప్షన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాలంటే కళాశాలలు, కోర్సులు, సీట్లు, రుసుముల వివరాలను వెబ్‌సైట్లో ఉంచాలి. అయితే ఇప్పటిదాకా వచ్చే మూడు సంవత్సరాల రుసుం ఎంతన్నది తేలలేదు. మరో వైపు ఆరు కళాశాలలు హైకోర్టును ఆశ్రయించగా ఏఎఫ్ఆర్‌సీ(అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ)కి ప్రతిపాదించిన రుసుములు వసూలు చేసుకోవచ్చని, తుది రుసుములు మాత్రం ఏఎఫ్ఆర్‌సీ నిర్ణయించినవే ఉంటాయని హైకోర్టు తీర్పునిచ్చింది. ...మిగతా 2లో

ఇక సుజల భారత్

- ప్రజా ఉద్యమంగా జల సంరక్షణ
- రంగంలోకి దిగిన కేంద్రం

నీటి ఎద్దడి నెలకొన్న 255 జిల్లాలకు ఇన్‌ఛార్జులుగా సీనియర్ అధికారులు

దేశవ్యాప్తంగా 1 నుంచి జల్‌శక్తి అభియాన్

దిల్లీ: దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో ప్రజలకు నీళ్లు దొరకడం లేదు. పలుచోట్ల పరిస్థితి దయనీయంగా మారింది. తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బిందెడు నీటిని బంగారంలా భావించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తాగునీటి కొరతతో చెన్నైలో కొన్ని కంపెనీలు ఉద్యోగులను ఇంటినుంచే పనిచేయాలని సూచిస్తున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో జల సంరక్షణను ప్రజా ఉద్యమంలా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. దేశంలో తీవ్ర నీటిఎద్దడిని ఎదుర్కొంటున్న 255 జిల్లాలకు ఇన్‌ఛార్జులుగా సీనియర్ అధికారులను నియమించింది. అదనపు, సంయుక్త కార్యదర్శులు సహా పలువురు ఉన్నతాధికారులను 'కేంద్ర ప్రభారీ అధికారులు' గా రంగంలోకి దించింది. కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న 'జల్‌శక్తి అభియాన్ (జేఎస్ఏ)'లో భాగంగా వీరంతా ఆయా జిల్లాల్లో జల సంరక్షణ, సమర్థ నీటిపారుదల కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందిస్తారు. మొత్తం 255 మంది ఉన్నతాధికారులు.. డైరెక్టర్ లేదా డిప్యూటీ కార్యదర్శి స్థాయి కేంద్ర ప్రభుత్వ అధికారులతో పాటు వివిధ స్థాయిల రాష్ట్ర, స్థానిక అధికారులు, భూగర్భ జల నిపుణులు, ఇంజినీర్లతో కూడిన బృందాలతో సమన్వయంగా పనిచేస్తారు. ఈమేరకు సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశాలిచ్చింది. గుర్తించిన బ్లాక్‌లు, జిల్లాల్లో ఈ బృందాలు పర్యటించి.. జల సంరక్షణ తదితర కార్యక్రమాలు సమర్థంగా అమలయ్యేలా చర్యలు చేపడతాయి.

జల్‌శక్తి అభియాన్... జల సంరక్షణపై ప్రధాని నరేంద్ర మోదీ అత్యంత శ్రద్ధ కనబరుస్తున్న నేపథ్యంలో ...మిగతా 2లో

ఫ్లాష్.. ఫ్లాష్... విజయనిర్మల కన్నుమూత

ఈనాడు, హైదరాబాద్: ప్రముఖ నటి, దర్శకురాలు విజయనిర్మల హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి కన్నుమూశారు. సుప్రసిద్ధ నటులు సూపర్ స్టార్ కృష్ణ సతీమణి అయిన ఆమె వయస్సు 73 సంవత్సరాలు. వీరిద్దరూ సుమారు 50 చిత్రాల్లో కలిసి నటించారు. ఏడేళ్ల వయస్సులో తమిళ చలనచిత్ర రంగప్రవేశం చేసిన ఆమె 200లకు పైగా తెలుగు, తమిళ, మలయాళ చిత్రాల్లో నటించారు. 44 సినిమాలకు దర్శకత్వం వహించి 'అత్యధిక చిత్రాలకు దర్శకత్వం వహించిన మహిళ'గా గిన్నిస్ రికార్డును సాధించారు. 15కు పైగా చిత్రాలను నిర్మించారు. ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్య అవార్డును సైతం అందుకున్నారు. పాండురంగ మహాత్మ్యం ఆమె నటించిన తొలి తెలుగు చిత్రం. నటుడు నరేష్ ఆమె తనయుడు.

'రా' అధిపతిగా

బాలాకోట్ వ్యూహకర్త

సామంత్ గోయల్‌కు గూఢచర్య సంస్థ పగ్గాలు

ఐబీ చీఫ్‌గా కశ్మీర్ నిపుణుడు అర్వింద్ 16లో

సామంత్

అర్వింద్

తెలంగాణలో తొలి టైల్స్ పరిశ్రమ

... వివరాలు బిజినెస్ పేజీలో

సచివాలయం శంకుస్థాపన కోసం డి బ్లాక్ వెనుకభాగంలో ఏర్పాట్లు

శాసనసభ భవనం భూమిపూజకు సన్నాహాలు

శంకుస్థాపనలకు

సర్వం సిద్ధం

నేటి ఉదయం
10 గంటలకు సచివాలయం
11 గంటలకు శాసనసభ భవనాలకు
భూమిపూజ

ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా కార్యక్రమాలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ కొత్త సచివాలయం, శాసనసభ భవనాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయం, చట్టసభ నిర్మాణాలు చాలా ప్రాధాన్యమైనవి కావడంతో రెండు కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఉదయం 10 గంటలకు ప్రస్తుత సచివాలయం డి-బ్లాక్ వెనుకభాగంలోని తోటలో సచివాలయ భవనానికి, 11 గంటలకు ఎర్రమంజిల్‌లోని లోధ్ర భవనాల శాఖ ఆవరణలో శాసనసభ భవన నిర్మాణానికి సీఎం భూమి ...మిగతా 2లో

నిగ్గుతేల్చాల్సిందే

- ఏపీలో గత ప్రభుత్వ పనులపై సమీక్ష
- మంత్రులతో ఉపసంఘం
- అవినీతి, అవకతవకలపై విచారణకు ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం

గత ఐదేళ్ల పాలనలో హద్దుల్లేని అవినీతి, సహజ వనరుల విధ్వంసం, భూమి, జలవనరులు, గనుల దోపిడీ, ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి కలిగేలా చేయడం, పేదలను ఆవాసాల నుంచి బలవంతంగా ఖాళీ చేయించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని రాజకీయ అవసరాలకు వాడటం, అస్తవ్యస్త ఆర్థిక విధానాల వంటివి ఎన్నో చోటుచేసుకున్నాయి. అవన్నీ రాష్ట్రాన్ని మళ్లీ చీకటి యుగంలోకి నెట్టేశాయి. అవినీతి, ఆక్రమాలను వెలికితీయడంతోపాటు మళ్లీ పరిస్థితుల్ని చక్కదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఉపసంహరాన్ని నియమిస్తున్నాం.

– ఏపీ ప్రభుత్వ ప్రకటన

2లో

SENSODYNE

gsk

పళ్లు జివ్వుమనటం
సమయంతో పాటు ఇంకా పెరగవచ్చు.
దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు.

పంటి సెన్సిటివిటి అనగా ఏవైనా చల్లని లేదా వేడి పదార్థాలు తాగినా, సేవించినా స్వల్పమైన, జివ్వుమని లాగే అనుభూతి. పంటి లోపల పరాలు ప్రేరేపించబడినప్పుడు ఇది జరుగుతుంది. ఈ పరిస్థితి మరింత అధ్వానంగా మారవచ్చు. నిర్లక్ష్యం చేయరాదు. మీరు రోజూ వాడే టూత్‌పేస్ట్ నుండి Sensodyne-కి మారడం వల్ల లేదా కనిపిస్తుంది. ప్రభావవంతమైన ఉపశమనం కోసం రోజుకి రెండుసార్లు బ్రష్ చేసుకోవాలి.

సెన్సిటివ్ పళ్ల కోసం నం. 1 డెంటిస్ట్ సిఫారసు చేసిన బ్రాండ్.

CHIN/CHSENO/0036/19

GREY/570/19

"నేను Sensodyneని సిఫారసు చేస్తాను"

సెన్సిటివిటి ఉపశమనం క్లినికల్‌గా నిరూపించబడినది.

"2018 సెప్టెంబర్‌లో 12 నెలలు మరియు అంతకు పైబడి సెన్సిటివ్ పళ్ల సమస్య కలిగి ఉన్నవారిపై నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ఆధారంగా. ఫలితాలు ఒకేసారి లేదా ఆశ్చర్యకరంగా మారవచ్చు. మీ అనుభవం వేరుగా ఉండవచ్చు. ©2019, GSK group of companies or its licensors. All rights reserved. Trademarks are owned by or licensed to the GSK group of companies.

ఆపరేషన్ వానరం

పట్టణాలు, నగరాలతోపాటు పల్లెల్లోనూ తీవ్రమవుతున్న కోతుల బెడద ● సంతతి నియంత్రణపై అటవీశాఖ దృష్టి
వైద్యులకు హిమాచల్‌ప్రదేశ్‌లో శిక్షణ ● ఆడ కోతుల కోసం ప్రత్యేక పరికరాలు
నిర్మల్ జిల్లాలో ఆపరేషన్ థియేటర్ ● మరో నాలుగుచోట్ల కూడా ఇదే తరహాలో

ఈనాడు - హైదరాబాద్

కోతి.. నరులకు దగ్గరగా ఉండే వానరాన్ని చూస్తే ముచ్చటపడనివారుండరు. కానీ ఇప్పుడు వీటి బెడద తీవ్రంగా మారిపోయింది. పట్నం, పల్లె అని తేడాలేదు.. దర్జాగా ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లడం.. పంటచేలపై దాడి చేయడం.. ఇల్లు పీకి పందిరేయడం..బడి, గుడి ఎక్కడికి వెళ్లినా.. ఇదే సమస్య. గుంపులుగా తిరుగుతూ ఇవి చేసే దాడాగిరి అంతా ఇంతా కాదు. వీటికారణంగా కొంతమంది తమ ఇంటి పెరట్లో కూరగాయలు పెంచడం మానేస్తుండే.. కొందరు రైతులైతే వీటి బెడద భరించలేకమామూలుగా వేసే పంటలు మానేసి కోతులు ముట్టని పంటలు పండించడానికే మొగ్గుచూపుతున్నారు. అడవులు తగ్గిపోవడంతో వనాల్లో ఉండాల్సిన వానరాలు జనాల్లోకి చొరబడుతున్నాయి. ఏటికేడాది వీటి సంఖ్య పెరుగుతోంది. సమస్య తీవ్రత నేపథ్యంలో కోతుల సంతతిని అరికట్టేందుకు అటవీశాఖ ప్రయత్నాలు మొదలు పెట్టింది. సంతానోత్పత్తి కలగకుండా మగ కోతులకు ఆపరేషన్ చేసే పరిజ్ఞానమే ఇప్పటివరకు ఉండేది. తాజాగా ఆడ కోతుల్లోనూ సంతానోత్పత్తిని నివారించే పరికరాలు అందుబాటులోకివచ్చాయి. ప్రత్యేక భవనాల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్లతో 'ఆపరేషన్ మర్కటం'కు అటవీశాఖ సిద్ధం అవుతోంది.

250 కోతులకు సరిపడా కేంద్రం

నిర్మల్ జిల్లా కేంద్రానికి సమీపంలోని చించొలిలో ప్రయోగాత్మకంగా కోతుల సంతతి నిరోధక ఆపరేషన్లు చేసే థియేటర్‌ను అటవీశాఖ అందుబాటులోకి తీసుకురానుంది. భవన నిర్మాణం.. వైద్యులకు శిక్షణ పూర్తయ్యాయని..ఆపరేషన్ పరికరాలు

> మగ కోతుల్లో మాదిరి కాకుండా ఆడ కోతుల్లో సంతాన నిరోధక శస్త్రచికిత్సను లాప్రోస్కోపీ ద్వారా చేయాలి. ఒక్కో పరికరానికి రూ. 25 లక్షల వరకు అవుతుంది"
> –అటవీశాఖ ప్రత్యేకాధికారి శంకరన్

తేవాల్సిఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో పట్టుకునే కోతుల్ని ఈ కేంద్రానికి తీసుకెళ్లి పిల్లలు పుట్టకుండా శస్త్రచికిత్స చేస్తారు. ఒకేచోట 250 కోతులను ఉంచేలా ఈ కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. శస్త్రచికిత్స పూర్తయ్యాక అవి కోలుకునేవరకు 10 రోజులపాటు అక్కడే ఉంచుతుని గాయంమానాక వాటిని విడిచిపెడతామని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణలో మరో నాలుగుచోట్లు

ఒక్కో కోతి జీవితకాలం గరిష్ఠంగా 20 ఏళ్ల వరకు ఉంటుంది. ఆడ కోతులు 10-12 పిల్లల్ని కంటాయి. అడవులు తగ్గుతుండటంతో ఆహారం కోసం వానరాలు పల్లెలు, పట్టణాలపై పడుతున్నాయి. వీటి సంతాన నియంత్రణ శస్త్రచికిత్సల కోసం చించొలి ఏర్పాటుచేసే ఆపరేషన్ థియేటర్ విజయవంతమైతే తర్వాత హైదరాబాద్, వరంగల్, ఖమ్మంతో పాటు మరోచోట అలాంటి కేంద్రాలను ఏర్పాటుచేయాలని అటవీశాఖ నిర్ణయించింది.

హైదరాబాద్‌లో తగ్గిన పచ్చదనం

హైదరాబాద్‌లోనూ కోతుల సమస్య ఒకప్పుడు తీవ్రంగా ఉన్నా ఇటీవల బాగా తగ్గిందని. . దీనికి కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని అటవీశాఖ వర్గాలు చెబుతున్నాయి. "గతంలో హైదరాబాద్‌లో ఇళ్లలోపలికి, బాల్కనీల్లోకి కోతులు వచ్చి నానా హంగామా చేసేవి. చాలా మంది ఇళ్లలో గ్రిల్స్, జాలీలు ఏర్పాటుచేసుకోవడం వల్ల కోతులకు ఆహారం దొరకడం లేదు. ఏటా హైదరాబాద్‌లో కనీసం వెయ్యికిపైగా కోతులను పట్టుకుని అడవుల్లో వదిలేస్తాం. ఇప్పుడు ఆ సంఖ్య ఐదొందలకు మించడం లేదు. నగరం, శివారులో పచ్చదనం గణనీయంగా తగ్గుతుండడమే దీనికి కారణం. కోతుల బెడద ఎలా ఉన్నా పచ్చదనం తగ్గిపోవడం మాత్రం ఆందోళన కలిగించే పరిణామమే" అని అటవీ అధికారి ఒకరు పేర్కొన్నారు.

నీకింద్రాబాద్ పద్మారావునగర్ శ్రీనివాస కాలనీలో ఇళ్లలోకి చొరబడుతున్న వానరాలు

హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల ప్రణాళికలో మర్కటాలు

హిమాచల్‌ప్రదేశ్‌లో కోతుల సమస్య ఎంత తీవ్రంగా ఉందంటే వాటి నియంత్రణ అంశాన్ని ఇటీవల ఎన్నికల ప్రణాళికలో చేర్చాయి కొన్ని పార్టీలు. యాపిల్ తోటలకు కోతులు ఏటా 3-4 వేల కోట్ల వరకు నష్టం కలిగిస్తున్నాయని అంచనా. గత శాసనసభ ఎన్నికల్లో అక్కడి పార్టీలు వానరాల బెడదను నివారిస్తామంటూ ప్రత్యేక హామీ ఇవ్వడం విశేషం. కోతుల నియంత్రణకు ఆ రాష్ట్రంలో పెద్దఎత్తున ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ శస్త్రచికిత్సలపై అవగాహన కోసం నలుగురు వైద్యులను గత నెలలో హిమాచల్‌ప్రదేశ్‌కు పంపించింది.

వాయు కాలుష్యంతో మహిళలకు అధిక రక్తపోటు!

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో స్వీడన్ పరిశోధకుల అధ్యయనం

లండన్: నివాసాల్లోని వాయు కాలుష్యం కారణంగా భారతీయ మహిళలకు అధిక రక్తపోటు వచ్చే ముప్పు ఎక్కువట! స్వీయన్‌కు చెందిన 'కార్లిలోనా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ హెల్త్' శాస్త్రవేత్తలు ఈ విషయం తేల్చారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని 28 గ్రామాలను సందర్భించిన పరిశోధకులు... మొత్తం 5,531 మంది మహిళల ఆరోగ్య పరిస్థితిని నిశితంగా అధ్యయనం చేశారు. వారి రక్తపోటు, ఇళ్లలో పీఎం 2.5 పరిమాణంలోని దూళికణాల ప్రభావం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు, జీవన శైలి, ఆహార తయారీకి వాడే ఇంధనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఒక్కొక్కరిపైనా సగటున క్యూబిక్ మీటరుకు 33 మైక్రోగ్రాముల మేర పీఎం2.5 పరిమాణంలోని దూళి కణాలు ప్రభావం చూపుతున్నట్లు లెక్కగట్టారు. అధ్యయనంలో పాల్గొన్న మొత్తం మహిళల్లో 46% మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లు తేల్చారు! విచిత్రమేంటంటే... వీరిలో చాలామందికి అసలు తాము హైబీపీతో బాధపడుతున్న సంగతే తెలియదట! "ఇళ్లలో క్యూబిక్ మీటరుకు ఒక్క మైక్రోగ్రాము పీఎం 2.5 దూళికణాలుంటే... మహిళలకు అధిక రక్తపోటు వచ్చే ముప్పు 4% అధికంగా ఉంటుంది. పురుషుల విషయంలో మాత్రం ఈ ముప్పు తక్కువే" అని పరిశోధనకు నేతృత్వం వహించిన అరియడ్నా కర్టో వివరించారు. కాలుష్యం కారణంగా శరీర అంతర్భాగాల్లో ఒత్తిడి పెడుగుతుందనీ... ఫలితంగా వాపులు, అధిక రక్తపోటు, హృద్రోగాలు వచ్చే ముప్పు ఏర్పడుతుందని పరిశోధకురాలు కేథరీన్ తెలిపారు. కాలుష్య నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలను అధిక రక్తపోటు, హృద్రోగాల బారి నుంచి కొంతవరకూ కాపాడవచ్చన్నారు. ఈ పరిశోధనపై ఎపిడెమియాలజీ పత్రిక పూర్తి వివరాలు అందించింది.

ఇక సుజల భారత్

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా జులై 1 నుంచి సెప్టెంబరు 15 వరకు (ఎంపిక చేసిన జిల్లాల్లో నవంబరు వరకు) జేఎస్ఏను అమలు చేయనున్నారు. జల సంపద సృష్టి, చైతన్య కార్యక్రమాల ద్వారా ప్రజా ఉద్యమంగా దీన్ని చేపట్టనున్నారు. గ్రామీణ భారతంలో కాల పరిమితితో కూడిన జల సంరక్షణ, సమర్థ నీటిపారుదల కార్యక్రమాలు చేపడతారు. ఆయా రోజుల్లో సంబంధిత అధికారులు, భూగర్భ జల నిపుణులు, ఇంజినీర్లు తదితరులంతా జల సంరక్షణ కార్యక్రమాల్లో నిమగ్నమవుతారు. 7 నిర్దేశిత ప్రాంతాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను వేగవంతం చేస్తారు. ఇందుకు గాను 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఆయా జిల్లాల్లో.. పరిస్థితి తీవ్రంగా ఉన్న 313 ప్రాంతాలు సహా 1,593 నీటి ఎద్దడి బ్లాక్‌లను గుర్తించారు. ప్రత్యేకించి వేసవిలోను, వర్షాభావంతోను ఎండిపోయిన వివిధ ప్రాంతాల్లో జల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తారు. ఈమేరకు అధికారులు తమ నివేదికలను జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని తాగునీరు, పారిశుద్ధ్య విభాగానికి చెందిన పోర్టల్‌లో సమర్పిస్తారని సీబ్బంది వ్యవహారాల శాఖ అధికారుల్లో పేర్కొంది.

2024 నాటికి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

దిల్లీ: దేశంలోని ప్రతి ఇంటికీ 2024 నాటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో జల సంక్షోభంపై రాజ్యసభలో బుధవారం జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ ఓ ప్రశ్నకు జవాబిస్తూ ఈ విషయాన్ని తెలియజేశారు. నీటి సంరక్షణకు, భూగర్భ జలాలు తోడెయ్యకుండా కేంద్రం చర్యలు చేపడుతుందన్నారు. ఈ సందర్భంగా దేశంలో నీటి ఎద్దడిపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. జలసంరక్షణకు చేపట్టాల్సిన పలు చర్యలను సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. నదుల అనుసంధానం, జల సంరక్షణకు జిల్లాల వారీగా ప్రణాళికలు, వర్షపు నీటిని ఒడిసిపట్టే పథకాలకు సత్వర అనుమతులు వంటివాటిపై సభ్యులు సూచనలు చేశారు. తమిళనాడు, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు ప్రజల నీటి కష్టాల్ని వివరించారు. తక్కువ నీటితో సాగయ్యేలా పంటలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. "భారత్‌లో కేజీ బియ్యం ఉత్పత్తికి 5,600 లీటర్ల నీటిని వినియోగిస్తే.. చైనా కేవలం 350 లీటర్లనే వినియోగిస్తోంది." అని మంత్రి తెలిపారు. పార్లమెంటు సభ్యులు ఎంపీల్యాడ్ నిధుల్ని తమ నియోజకవర్గాల పరిధిలో జల సంరక్షణ ప్రాజెక్టుల కోసం వినియోగించాలని కోరారు.

చెన్నైలో నీటికన్నా బంగారమే చవక

సీపీఎం సభ్యుడు టీకే రంగరాజన్ మాట్లాడుతూ.. చెన్నై ఎండిపోయిన తొలి భారత నగరమని పేర్కొన్నారు. నగరంలో ప్రైవేటు నీటి ట్యాంకు చొప్పున ఒక గ్రాము బంగారం కన్నా ఎక్కువగానే ఉందని, ఇప్పుడు చెన్నైలో నీటికన్నా బంగారమే చవకని, ఇది నిజమని వ్యాఖ్యానించారు. నీటి దుర్వినియోగానికి పాల్పడే వారిని అరెస్టు చేసేలా నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందని ఆర్జేడీ నేత మనోజ్‌కుమార్ ఝా సూచించారు.

ఎంసెట్ ఐచ్ఛికాల వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

దాంతో మరో 75 కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాయి. దీనిపై అప్పీల్‌కు వెళ్లకుండా అష్టన్న ప్రక్రియ చేపడితే విమర్శలు వస్తాయని...గందరగోళానికి దారితీస్తుందని భావించి అధికారులు అష్టన్నను వాయిదా వేశారు.

అందిన హైకోర్టు తీర్పు కాపీ: హైకోర్టు తీర్పు కాపీ బుధవారం అందినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. దీనిపై చర్చించి ఒకటి రెండు రోజుల్లో డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్లనున్నామని వివరించాయి. ఏఎఫ్ఆర్సీ వైర్డన్ నిర్ణయించిన రుసుములను వసూలు చేసేలా ఆదేశించాలని, యాజమాన్యాలు ప్రతిపాదించిన ఫీజు భారీగా ఉన్నందున పెరిగిన మొత్తంలో 50 శాతానికి మించకుండా వసూలు చేసుకునేలా అయినా ఆదేశాలు ఇవ్వాలని అప్పీల్ చేయనున్నట్లు సమాచారం.

ఐచ్ఛికాల గడువు పొడింపు: గతంలో ప్రకటించిన కౌన్సెలింగ్ కాలపట్టిక ప్రకారం ఈనెల 27 నుంచి జులై 4 వరకు అష్టన్న ఇచ్చుకోవాలి. తాజాగా నాలుగు రోజులకు కుదించారు. జులై 1 నుంచి 4 వరకు ఇచ్చుకోవాలి. ధ్రువపత్రాల పరిశీలన మాత్రం గతంలో ప్రకటించినట్లుగా ఈనెల 27 నుంచి జులై 3 వరకు యథాతథంగా జరుగుతుంది. ఈనెల 26 వరకు మొత్తం 45,156 మంది ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ప్రొసెసింగ్ రుసుం చెల్లింపు, స్లాట్ బుకింగ్‌కు చివరి గడువు జులై 1

జాబితా ఇచ్చిన జేఎన్‌టీయూహెచ్

తన పరిధిలోని కళాశాలలు, సీట్ల జాబితాను జేఎన్‌టీయూహెచ్ మంగళవారం రాత్రి ఎంసెట్ ప్రవేశాల కమిటీకి అందజేసింది. వర్సిటీ పరిధిలో 159 ఇంజినీరింగ్ కళాశాలల్లో 79 వేల బీటెక్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. గత ఏడాదితో పోల్చుకుంటే ఏడు వేల సీట్ల వరకు తగ్గాయి. బుధవారంరాత్రి వరకు ఓయూ, కాకతీయ, మహాత్మాగాంధీ వర్సిటీల నుంచి సీట్ల సమాచారం అందలేదు.

వర్షమే చెన్నైని కాపాడాలి

● నీటి ఎద్దడిపై 'టైటానిక్' హీరో ఆవేదన

చెన్నై, సూన్‌టుడే: చెన్నైలో తాగునీటి ఎద్దడిపై 'టైటానిక్' చిత్రం కథానాయకుడు లియొనార్డో డికాప్రియో స్పందించారు. వర్షం మాత్రమే ఆ నగరాన్ని కాపాడగలదని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలిపారు. తమిళనాడులో నీటి సమస్య విశ్వరూపం దాల్చింది. రాష్ట్ర రాజధాని చెన్నై నీటి కోసం అల్లాడిపోతోంది. దీంతో పొరుగు రాష్ట్రాల నుంచి అందాల్సిన నీటి కోసం తమిళనాడు ప్రభుత్వం ప్రయత్నించడంతోపాటు ప్రత్యామ్నాయ మార్గాలనూ అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి పరిస్థితిపై 'టైటానిక్' చిత్రం కథానాయకుడు లియొనార్డో డికాప్రియో తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ఉన్న నాలుగుచెరువులూ అడుగంటడంతో అక్కడ నీటి ఎద్దడి ఏర్పడిందని పేర్కొన్నారు.

డికాప్రియో

లియొనార్డో డికాప్రియో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఫొటో

నాణేలన్నీ చెల్లుబాటు అవుతాయి: ఆర్‌బీఐ

ముంబయి: వివిధ నాణేల చెల్లుబాటుపై రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) స్పష్టతనిచ్చింది. 50 పైసలు, 1 రూపాయి, 2 రూపాయలు, 5 రూపాయలు, 10 రూపాయల నాణేలన్నీ చెల్లుతాయని తెలిపింది.అన్నిరకాల నాణేలు చెల్లుబాటులో ఉన్నాయని ఆర్‌బీఐ బుధవారం స్పష్టంచేసింది. "వేర్వేరు విలువల నాణేల చెల్లుబాటు విషయంలో వ్యాపారులు, ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. కొన్నింటిని చెల్లింపులకు నిరాకరించకపోవడంతో అవి చలామణిలోకి రాకుండా ఆగిపోతున్నాయి. నాణేల విషయంలో వస్తున్న వదంతులను ఎవరూ నమ్మకండి. అన్ని నాణేలను లావాదేవీల్లో నిస్సంకోచంగా వినియోగించుకోవచ్చు"అని ఆర్‌బీఐస్పష్టం చేసింది.

శంకుస్థాపనలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పూజ చేస్తారు. సచివాలయం ప్రస్తుతం 25 ఎకరాల్లో ఉండగా దాన్ని 30 ఎకరాల మేరకు విస్తరించనున్నారు. శాసనసభను 17.9 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారు. 2014 జూన్‌లో తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయ తీరుపై అసంతృప్తి చెందారు. భవన నిర్మాణాలు సరిగా లేవని భావించారు. ప్రగతిభవన్ నిర్మించిన తర్వాత ఆయన సచివాలయానికి రాలేదు. కొత్త సచివాలయానికి నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఎర్రగడ్డ, జైసన్‌పోలో మైదానం వంటివి పరిశీలించినా.. అవి కార్యరూపంలోకి రాలేదు. చివరికి ప్రస్తుతం ఉన్న బోటీ కొత్త సచివాలయాన్ని నిర్మించాలనే నిర్ణయానికి సీఎం వచ్చారు. దీనికి రూ.400 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ప్రస్తుత శాసనసభ భవనం నిజాం కాలం నాటిది కావడంతో ఇప్పటి అవసరాలకు తగ్గట్టుగా నిర్మించాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా వివిధ ప్రాంతాలను పరిశీలించి.. ఎర్రమంజిల్‌లోని రోడ్డు, భవనాల శాఖ సముదాయాన్ని ఎంపిక చేశారు. అక్కడ రూ.100 కోట్లతో శాసనసభ, మండలి, సెంట్రల్ హాల్‌లను నిర్మిస్తారు. కొత్తగా నిర్మించనున్న సచివాలయం, శాసనసభ భవనాల శంకుస్థాపన ఏర్పాట్లను వాస్తు నిపుణుడు సుద్దాల సుధాకర్ తేజ బుధవారం పరిశీలించారు. శంకుస్థాపన కార్యక్రమాలకు సీఎంతోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనేతలను ఆహ్వానించారు.

ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న వాస్తునిపుణుడు సుద్దాల సుధాకర్ తేజ

నమూనాలకోసం ఆర్కిటెక్టులకు లేఖలు రాయనున్న ప్రభుత్వం

సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణానికి మరికొందరు ప్రముఖ ఆర్కిటెక్టుల నుంచి నమూనాలు ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే నిర్మాణాలను చేపట్టే క్రతువులో భాగస్వాములు కావాలంటూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన పది మంది ఆర్కిటెక్టులకు లేఖలు రాయనుంది. సచివాలయ నిర్మాణానికి ఇప్పటికే ముంబయికి చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ హఫీజ్ కాంట్రాక్టర్ రూపొందించిన నమూనాల్లో ఒకదానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సూత్రప్రాయ ఆమోదాన్ని తెలిపి.. కొన్ని మార్పులు సూచించారు. ఆయనను సచివాలయ భవనాలకు కన్సల్టెంట్ ఆర్కిటెక్టుగా నియమించేందుకు అధికారులు దస్త్రాన్ని సైతం సిద్ధం చేస్తున్నారు. ఈ లోగా మరో ఆర్కిటెక్టు కూడా నమూనానను ఇచ్చేందుకు ముందుకొచ్చారు. మరోవైపు శాసనసభ, మండలి, సెంట్రల్ హాల్ నిర్మాణానికి ఇంకా నమూనాలు సిద్ధం కాలేదు. ఈ సమయంలో మరికొందరు ప్రముఖుల నుంచీ నమూనాలు ఆహ్వానించాలన్న ఆలోచన ప్రభుత్వానికి వచ్చింది. నూతన భవనాల నమూనాలతోపాటు ప్రస్తుత సచివాలయంలో ఉన్న భవనాల కూల్చివేతలు ఎలా చేపట్టాలి తదితర అంశాలపై అధ్యయనం చేసి నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ వారం చివరిలోగానీ, వచ్చే వారం లోగానీ ఉపసంఘం సమావేశం కానుంది. ఆ సమావేశం అనంతరం ఆర్కిటెక్టులకు లేఖ రాయాలని భావిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు బుధవారం 'ఈనాడు'తో చెప్పారు. అనంతరం నమూనాలన్నింటిని పరిశీలించి సీఎం కేసీఆర్ తుది నిర్ణయం తీసుకుంటారన్నారు.

నిగ్గుతేల్చాల్సిందే

ఈనాడు, అమరావతి: ఏపీలో గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు, చేపట్టిన ప్రాజెక్టులు, అమలు చేసిన కార్యక్రమాలు, అప్పట్లో చేసుకున్న ఒప్పందాలు, కాంట్రాక్టుల వంటి అంశాలన్నింటినీ అమూలాగ్రం సమీక్షించి.. ఎక్కడెక్కడ అక్రమాలు చోటుచేసుకున్నాయో వెలికితీసి.. చర్యలపై తగిన సిఫార్సులు చేసేందుకు ఐదుగురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర విభజన తర్వాత పరిపాలనలో, పోలవరం, రాజధాని పనుల వంటి ప్రధాన ప్రాజెక్టుల్లో, గనుల లీజులు, ఐటీ ప్రాజెక్టుల వంటి వాటిలో, విద్యుత్తు రంగంలోని పీపీఏల్లో అవినీతి, అవకతవకలు, సమాచార దుర్వినియోగం, బంధుప్రీతి వంటివి చోటు చేసుకున్నాయా? అన్న అంశాల్ని ఉపసంఘం సమీక్షించడంతోపాటు చేపట్టాల్సిన చర్యలను సిఫార్సు చేయనుంది. వీటితోపాటు పారదర్శక, అవినీతి రహిత పాలన, ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన విధానాలను ఉపసంఘం సూచిస్తుంది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కమిటీకి 6వారాల గడువిచ్చింది.

ఐదుగురు మంత్రులు

మంత్రివర్గ ఉపసంఘంలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కురసాల కన్నబాబు, పి.అనిల్ కుమార్, మేకపాటి గౌతమ్‌రెడ్డి సభ్యులుగా నియమితులయ్యారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఎంపీలు విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మిథున్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు హాజరవుతారు. సీఆర్డీఏ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధక విభాగం నుంచి సూపరింటెండెంట్ స్థాయికి తగ్గని సీనియర్ అధికారులతో కూడిన బృందం సహకారం అందించనుంది.

అవినీతి బాగోతాలపైనే విచారణ: జగన్

గత ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అవినీతి బాగోతాలపైనే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం జగన్ ప్రకటించారు. అప్పట్లో వివిధశాఖల్లో తీసుకున్న నిర్ణయాలు, విధానాలు, ప్రాజెక్టులకు సంబంధించి విచారణ జరిపిస్తామని తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో విద్యుత్తు రంగంపై సమీక్ష సందర్భంగా సీఎం ఈ నిర్ణయాలను వెల్లడించారు.

కమిటీ సమీక్షించాల్సిన కీలకాంశాలు..

- గత ప్రభుత్వం తీసుకున్న ప్రధాన విధాన నిర్ణయాలు, కార్యక్రమాలు, పథకాలు, వాటిని అమలు చేసిన విధానంవల్ల, ప్రారంభించిన ముఖ్య ప్రాజెక్టులు, ఏర్పాటు చేసిన సంస్థలవల్ల అత్యంత విలువైన ఆర్థిక, సాంస్కృతిక, మానవ వనరుల దుర్వినియోగం ఏమైనా జరిగిందా? రాష్ట్ర అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడిందా? సమాజంలోని వివిధ వర్గాలకు కష్టం కలిగిందా?
- విధానాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులను చేపట్టడంలో, సంస్థల్ని ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వ లక్ష్యం ఏమిటి? ఏ ప్రయోజనాలను ఆశించి చేశారు? అవన్నీ ప్రభుత్వ నిబంధనలకు లోబడే జరిగాయా?
- వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రొక్యూర్‌మెంట్, టెండర్ ప్రక్రియల్లో అనుసరించిన విధానాలు, మరీ ముఖ్యంగా ప్రధాన పనులు, వస్తు, సేవల కాంట్రాక్టులు ఇవ్వడంలో అనుసరించిన విధానాలు, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులు (పీపీపీ), స్పెస్‌షాలెంజ్ ప్రొక్యూర్‌మెంట్, భూమి, నీరు, గనులు, విద్యుత్తు వంటి ప్రభుత్వ వనరుల కేటాయింపుల వంటివి నిబంధనల ప్రకారమే జరిగాయా? ప్రజా ధనానికి నష్టమేమైనా వాటిల్లిందా? ఎవరికైనా అవాంఛిత లబ్ధి చేకూర్చారా?

ఒప్పందాలపై దృష్టి

- గత ప్రభుత్వం వివిధ సంస్థలతో చేసుకున్న ముఖ్యమైన అవగాహనా ఒప్పందాలను (ఎంవోయూ), అగ్రిమెంట్లను (ఎంవోయే), జారీ చేసిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌లను (ఎల్‌వోఐ), సంయుక్త భాగస్వామ్య ప్రాజెక్టులను (జేవీ), ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహక సంస్థల వంటి వాటిని కమిటీ సమీక్షిస్తుంది. స్వదేశీ, విదేశీ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేరుగా ప్రభుత్వ సంస్థలుగానీ, ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్‌లు, అనుబంధ సంస్థలు చేసుకున్న ఒప్పందాలు, ఏర్పాటు చేసిన జేవీలు వంటివి హేతుబద్ధంగానే జరిగాయా? ఎలాంటి విధానాలు అనుసరించారు? ఎంత ఖర్చయింది? మానవ వనరుల్ని ఏ మేరకు వినియోగించారు? దానివల్ల అంతిమంగా వచ్చిన ఫలితమేంటి? దానిలో ప్రజాప్రయోజనం ఏమైనా ఉందా? పాలన సామర్థ్యం పెంచేందుకు అవేమైనా దోహదం చేసేవేనా? ప్రభుత్వ వనరుల దుర్వినియోగం ఏమైనా జరిగిందా? ఈ మొత్తం ప్రక్రియల్లో అవినీతి, బంధుప్రీతి, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ వనరుల దుర్వినియోగం వంటివి ఏమైనా జరిగాయా?
- గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన వివిధ కార్పొరేషన్లు, సొసైటీలు, కంపెనీలు, అథారిటీలు, సంయుక్త భాగస్వామ్య సంస్థలు, ప్రత్యేక వాహక సంస్థల్లో మొత్తంగా మంత్రుల కమిటీ సమీక్షిస్తుంది. వాటి పనితీరు, వాటిని ఏ ప్రయోజనం కోసం ఏర్పాటు చేశారో అది నెరవేరిందా? లేదా? వాటిని కొనసాగించాలా? రద్దు చేయాలా?
- గత ప్రభుత్వ హయాంలో ప్రధాన భూకేటాయింపులు, దానికి అనుసరించిన విధానాలు, ఏ ధరలకు భూములను కేటాయించారు? ఏ లక్ష్యంతో భూములను కేటాయించారో అది నెరవేరిందా? భూముల కేటాయింపులు, ఒప్పందాల్లో అవినీతి, క్విడ్ ప్రోకో, నిధుల దుర్వినియోగం, బంధుప్రీతి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగేలా వ్యవహరించడం వంటివి జరిగాయా?
- గత ప్రభుత్వ హయాంలో ఏ అవసరం కోసం గనులను కేటాయించారు? అనుసరించిన విధానాలేంటి? ఏ ప్రయోజనాన్ని ఆశించి కేటాయించారో అది నెరవేరిందా? కేటాయింపు వెనుక అవినీతి, బంధుప్రీతి, క్విడ్‌ప్రోకో, ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా వ్యవహరించడం వంటివి జరిగాయా?

ఐటీ ప్రాజెక్టులపై సమీక్ష

గత ప్రభుత్వం ప్రారంభించిన, అమలు చేసిన మొత్తం ఐటీ ప్రాజెక్టుల సమీక్ష. వాటికి ప్రోత్సాహకాలు అందజేయడంలో అవకతవకలు, మేధోహక్కుల ఉల్లంఘనలు జరిగాయా? ప్రభుత్వ, ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని రాజకీయ, వ్యక్తిగత అవసరాలకు దుర్వినియోగం చేశారా?

పోలవరం, సీఆర్‌డీఏపై...

పోలవరం ప్రాజెక్టు, సీఆర్‌డీఏ కార్యకలాపాలు, రాజధానిలో చేపట్టిన పనులు, సొంతాశ్రయాలు, విమానాశ్రయాలు, జాతీయ రహదారి ప్రాజెక్టుల వంటి వాటిని కమిటీ ప్రత్యేక శ్రద్ధతో, ఆమూలాగ్రం పరిశీ

న్యాయం చేయాలనుకుంటే వ్యాజ్యం అడ్డంకి కాదు

- అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి: జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉంటే న్యాయస్థానంలో ఉన్న వ్యాజ్యం అడ్డంకి కాదని ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. కోర్టులో వ్యాజ్యం ఉన్నందున ఆ ప్రక్రియ ముందుకు సాగదని పేర్కొనడం తప్పన్నారు. అగ్రిగోల్డ్ తెలంగాణ వినియోగదారులు, ఏజెంట్ల సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ.. సమస్య తలెత్తినప్పుడే అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని అరెస్టు చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. అప్పట్లో కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ అధికారులు.. చెల్లింపులకంటే ఆస్తులు అధికంగా ఉన్నాయి, అరెస్టు చేస్తే బాధితులకు అన్యాయం జరుగుతుందని ప్రకటించి తప్పుడోవ పట్టించారని విమర్శించారు. ఇప్పుడు ఏర్పడిన సమస్యకు ప్రభుత్వ తప్పిదమే కారణమన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి రూ.500కోట్లు ఇవ్వడం పెద్ద సమస్య కాదని, ఇస్తారన్న విశ్వాసం ఉందని అభిప్రాయపడ్డారు. తెజస అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు బాధితులకు రావాల్సిన డబ్బును చెల్లిస్తామని ప్రకటించాయని, ఇక్కడి ప్రభుత్వమూ చెల్లించాలని కోరారు. న్యాయం జరిగే దాకా పోరాటం కొనసాగాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశం కానున్న తరుణంలో అగ్రిగోల్డ్ సమస్యను ప్రధానంగా చర్చకు తేవాలని సూచించారు. గవర్నర్ సైతం ముఖ్యమంత్రులకు హితోపదేశం చేయాలని కోరారు. సీపీఐ హైదరాబాద్ కార్యదర్శి నర్సింహ మాట్లాడారు. అగ్రిగోల్డ్ బాధితుల తరపున న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన అండాల్ రమేష్‌బాబు, న్యాయవాది శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ జిల్లాల బాధితులు తమ బాధలు వివరించారు.

ఒకేసారి కల్యాణలక్ష్మి..

రెండుసార్లు కుదరదు: జీసీ సంక్షేమ శాఖ

ఈనాడు, హైదరాబాద్: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లకు ఆర్థిక సహాయాన్ని ఆయా సందర్భాల్లో ఒకేసారి అందిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీలకు రూ.1,00,116 వంతున ఈ సహాయం చేస్తామని; వధువు/వరుడి వివాహం మొదటిదా రెండోదా అనే సంబంధం లేకుండా వారు ఒకేసారి సహాయానికి అర్హులని వెల్లడించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉత్తర్వులు జారీచేశారు. నిధుల మంజూరు సమయంలో లబ్ధిదారు గతంలో ఇదే పథకం కింద సహాయం పొందారా లేదా అని మాత్రమే చూస్తామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తామని పేర్కొన్నారు.

పార్టీ ఆఫీసుల నిర్మాణానికి తెరాస నేతల విరాళాలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి చేపట్టిన పార్టీ జిల్లా కార్యాలయాల నిర్మాణానికి శాసనసభ్యులు, మండలి సభ్యులు తమ నెల వేతనాలను పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు విరాళంగా అందజేశారు. ప్రగతిభవన్‌లో బుధవారం కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, శంబీపూర్ రాజులు రూ. 2.50 లక్షల చొప్పున చెక్కులను అందించారు. పార్టీ జిల్లా కార్యాలయాల నిర్మాణం కోసం ప్రజాప్రతినిధులు విరాళాలు ఇవ్వడంపై కేటీఆర్ వారిని అభినందించారు.


తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు. పక్కన ఎమ్మెల్యే వివేకానంద గౌడ్

ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల్ని నియంత్రించాలని వినతి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: దేశంలోనే మరెక్కడా లేని విధంగా, తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులను అడ్డూ అదుపూ లేకుండా పెంచుతున్నారని; దీన్ని ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని ఇంజినీరింగ్ కాలేజెస్ పేరెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఐకాస అధ్యక్షుడు పగడాల లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ జి.శ్రీనివాస్‌తో పాటు సంస్థ నాయకుడు ఎస్.శ్రీనాథ్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ బుధవారం సోమాజిగూడలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అడ్మిషన్స్, ఫీ రెగ్యులేషన్ కమిటీకి వెంటనే ఛైర్మన్‌ను నియమించాలని, 2019-20, 2021-22 కాలానికి సహేతుకమైన ఫీజుల్ని నిర్ణయించాలని కోరారు. రాష్ట్రంలో రూ.3లక్షల దాకా ఫీజులు ఉన్నాయని నిరసన వ్యక్తంచేశారు. ఫీజుల నియంత్రణ జరగకుంటే ఆందోళన చేపట్టక తప్పదని వారు హెచ్చరించారు. సమావేశంలో ఏఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ శంకర్, ఓయూ నిరుద్యోగ సంఘం నాయకుడు చిన్నగాని దయాకర్, పీడీఎస్‌యూ నేత రంజిత్, న్యాయవాది శ్రావణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుగా టంకశాల అశోక్

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ అంతర్ రాష్ట్ర సంబంధాల సలహాదారుగా సీనియర్ పాత్రికేయులు టంకశాల అశోక్‌ను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు ఇవి వెలువడ్డాయి. నియామకం అనంతరం అశోక్ టీసీ కమిషన్ ఛైర్మన్ టీఎస్ రాములుతో ప్రగతిభవన్‌లో కేసీఆర్‌ను కలిశారు. తనను ప్రభుత్వ సలహాదారుగా నియమించిందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రాష్ట్రాలతో మంచి సంబంధాలు కొనసాగించాలనే సీఎం ఆదుగుజాడల్లో నడుస్తానని అశోక్ చెప్పారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న టంకశాల అశోక్. చిత్రంలో జీసీ కమిషన్ ఛైర్మన్ రాములు

2,940 మంది పిల్లలకు రైల్వే రక్షణ

ఈనాడు, హైదరాబాద్: గడచిన మూడేళ్లలో దక్షిణ మధ్య రైల్వే 2,940 మంది పిల్లల్ని రక్షించింది. వీరిలో 2252 మంది బాలురు, 688 మంది బాలికలు ఉన్నారు. వివిధ కారణాలతో ఇంటి నుంచి వచ్చేసిన, తప్పిపోయిన పిల్లలను పలు రైల్వేస్టేషన్లలో గుర్తించి కాపాడినట్లు రైల్వే బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, తిరుపతి, విజయవాడ వంటి ప్రధాన స్టేషన్లలో బాల సహాయ కేంద్రాలను ఏర్పాటుచేశారు. రైల్వేస్టేషన్లలో అమర్చిన సీసీ కెమెరాలు, సంబంధిత విభాగాలతో సంప్రదింపుల ద్వారా.. స్టేషన్లలో ఒంటరిగా కన్పించే పిల్లలను గుర్తిస్తున్నట్లు సీపీఆర్వో సీహెచ్ రాజేశ్ తెలిపారు. అక్రమంగా రవాణా అవుతున్న 84 మంది పిల్లలను రక్షించి, నేరగాళ్లపై కేసులు పెట్టినట్లు వెల్లడించారు.

వర్షాలున్నచోట్ల హరిత హారం

అటవీశాఖ మంత్రి ఆదేశాలు

ఈనాడు, హైదరాబాద్: హరిత హారం అధికారిక ప్రారంభోత్సవం కోసం ఆగకుండా, మంచి వర్షాలు ఉన్నచోట్ల వెంటనే మొక్కలు నాటే కార్యక్రమం మొదలుపెట్టాలని అధికారులను అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. ఐదో విడత హరిత హారంపై బుధవారం అరణ్యభవన్‌లో సమీక్షించిన ఆయన.. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపైనా దృష్టి పెట్టాలన్నారు. అధికారులు గ్రామాలవారీగా పర్యటించి ఏ మేరకు మొక్కలు నాటవచ్చన్నదానిపై సర్పంచులు, వార్డుసభ్యులకు సూచనలు ఇవ్వాలన్నారు. సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా, అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ప్రశాంత్‌కుమార్ ఝా పాల్గొన్నారు.

కాలుష్య పరిశ్రమలపై కఠిన వైఖరి

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ, పర్యావరణ శాఖల మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో పెరుగుతున్న వాయుకాలుష్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, తనిఖీలను వెంటనే ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. ఆయన బుధవారం పీసీబీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పీసీబీ సభ్యకార్యదర్శి వి.అనిల్‌కుమార్, అధికారులు విశ్వనాథం, నగేష్, రమేష్ గుప్తా పాల్గొన్నారు.

నేడు, రేపు ఒక మోస్తరు వర్షాలు!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో కొన్నిచోట్ల గురు, శుక్రవారాల్లో ఒక మోస్తరు వర్షాలుపడే అవకాశాలున్నాయని వాతావరణ అధికారి రాజారావు తెలిపారు. ఒకట్రెండు చోట్ల భారీవర్షాలు కురిసే సూచనలున్నట్లు చెప్పారు. కోస్తాంధ్ర తీరానికి దగ్గరలో బంగాళాఖాతంలో 3.1 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. అందువల్ల ఈ నెల 30న అల్పపీడనం ఏర్పడవచ్చని, అప్పటినుంచి భారీవర్షాలు కురవవచ్చని పేర్కొన్నారు. మొత్తం 90 ప్రాంతాల్లో బుధవారం వానలుపడ్డాయి. అధికంగా టేక్మాలులో 29.5 మిల్లీమీటర్లు, వేలేరు 27.8, తాటికొండ 24.5, చీకోడు, మల్లారంలో 23.5, మల్లాపూర్ 23, నేరడిగొండలో 19.8 మి.మీ. వర్షం కురిసింది.

అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ

తెదేపా నేత రావుల విమర్శ

ఈనాడు, హైదరాబాద్: ఒకప్పుడు మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ ఆ తర్వాత పెద్దయెత్తున అప్పుల్లో కూరుకుపోయిందని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖరరెడ్డి ఆరోపించారు. పార్టీ నాయకులు బక్కని నర్సింహులు, సామ భూపాల్‌రెడ్డితో కలిసి బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని; సచివాలయం భవనాలను ఎందుకు కూలుస్తున్నారో, అసెంబ్లీని ఎందుకు మారుస్తున్నారో రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెరాస ప్రభుత్వపు కూల్చివేతల జాడ్యం కేసీఆర్‌తో పాటు ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు పట్టుకుందన్నారు.

ప్రభుత్వంలో విలీనం చేయండి

ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ డిమాండ్

కవాడిగూడ, న్యూస్‌టుడే: ఇకనైనా టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణకు చెందిన జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు బుధవారం ధర్నాచౌక్‌లో నిరాహార దీక్ష జరిపిన సందర్భంగా మాట్లాడుతూ; సంస్థతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు విలీనమే పరిష్కారమని స్పష్టంచేశారు. ఈ మేరకు గతంలోనే ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కొత్త బస్సులు కొనాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీచేయాలని, వేతన సవరణ జరపాలని ఆయన కోరారు. సకాలంలో డీఏ చెల్లించాలని, ప్రతినెలా మొదటి తేదీనే జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ- డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులకు మరింత భద్రత కల్పించాలని, తార్నాక ఆస్పత్రిలో వైద్య సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. దీక్షలో యూనియన్ నాయకులు నర్సయ్య, టీఎస్ఎస్ రావు, కృష్ణ, శ్రీనయ్య, వీవీకే రావు, చెన్నయ్య, రాజయ్య పాల్గొన్నారు.

GREENKO ENERGIES PRIVATE LIMITED Greenko

INVITATION FOR BIDS
INTERNATIONAL COMPETITIVE BIDDING (ICB)

Bid Ref. IREP/PINNAPURAM/ELECTRO-MECHANICAL PACKAGE (F&V)/003, Date: 27.06.2019

M/s. Greenko Energies Private Limited (GEPL) invites sealed bids from eligible EPC Contractors for **"Supply, Erection, Testing & Commissioning of Electro-Mechanical Package"** on EPC Basis for **IREP-1200 MW (Fixed & Variable Speed M/c's)** Pumped Storage Project in A.P., India.

- Interested Bidders may download the ICB - ITB from the website of **www.geplirep.com**

For further details and queries please contact by e-mail: **icb-em@geplirep.com**

The due date for submission of bids Documents is 07th Aug'2019

CHANDIGARH UNIVERSITY www.cuchd.in 1800 200 0025
Discover. Learn. Empower.

MERIT BASED SCHOLARSHIP



*"Securing **91.3% marks** in 12th & a good rank in JEE helped me to grab Chandigarh University's **100% Scholarship,** which covers my entire tuition fees."*
SHUBHAM SINGH (BE-CSE)

ELIGIBILITY	(%) MARKS	SCHOLARSHIP (%)
12th Standard	=>90%	50% of Semester Fee
	85-89.99%	20% of Semester Fee
	80-84.99%	10% of Semester Fee

OTHER SCHOLARSHIPS
- 100% Scholarship for Upto 25000 Rank in All India JEE
- Sports, Defence, Sibling, Single Girl Child and more...

For detailed information about Scholarships, click **www.cuchd.in/scholarship/**

Scholarships worth ₹ 30 Crore have been awarded to students since inception | Total 39,179 students have benefitted from our various scholarships so far

HYDERABAD OFFICE: 89782 95401 — 6-3-887, 2nd Floor, MCP Arcade, Raj Bhavan Road, Somajiguda
VIJAYWADA OFFICE - 90325 25353 — Dr. No- 39-14-5, 1st Fl., Datti Simhadri Street, Lobbipeta, Opp. Gateway Hotel, Bundar Road
SUNDAY OPEN
CAMPUS: NH-95, Chandigarh-Ludhiana Highway, Greater Mohali, Punjab

netmeds.com™
ఇండియాకి ఫార్మసీ

4ఎవర్ హెల్థీ, 4ఎవర్ హ్యాప్పీ!

ఆరోగ్యాన్ని భాద్యతతో అందించినందుకు ఈ రోజు మనం ఈ 4 సంవత్సరాలని జరుపుకుంటున్నాం

ఫ్లాట్ 20% తగ్గింపు* ప్రిస్క్రిప్షన్ మెడిసిన్స్‌పై
+
104% క్యాష్ బ్యాక్* గరిష్ట రూ3000 సూపర్ క్యాష్
ప్రత్యేక వార్షికోత్సవ ఆఫర్ జూన్ 29 వరకు చెల్లుతుంది
+
సెలెక్ట్ E-వాలెట్స్ నుంచి పే చెయ్యండి ఇంక సంపాదించుకోండి క్యాష్ బ్యాక్* ₹400 వరకు

కూపన్ కోడ్ **NMSHAPPY104**

పెద్ద వేడుకలు, పెద్ద పొదుపులు.

హెల్త్ కేర్ 70% వరకు

ఆయుర్వేదం 50% వరకు

హోమియోపథీ 30% వరకు

లైఫ్ స్టైల్ 60% వరకు

బేబీ మరియు మదర్ కేర్ 55% వరకు

పర్సనల్ కేర్ 60% వరకు

డివైసస్ 65% వరకు

న్యూట్రిషన్ మరియు సప్లిమెంట్ 70% వరకు

*104% క్యాష్ బ్యాక్ మందులపై మాత్రమే వర్తిస్తుంది

కాల్: 72007 12345(లేదా) మమ్మల్ని దీనిపై విజిట్ చేయండి:www.netmeds.com
నెట్‌మెడ్స్ యాప్‌ని దీనిపై డౌన్‌లోడ్ చేసుకోండి Google play App Store
#HarGharMeinMahi

ప్రిస్క్రిప్షన్ మందులు కచ్చితంగా రిజిస్టర్డ్ మెడికల్ ప్రొఫెషనర్ ద్వారా జారీ చేయబడిన ప్రామాణికమైన ప్రిస్క్రిప్షన్‌పై మాత్రమే ఇవ్వబడతాయి | *నియమ-నిబంధనలు వర్తిస్తాయి.

Eenadu epaper

ఈనాడు నగరాలకేదీ నగిషీ?

నగరీకరణే, ఈ సహస్రాబ్దిలో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అతి సంక్లిష్ట సమస్య. 2030 సంవత్సరం నాటికి విశ్వమానవాళిలో 60శాతం పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తారన్నది నిపుణుల అంచనా. ఇంచుమించు ఆ సమయానికి ఇక్కడ స్థూల దేశీయోత్పత్తిలో 80 శాతం దాకా నగరాల నుంచే సమకూడుతుందంటూ, అందుకు తగ్గట్టు మౌలిక సదుపాయాలు, సేవలతో పట్టణీకరణ ఊపందుకొనకపోతే ఆర్థిక ప్రగతే మందగిస్తుందన్న అధ్యయనాలూ వెలుగు చూశాయి. సజావుగా తీర్చిదిద్దుకుంటే పట్టణాలు, నగరాలే భావి భారతావనికి భాగ్య ప్రదాయినులవుతాయన్న విశ్వాసమే- నాలుగేళ్ల క్రితం ఏకకాలంలో మూడు ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టడానికి మోదీ ప్రభుత్వాన్ని ప్రేరేపించింది. అమృత్ (అటల్ పట్టణ రూపాంతరీకరణ పునరుజ్జీవన పథకం), అందరికీ గృహయోజన, ఆకర్షణీయ (స్మార్ట్) నగరాల పథకాలతో పట్టణ భారతం రూపురేఖలే మార్చేస్తామని కేంద్రం అప్పట్లో ఢీమాగా ప్రకటించింది. తాగునీరు, పారిశుద్ధ్యం, వరద నీటి కాల్వల నిర్మాణం, ఈ-పరిపాలన ద్వారా 500 పట్టణాల సముద్ధరణకు ఉద్దేశించిన 'అమృత్' కార్యాచరణ మార్గదర్శకాల్ని స్థానిక సంస్థల ప్రతినిధులతో ప్రధాన మంత్రే నేరుగా పంచుకోవడం- అప్పటిదాకా దేశం కనీవినీ ఎరుగని విశేషం. నిర్దేశిత గడువు ఏడాదే మిగిలి ఉండగా గత జనవరి నాటికి సుమారు రూ.79వేల కోట్ల విలువ చేసే 5,400కు పైగా ప్రాజెక్టులకు గాను పూర్తయినవి 20 శాతమేనన్న గణాంకాలు విస్మయపరుస్తున్నాయి. 'అమృత్' కింద తలపెట్టిన పనుల పరిపూర్తిలో తమిళనాడు, పశ్చిమ్ బంగ ముందుండగా- గుజరాత్, ఏపీ, కేరళల్లో 50కిపైగా ప్రాజెక్టులు ఒక కొలిక్కి వచ్చాయి. బిహార్, అసోమ్ లాంటిచోట్ల పనుల అమలు కదులూ మెదులూ లేకపోవడం 'అమృత్' మౌలిక స్ఫూర్తినే నీరుకారుస్తోంది.

దేశంలోని పట్టణప్రాంతాల్లో 2012నాటికే కోటీ 88లక్షల దాకా ఇళ్ల కొరత ఉందని అధ్యయనాలు వెల్లడించాయి. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు కోటికిపైగా, అల్పాదాయ వర్గాలకు 74లక్షలకు మించి గృహాల అవశ్యకత నెలకొన్నట్లు గణాంకాలు చాటాయి. ప్రతి నిరుపేద సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యమన్న కేంద్రం 2021-22 నాటికి 2.91 కోట్ల మేర ఇళ్ల నిర్మాణానికి సంకల్పించింది. 2016-19 మధ్యకాలంలో నిర్మాణం పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చినవి దాదాపు 89 లక్షలేనంటే, గడువులోగా లక్ష్యసాధన ఎంత కష్టతరమో ఇట్టే బోధపడుతుంది. ఆంధ్రప్రదేశ్ వంటి చోట్ల పునాదులైనా తీయని 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' ఇళ్ల సంఖ్య వేలల్లో ఉంది. గృహ నిర్మాణ వివరాల్ని సంబంధిత పోర్టల్‌లో పొందుపరచని కారణంగా తెలంగాణనుంచి నిధులు వెనక్కి తీసుకోదలచామని రాజ్యసభాముఖంగా కేంద్రం వెల్లడించడం, రాష్ట్రాలతో సమన్వయ లోపాల్ని పట్టిచ్చేదే. మూడు నెలల క్రితం ప్రధానే స్వయంగా చెప్పినట్లు- 'ఇళ్ల నిర్మాణం ఇంకా వేగం పుంజుకోవాల్సి ఉంది! నగరాల్లో జీవన ప్రమాణాలు పెంచుతామని, కొత్తగా వంద స్మార్ట్ సిటీలు అవతరింపజేస్తామన్నది బాజపా ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానం. ప్రజా రవాణా, శుద్ధ ఇంధనం, ఉపాధి, విద్య, వైద్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల దన్నుతో ఆకర్షణీయ నగరాల ఆవిష్కరణకు కేటాయింపులు రూ.16,600 కోట్లు. వెచ్చించింది రూ.3,560 కోట్లేనని కేంద్రమే మొన్న జనవరిలో పార్లమెంటుకు నివేదించింది. స్మార్ట్ సిటీల పద్దులో కేంద్రం ఇస్తామన్న నిధుల విడుదలలో తీవ్ర జాప్యం ఒక వంక; అందిన వనరుల్లో ఒక్క శాతమైనా ఖర్చు చేయని కర్ణాటక తరహా ఉదంతాలు మరోపక్క- నగరాలకు చికిత్సను ప్రహసనప్రాయంగా మారుస్తున్నాయి. కేంద్రం, నగర పాలక సంస్థలు కీలక భాగస్వాములుగా సాగుతున్న మూడు భారీ పథకాల కింద ఇప్పటివరకు మొత్తం వ్యయ ప్రతిపాదనలు ఎనిమిది లక్షల కోట్ల రూపాయలకు పైబడ్డాయంటున్నా- పట్టణ పునరుద్ధరణ ఇంకా గాడిన పడకపోవడం ఆందోళనకరం.

ఏవో కొన్ని నగరాల్ని ఆకర్షణీయంగా మలచడమన్నది పరిమిత లక్ష్యం. దాన్ని సాధించడానికే కిందుమీదులవుతున్న యంత్రాంగాలు విదేశీ అనుభవాలనుంచి నేర్వదగ్గ గుణపాఠాలు అనేకం. కాలంతో మారుతున్న ప్రజావసరాలకు అనుగుణంగా విస్తృత సమాచార సాంకేతిక సేవలు, భద్రత, రవాణా, ఆరోగ్య రక్షణ అందించడంలో ఆక్లాండ్, మ్యూనిక్, జ్యూరిచ్, కోపెన్‌హేగన్ వంటివి విశేషంగా రాణిస్తున్నాయి. అత్యంత పరిశుభ్రమైన వాతావరణ పరికల్పనలో ఐస్‌లాండ్, ఫిన్లాండ్‌ల ముద్ర ఏ దేశానికైనా ఆదర్శమే. 2031నాటికి భారతీయ నగరాల్ని సకల వసతులతో పునరుజ్జీవింపజేయడానికి రూ.50 లక్షల కోట్ల మేర పెట్టుబడులు అవసరమని సర్కారీ అధ్యయనాలే లోగడ వెల్లడించాయి. ప్రైవేటు భాగస్వామ్యాన్నీ కూడగట్టి వనరుల సమీకరణకు సిద్ధపడాల్సిన ప్రభుత్వం- పట్టణ భారతాన్ని కలచివేస్తున్న మౌలిక సమస్యల్ని చురుగ్గా చక్కదిద్దడానికీ సమాయత్తం కావాల్సి ఉంది. వాయు నాణ్యత, నీరు, పారిశుద్ధ్యం, హరితావరణం, కర్బన ఉద్గారాలు తదితరాల ప్రాతిపదికన 180 దేశాల పర్యావరణ పనితీరు సూచీలో భారత్ చివరి వరసన నిలిచింది. దేశవ్యాప్తంగా మూడొంతులకుపైగా నగరాలు, పట్టణాల్లో వాయుకాలుష్యం పౌరుల ఆయుర్దాయాన్ని మూడేళ్ల వరకు కబళిస్తోంది. వరద ముంపు సమస్య నగర జీవల్ని తరచూ ముంచుతోంది. పట్టణ వ్యర్థాల్లో సుమారు పాతిక శాతమే శుద్ధి అవుతున్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదిస్తోంది. దేశంలో ప్రతి పట్టణవాసికీ సౌఖ్యదాయక ఆవాసాలు, స్వల్ప వ్యవధిలో పనిప్రదేశాలకు చేర్చే రవాణా ఏర్పాట్లు, అత్యంత పరిశుభ్ర పరిసరాలు... జీవన నాణ్యతకు గీటురాళ్లు. ఆ స్వప్నం సాకారమయ్యేలా అమృత్, ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్, స్మార్ట్‌సిటీలు తదితరాలన్నింటినీ జాతీయ నగరాభివృద్ధి విధానం గొడుగు కిందకు చేర్చి- కార్యాచరణలో కంతలన్నీ పూడ్చాలి. ప్రణాళికల అమలులో పారదర్శకత, జవాబుదారీతనాలే పట్టణ భారతాన్ని తేజోమయం చేయగలిగేది!

కరవు నేలకు గోదావరి ఉరవళ్లు

గోదావరి వరద నీటిని కృష్ణా బేసిన్‌లోకి మళ్లించడంపై చర్చించేందుకు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు. కొన్ని సంవత్సరాలుగా రెండు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలను పక్కనబెట్టి కృష్ణా బేసిన్‌లో, అందునా కరవుతో అల్లాడే ప్రాంతాలకు ఉపయోగపడే ప్రాజెక్టులకు గోదావరి వరద నీటిని మళ్లించే కార్యాచరణకు ముఖ్యమంత్రులిద్దరూ ఉపక్రమించడం ఓ ముందడుగు... ఆహ్వానించదగ్గ పరిణామం! అయితే ఈ పథకం ఆచరణకు తగ్గట్లుగా ఉండి తక్కువ సమయంలో దీని ఫలితం కృష్ణా బేసిన్‌లోని రైతుకు అందినప్పుడే ప్రయోజనం ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బేసిన్‌లో నీటి అవసరం ఎంత ఉంది, ఎంత నీటి లభ్యత ఉంది, గోదావరి బేసిన్‌లో నికర జలాల కేటాయింపుపోగా ఎంత మిగులు ఉంది, అందులో ఎంత నీటిని ఎక్కడి నుంచి మళ్లిస్తే రెండు రాష్ట్రాల అవసరాలు తీరతాయి, ఎక్కడి నుంచి మళ్లించడానికి అవకాశం ఉంది, ఎక్కడి నుంచి మళ్లిస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది వంటి కీలక అంశాలను రెండు ప్రభుత్వాలూ పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. గోదావరిలో 75శాతం నీటి లభ్యత 3,216 శతకోటి ఘనపుటడుగులు(శ.కో.ఘ.)లు కాగా, సరాసరి నీటి లభ్యత 4,510 శ.కో.ఘ.లు. దీన్ని బట్టి గోదావరి బేసిన్‌లోని భాగస్వామ్య రాష్ట్రాలకు ఉన్న నికర జలాల కేటాయింపుపోనూ మిగులు జలాలు చాలా ఉన్నాయి. ఇప్పటివరకు నికరజలాలనే ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో వినియోగించుకోలేదు. గోదావరి నదిలో చివర ఉన్న ధవళేశ్వరం నుంచి సరాసరిన 2,500 నుంచి 3,000 శ.కో.ఘ.లు సముద్రంలోకి వెళ్తున్నాయి. గడచిన పదేళ్లలో సరాసరిన 2,437 శ.కో.ఘ.లు సముద్రంలోకి వెళ్లాయి. కృష్ణా, గోదావరి నదులు రెండు రాష్ట్రాలకు మాత్రమే సంబంధించినవి కావు. ఈ రెండింటితో పాటు మరో నాలుగు రాష్ట్రాలకు సంబంధం ఉంది. గోదావరి నుంచి పోలవరం ద్వారా కృష్ణా బేసిన్‌కు మళ్లించే 80 శ.కో.ఘ.లలో ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలకు 35 శ.కో.ఘ.ల వాటా ఉంది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డులోని ఖాజు-14బీ ప్రకారం ఏ రాష్ట్రమైనా ఇతర నదుల ద్వారా కృష్ణా బేసిన్‌లోకి నీటిని మళ్లిస్తే ఇతర రాష్ట్రాలు అందులో వాటాలను కోరకుండా నిరోధించడానికి అవకాశం లేదు. నిర్మాణానికి అయ్యే వ్యయం, భూసేకరణ, విద్యుత్తు తదితర అంశాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే సమస్యలనూ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల విషయంలో మహారాష్ట్రతో సత్సంబంధాలతో ముందుకెళ్లడాన్ని చూస్తే, ఇదేమంత పెద్ద సమస్య కాదు. గోదావరిలో నీళ్లున్నాయి. ఏటా వృథాగా సముద్రంలోకి వెళ్తున్నాయి. కృష్ణాలో అవసరం ఉంది. ఈ అవసరం కోసం గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వరద నీటిలో కొంత నాలుగు నెలలపాటు మళ్లించడమే! దీనికి కావల్సిందల్లా పరస్పర సహకారం, సమన్వయంతో ముందుకు వెళ్లడమే.

వరద జలాల తరలింపుపై కసరత్తు

లోని అన్ని ప్రాజెక్టులపై పడింది. ఇంకోవైపు శ్రీశైలం నుంచి మిగులు జలాల ఆధారంగా నీటిని వినియోగించుకొనేలా కొత్త ప్రాజెక్టుల గత దశాబ్దంలోనే అనేకం వచ్చాయి. వినియోగంలోకి వచ్చిన, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు కలిపి 350 శ.కో.ఘ.లు అవసరమవుతాయి. నికర జలాల కేటాయింపు ఉన్నా, మిగులు జలాల ఆధారంగా చేపట్టిన అన్ని ప్రాజెక్టుల్లోనూ ఆగస్టులో శ్రీశైలం లోకి ప్రవాహం రాగానే వినియోగం ప్రారంభమవుతుంది. ఆ సమయంలో ఈ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయకపోతే తరవాత సాధ్యం కాదు. పైగా ఈ ప్రాజెక్టులన్నీ నిత్యం కరవుతో అల్లాడే జిల్లాలకు సాగు, తాగునీరు అందించేవి. కొన్ని ప్రాజెక్టుల సామర్థ్యం పెంచడం లేదా ఆదనంగా నీటి వినియోగానికి ప్రాజెక్టులు చేపట్టడం కానీ చేయాల్సి ఉంది. ఉదాహరణకు నిత్యం కరవుతో అల్లాడే ప్రాంతానికి సాగునీరందించే హంద్రీనీవా ప్రాజెక్టు తీసుకొంటే 40 శ.కో.ఘ.ల నీటిని కర్నూలు జిల్లా నుంచి కర్ణాటక సరిహద్దులోని కుప్పం దాకా తీసుకెళ్లి అరున్నర లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాలి. ప్రధాన పనులు ఓ మేరకు పూర్తయి గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. అత్యధికంగా ఒక సంవత్సరం 30 శ.కో.ఘ.ల వరకు నీటిని మళ్లించారు. కానీ ఈ ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టులో ఎకరాకు కూడా నీరందలేదు. నీటిని మళ్లించి కొన్ని చెరువులు నింపారు. మొదటి దశలో కర్నూలు, అనంతపురం జిల్లాల్లో లక్షా 98 వేల ఎకరాలు ఉంది. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఇప్పటికి ఒకటిన్నర దశాబ్దం కావస్తుంది. ఇప్పటివరకు ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తి కాలేదు. లక్ష్యం మేరకు ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం కలగాలంటే దీని సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టు కింద ఒక్క ఎకరాకు కూడా నీరందకముందే దీనినుంచి కొత్త పథకాలు చేపట్టారు. ఏ లక్ష్యంతో అయితే ప్రాజెక్టు చేపట్టారో అది నెరవేరిన తరవాతనే ఇంకో ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాల్సిన అవసరం ఉంది. ఆంధ్రలో వెలిగొండ, తెలంగాణలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రాజెక్టుల పనులూ దశాబ్దకాలంగా సాగుతూనే ఉన్నాయి. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల కింద డిస్ట్రిబ్యూటరీలను పూర్తి చేయాల్సి ఉంది. శ్రీశైలం ఆధారంగా నిర్మించిన ప్రాజెక్టుల కింద నీటి వినియోగం పూర్తి స్థాయిలో జరిగితే రెండు రాష్ట్రాలకు సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఈ లోగానే గోదావరి నీటి మళ్లింపును దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

గత పదేళ్లలో గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లిన నీరు

సంవత్సరం	శ.కో.ఘ.లలో
2010-11	4,053.81
2011-12	1,538.78
2012-13	2,969.24
2013-14	5,827.50
2014-15	2,006.20
2015-16	1,611.49
2016-17	2,895.49
2017-18	1,025.66
2018-19	2,446.86

శ్రీశైలానికి తగ్గుతున్న నీరు

శ్రీశైలం ప్రాజెక్టులో 1984లో నీటిని నిల్వ చేయడం ప్రారంభించినప్పటి నుంచి 2018వరకు వచ్చిన ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకొంటే సరాసరి నీటి లభ్యత శ్రీశైలం వద్ద 953 శ.కో.ఘ.లు. ఎక్కువ సంవత్సరాలు కేటాయింపుల కంటే ఎక్కువ లభ్యత ఉంది. అయితే గడచిన పదేళ్లను పరిగణనలోకి తీసుకొంటే సరాసరి నీటి లభ్యత 498 శ.కో.ఘ.లు మాత్రమే. ఇది ఆందోళనకర పరిణామం. క్రమంగా శ్రీశైలంలోకి ప్రవాహం గణనీయంగా తగ్గిపోతుందనడానికి ఇది నిదర్శనం. ఒకవైపు శ్రీశైలం మీద ఆధారపడి నీటిని తీసుకొనే ప్రాజెక్టుల సంఖ్య, వినియోగం పెరిగింది, ఇంకోవైపు ప్రవాహం గణనీయంగా తగ్గిపోతుంది. నీటి కేటాయింపుల కంటే ఎక్కువ వినియోగంతో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం, ఆగస్టు వరకు ప్రవాహం లేకపోవడం, అక్టోబరు నుంచి దాదాపు ప్రవాహం ఆగిపోయిందటం తదితర కారణాలవల్ల శ్రీశైలం మీద ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులకు సమస్య ఉత్పన్నం కానుంది. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 శ.కో.ఘ.లు కేటాయించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ 512, తెలంగాణ 299 శ.కో.ఘ.లు వినియోగించుకొంటున్నాయి. బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 శ.కో.ఘ.ల లభ్యత ఉండాలంటే ఎగువ రాష్ట్రాల నుంచి 462 శ.కో.ఘ.లు రావాల్సి ఉంటుందని, మిగిలిన నీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే లభ్యమవుతుందని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ పేర్కొంది. ఆ మేరకు దిగువకు వచ్చేలా ఎగువ రాష్ట్రం చర్య తీసుకోవాలని పేర్కొంది. శ్రీశైలంలోకి 35 ఏళ్ల పాటు వచ్చిన నీటి లభ్యతను పరిశీలిస్తే 15 సంవత్సరాల పాటు వెయ్యి శ.కో.ఘ.లకు పైగా వచ్చాయి. 13 సంవత్సరాలు 500 నుంచి వెయ్యి శ.కో.ఘ.లు వచ్చాయి. ఏడు సంవత్సరాల్లో మాత్రమే 500 శ.కో.ఘ.ల కంటే తక్కువ వచ్చాయి. దీన్నిబట్టి 75 శాతం నీటి లభ్యత ఉంది. గమనించాల్సిన ముఖ్యమైన అంశమేమిటంటే 2009-10 తరవాత ఎప్పుడూ శ్రీశైలంలోకి వెయ్యి శ.కో.ఘ.లకు మించి రాలేదు. నాలుగేళ్లు 500 శ.కో.ఘ.ల కంటే తక్కువగా వచ్చాయి. 2015-16 తరవాత శ్రీశైలంలోకి నీటి లభ్యత గణనీయంగా తగ్గింది. ఈ ప్రభావం కృష్ణా బేసిన్ పేర్కొన్న తెలంగాణలోని కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, నెట్టెంపాడు, ఆంధ్రప్రదేశ్‌లోని హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ, వెలిగొండ ప్రాజెక్టులకు అవసరమైన నీటిని కలిపితే 2,780.50 శ.కో.ఘ.ల లభ్యత కృష్ణాబేసిన్‌లో అవసరం. ఇంత నీటి లభ్యత 100 సంవత్సరాల్లో 36 ఏళ్లు మాత్రమే ఉంటుంది. పాలమూరు-రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల, పెంచిన కల్వకుర్తి సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకొంటే 2,935.6 శ.కో.ఘ.లు కావాలి. ఇంత నీటి లభ్యత 100 సంవత్సరాల్లో 28 ఏళ్లు మాత్రమే ఉంటుంది. అంటే మిగులు జలాల మీద ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులకు పడేళ్లలో రెండు, మూడేళ్లు మాత్రమే నీటి లభ్యత ఉంటుంది. ప్రాజెక్టు నిర్మించిన తరవాత 2,578 శ.కో.ఘ.లకు మించి వస్తేనే ఇస్తామంటే ఆచరణలో కుదరదు కాబట్టి నికర జలాలు ఉన్న ప్రాజెక్టులు, మిగులు జలాల మీద ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులు అన్నింటికింద రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుంది.

గత పదేళ్లలో శ్రీశైలంలోకి జూన్ నుంచి అక్టోబరు వరకు నెలల వారీగా వచ్చిన ప్రవాహం వివరాలు (శ.కో.ఘ.లలో)

సంవత్సరం	జూన్	జులై	ఆగస్టు	సెప్టెంబరు	అక్టోబరు
2010-11	3.24	37.21	359.25	292.02	193.03
2011-12	5.90	92.08	183.67	412.32	8.69
2012-13	0.10	0	29.55	106.99	42.66
2013-14	4.19	219.04	331.80	219.62	54.04
2014-15	0	1.94	307.60	235.93	30.88
2015-16	0	0	0	44.14	17.11
2016-17	1.98	19.90	181.74	104.66	39.31
2017-18	1.48	1.62	4.36	197.16	75.71
2018-19	2.65	127.559	193.432	54.840	6.857

శ్రీశైలంలోకి గత పదేళ్లలో వచ్చిన ప్రవాహం (శ.కో.ఘ.లలో)

సంవత్సరం	జూరాల నుంచి	తుంగభద్ర నుంచి	హంద్రీనీవ నుంచి	శ్రీశైలంలోకి వచ్చిన మొత్తం
2010-11	783	244	1	1005
2011-12	602	132	0	790
2012-13	152	46	0	208
2013-14	561	286	0	848
2014-15	354	257	3	637
2015-16	25	33	0	74
2016-17	327	11	0	348
2017-18	354	62	8	486
2018-19	339	202	0	583

సాగర్‌కు కొత్త కళ

నాగార్జునసాగర్ కుడికాలువ ఆయకట్టు రైతులు గత కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్యను అనుభవిస్తున్నారు. దీని నుంచి బయటపడటానికి గోదావరి వరద నీటిని 350 నుంచి 400 శ.కో.ఘ.లు కృష్ణాబేసిన్‌లోకి మళ్లించడమొక్కటే మార్గం. ఇది ఒకే చోటు నుంచి కాకుండా ఇంద్రావతి గోదావరిలో కలిసిన తరవాత లేదా దిగువన దుమ్ముగూడెం నుంచి ఒక పథకం, చింతలపూడి కొనసాగింపుగా ఇంకొకటి చేపట్టవచ్చు. ఇంద్రావతి కలిసిన తరవాత గోదావరి నుంచి శ్రీశైలంలోకి నేరుగా మళ్లించడానికి వీలు కాకుంటే దుమ్ముగూడెం నుంచి రోజూ మూడు శ.కో.ఘ.ల నీటిని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్‌కు మళ్లించడానికి అవకాశం ఉంది. దీని నుంచి కొంత నీటిని సాగర్ కుడి, ఎడమ కాలువ అవసరాలకు ఎత్తిపోయవచ్చు. కొంత నీటిని సాగర్‌లోకి మళ్లించవచ్చు. సాగర్‌లో నిల్వ చేసిన నీటిని, శ్రీశైలంలోకి వచ్చే నీటిని సమన్వయం చేసుకొని రాయలసీమ, ప్రకాశం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోని కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, హంద్రీనీవా, గాలేరు-నగరి, వెలిగొండ, తెలుగుగంగ ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది. సాగర్ రబీ అవసరాలను తీర్చడానికి కూడా వీలుంటుంది. చింతలపూడి నుంచి సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆయకట్టుకు, తెలంగాణలోకి ఆయకట్టుకు కూడా కొంత నీటిని ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇలా ఓ సమగ్ర వ్యూహంతో వ్యవహరిస్తేనే ప్రయోజనం కలుగుతుంది!

– ఎం.ఎల్. నరసింహారెడ్డి

ట్రైబ్యునల్ తీర్పు అనంతరం

కృష్ణా జలాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆమలైతే తెలుగు రాష్ట్రాలకు కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయి. కృష్ణా జల వివాదంపై 2010లో ముసాయిదా నివేదికను, 2013లో తుది తీర్పును బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చింది. ఆ తీర్పును వ్యతిరేకిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసింది. తరవాత తెలంగాణ ఇందులో భాగస్వామి అయ్యింది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన అనంతరమే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుంది. ఇది జరిగితే మహారాష్ట్ర నీటి వినియోగం 585 శ.కో.ఘ.ల నుంచి 666 శ.కో.ఘ.లకు, కర్ణాటక వినియోగం 734 శ.కో.ఘ.ల నుంచి 907 శ.కో.ఘ.లకు పెరుగుతుంది. అంటే రెండు రాష్ట్రాలకు కలిపి 254 శ.కో.ఘ.లు అవుతుందన్న మాట. ఇందులో కూడా ఆలమట్టిలో ఎక్కువ. ప్రాజెక్టు కట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్ల ఎత్తుకు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టులోనే కర్ణాటక 130 శ.కో.ఘ.లు అదనంగా వాడుకోవచ్చు. ప్రస్తుతం ఆగస్టు మొదటి వారంలో ఆలమట్టి నుంచి దిగువకు విడుదల చేస్తుండగా, ట్రిబ్యునల్ అవార్డు అమలులోకి వచ్చిన అనంతరం ఆగస్టు ఆఖరు వరకు జరుగుతుంది. ఇది శ్రీశైలం ప్రాజెక్టుపైన, ఈ డ్యామ్‌పైన ఆధారపడిన ప్రాజెక్టులపైన తీవ్ర ప్రభావం చూపుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 శ.కో.ఘ.ల నుంచి 1,005 శ.కో.ఘ.లకు పెరిగింది. కానీ ఇందులో 150 శ.కో.ఘ.ల క్యారీ ఓవర్ స్టోరేజి గతంలోనూ ఉంది. 75 శాతం నీటి లభ్యత కింద కేటాయింపులు చేసిన బచావత్, ఎగువన ఉన్న మహారాష్ట్రకు నూరుశాతం, కర్ణాటకకు 98 శాతం సంవత్సరాలు పూర్తి నీటి లభ్యత ఉంటుందని, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు 68 శాతం సంవత్సరాలు మాత్రమే ఉంటాయని భావించి ఎక్కువ వరద వచ్చినప్పుడు శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో 150 శ.కో.ఘ.లు నిల్వ చేసుకొని తరవాతి ఏడాది వినియోగించుకోవడానికి అవకాశం కల్పించింది. అయితే ఇప్పటివరకు వచ్చిన నీటిని వచ్చినట్లుగా వాడుకోవడం తప్ప నిల్వ చేసుకొని తరవాత వాడుకోవడం అన్నది లేదు. ఇప్పుడు బ్రిజేష్ కుమార్ ఈ అవకాశమూ లేకుండా చేసింది. బచావత్ ట్రిబ్యునల్ 2,130 శ.కో.ఘ.లు ఉన్నాయని పంచితే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2,578 శ.కో.ఘ.ల వరకు పూర్తిగా పంచేసింది. కృష్ణా బేసిన్‌లో 2,433 శ.కో.ఘ.లకు దాటి వస్తేనే క్యారీ ఓవర్ నిల్వకు అవకాశం ఉంటుంది. ఇది చాలా అరుదుగానే జరుగుతుంది. నూరేళ్లలో 58 సంవత్సరాలు మాత్రమే క్యారీ ఓవర్ స్టోరేజి అందుబాటులో ఉంటుందని 40 సంవత్సరాల నీటి లభ్యత బట్టి అంచనా. అయితే గడచిన పదేళ్లలో వచ్చిన ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకొంటే ఏ ఒక్క సంవత్సరమూ క్యారీఓవర్ నిల్వకు అవకాశం లేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో

అధ్యయనం

చిన్నప్పుడు పిల్లలకు గోరుముద్దలు తినిపిస్తూ అమ్మ చందమామను పరిచయం చేస్తుంది. బొమ్మలతో ఆడిస్తుంది. మెల్లమెల్లగా ప్రకృతినీ పరిచయం చేస్తుంది. ఆ తరవాత అయిదారేళ్ల ప్రాయంలో పలక, బలపం పట్టి 'అ, ఆ, ఇ, ఈ'లు దిద్దుతారు. తదనంతరం 'అమ్మ, అవు, ఇల్లు, ఈగ...' అనే పదాలు బొమ్మల సాయంతో నేర్చుకుంటారు. చరాచర జగత్తులో బొమ్మలూ ప్రకృతిలో భాగాలు. ప్రాథమిక విద్యాభ్యాసంలో పుస్తకాలు నిండా బొమ్మలే ఉంటాయి. అక్షరాలు తక్కువ ఉంటాయి. అంటే, భాష కొంచెమే ఉంటుంది. విద్యార్థులు కళాశాలలు, విశ్వవిద్యాలయాలవైపు క్రమంగా కదిలే కొద్దీ పుస్తకాల్లో బొమ్మలు నెమ్మదిగా మాయమవుతాయి. అక్షర సమూహాలు పెరిగిపోతుంటాయి. భాష ఎక్కువ అవుతూ ఉంటుంది. ఆ రీతిన విద్యార్జన కొనసాగుతూ ఉంటుంది. చిన్న తరగతుల్లో భాషను నేర్పిన మనిషి, ప్రకృతి రూపాన్ని భౌతికంగా తెలుసుకుంటాడు. ప్రాపంచిక జీవన గమనాన్ని అవగాహన చేసుకుంటాడు. ఉన్నత విద్యలో మూలాల్ని గ్రహిస్తాడు. ఇదంతా మనిషిని భౌతికం నుంచి అభౌతికం వైపు తీసుకెళ్లే ప్రయత్నం! లౌకిక జీవితం దిద్దడంతోపాటు ప్రాపంచిక విషయ వాంఛల నుంచి పారమార్థిక జ్ఞానం వైపు మరల్చే సూక్ష్మాతి సూక్ష్మంగా జరిగే ప్రక్రియ భారతీయ విద్యావిధానంలో దాగి ఉంటుంది. విద్య లక్ష్

విత్తనానికీ ఆరోగ్య పరీక్ష

ఎక్స్‌రే తీసి లోపలి భాగాలను 19 రంగుల్లో చిత్రీకరిస్తాం ◆ 3డీ చిత్రీకరణతో లోపల పుచ్చు ఉంటే తెలిసిపోతుంది

ప్రపంచంలో ఉన్న అత్యాధునిక విత్తన పరీక్షల పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే ◆ 'ఈనాడు'తో విదేశీ విత్తన నిపుణులు

ఈనాడు, హైదరాబాద్: మనిషి శరీరంలోని లోపలి భాగాలను ఎక్స్‌రే తీసినట్లుగానే విత్తనం లోపలి భాగాలను 3డీ పరిజ్ఞానంతో చిత్రీకరించి పరిశీలిస్తే లోపల పుచ్చుభాగం ఎంతమేర ఉందో సులభంగా తెలిసిపోతుందని విత్తన రంగ శాస్త్రవేత్తలు, నిపుణులు స్పష్టం చేశారు. నాసిరకం, పుచ్చు విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పలు దేశాల్లో వినియోగిస్తున్నట్లు తెలిపారు. వాటిని అనుసరిస్తే నాసిరకం విత్తనం అనే మాటే వినిపించదని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హైటెక్స్‌లో జరుగుతున్న అంతర్జాతీయ విత్తన సదస్సుకు హాజరైన పలువురు నిపుణులు 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వారి అభిప్రాయాలు, సూచనలు వారి మాటల్లోనే....

మొలక శాతం తెలుసుకోవాలి

జర్మనీ దేశంలో విత్తన చట్టాలు, నాణ్యతకు అనుసరించే నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయి. ప్రభుత్వంతో సహా ఎవరూ వాటిని అతిక్రమించలేరు. మా దేశంలో ప్రతి విత్తనం మొలక శాతంపై నిశితంగా దృష్టి పెడతాం. ఈ శాతం అత్యధికంగా ఉన్న వాటినే ఏ కంపెనీ అయినా అమ్మకానికి పెట్టాలి. ప్రతి విత్తనాన్ని ఎక్స్‌రే తీసి లోపలి భాగాలను 19 రంగుల్లో చిత్రీకరించే 3డీ పరిజ్ఞానంపై నేను పరిశోధనలు చేస్తున్నా. దీనివల్ల విత్తనంలోని ఏ భాగం నాణ్యత ఏ స్థాయిలో ఉందనేది సులభంగా తెలిసిపోతుంది. పంట పక్వానికి రాకముందే కోత కోశారా? విత్తనంలో తేమ, క్లోరోఫిల్ ఎంత మేర ఉన్నాయి? తదితర అనేక అంశాలను ఈ చిత్రీకరణ ద్వారా కేవలం 5 సెకన్లలోనే తెలుసుకోవచ్చు.

- కెనన్ గెన్‌ట్రిక్, విత్తన పరిశోధకుడు, జర్మనీ

ఆఫ్రికా రైతులకు అనేక సమస్యలున్నాయి

మా దేశంతో సహా ఆఫ్రికాలోని అనేక దేశాల్లో పర్యటించినప్పుడు రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గమనించా. ప్రధానంగా నాణ్యమైన విత్తనాలు, మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉంది. వ్యవసాయ యంత్రాలు చాలా తక్కువ అందుబాటులో ఉంటున్నాయి. కాంగో, కెన్యా వంటి అనేక దేశాల్లో హెక్టారుకు 15 క్వింటాళ్ల వరకూ వరి ధాన్యం పండుతోంది. తెలంగాణతో పాటు భారతదేశం నుంచి నాణ్యమైన విత్తనాలు ఇస్తే ఆఫ్రికా దేశాల్లో కొనేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. వరి, గోధుమ, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలకు మా ఖండంలోని అనేక దేశాల్లో గిరాకీ ఉంది.

- పాతీయాన్సీ, ఐవరీకోస్ట్

విత్తన భౌతిక శాస్త్రంపై అధ్యయనం అవసరం

రష్యాలో నాణ్యమైన విత్తనాల ఉత్పత్తికి అనేక కోణాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. పీటర్స్‌బర్గ్‌లో అగ్రిఫిజిక్స్ పరిశోధన సంస్థ ద్వారా విత్తన పటాలపై లోతుగా పరిశోధిస్తున్నాం. మా దేశ రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మడం అనేది చాలా నేరంగా పరిగణిస్తాం. విత్తనాలను ఎక్స్‌రే, స్కానింగ్ చేసి నాణ్యత లోపించడానికిగల కారణాలపై పరిశోధనలు చేస్తుంటాం. సూక్ష్మ పటాలను చిత్రీకరించినప్పుడు అవి ఎందుకు పాడవుతున్నాయనేది గుర్తించడం సులభమవుతుంది. ఒక మనిషి ఆరోగ్యాన్ని అస్పత్రిలో వైద్యులు ఎంతజాగ్రత్తగా పరిశీలిస్తారో అంతేస్థాయిలో విత్తన నాణ్యతపైనా మా పరిశోధన సంస్థలు అధ్యయనం చేస్తున్నాయి. నాసిరకం విత్తనాల నియంత్రణకు కృషి చేస్తున్నాయి. ఏ దేశంలోనైనా నాణ్యత లేని విత్తనాలు రైతులకు ఇస్తే అక్కడ ఆహార భద్రతకు హామీకత్తు లేదని అర్థం.

- నికోలాయ్ ప్రీయట్కిన్, రష్యా

నాసిరకం విత్తనాలను ప్రభుత్వాలే నియంత్రించాలి

రైతులను నాసిరకం విత్తనాల బారి నుంచి రక్షించడానికి అనేక దేశాలతో కలిసి ఇస్టా పనిచేస్తోంది. ఇస్టా ప్రయోగశాలల్లో నాణ్యమైనవని ధ్రువీకరణ పొందిన విత్తనాలను అనేక దేశాలు దిగుమతి చేసుకుంటున్నాయి. విత్తన కంపెనీల కోసమే కాకుండా రైతుల కోసం కూడా మేం పనిచేస్తున్నాం. వివిధ దేశాల ప్రభుత్వాల ప్రతినిధులు ఇస్టాలో సభ్యులుగా ఉన్నారు. ప్రపంచంలోని ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనం అందేలా చూడాలన్నది మా సంఘం లక్ష్యం. ఏటా 2 లక్షలకు పైగా నాణ్యమైన విత్తన ధ్రువీకరణ పత్రాలను మా ప్రయోగశాలలు జారీ చేస్తున్నాయి. ఇస్టా నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ప్రభుత్వ ప్రయోగశాలలు పరీక్షిస్తే నాసిరకం విత్తనాలు విపణిలోకి రావడం అనేది ఉండదు. ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలి.

- డాక్టర్ ఆంద్రూస్ వోయిస్, అంతర్జాతీయ విత్తన పరీక్షల సంఘం(ఇస్టా) ప్రధాన కార్యదర్శి, స్విట్జర్లాండ్

జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కైలాష్ చౌదురి. పక్కన మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, సుఖేందర్‌రెడ్డి, కేశవులు, పార్థసారథి, సంజయ్ అగర్వాల్, క్రెగ్ మెక్ గ్రిల్ తదితరులు

విత్తనోత్పత్తికి తెలంగాణ అనుకూలం

- **విత్తనాభివృద్ధికి బాటలు వేసిన కేసీఆర్‌కు అభినందనలు**
- **కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదురి**
- **అంతర్జాతీయ విత్తన సదస్సు ప్రారంభం**

ఈనాడు, హైదరాబాద్: నాణ్యమైన విత్తనోత్పత్తికి తెలంగాణ వాతావరణం అనుకూలమని, రాష్ట్రంలో విత్తన రంగ అభివృద్ధికి బాటలు వేసిన సీఎం కేసీఆర్‌కు అభినందనలు అని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదురి పేర్కొన్నారు. భారత రైతాంగ అభివృద్ధికి, దేశ ఆహార భద్రతకు విత్తనమే కీలకమన్నారు. తాను కూడా రైతునేనని, ఇప్పటికీ స్వయంగా వ్యవసాయం చేస్తున్నానని, సరైన విత్తనం వేయకపోతే దిగుబడి రాదని చెప్పారు. అంతర్జాతీయ విత్తన పరీక్షల సంఘం (ఇస్టా), కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ విత్తన సదస్సును బుధవారమిక్కడ హైటెక్స్‌లో ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్, రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి, వ్యవసాయ కమిషనర్ రాహుల్ బొజ్జా, రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ సంచాలకుడు కేశవులు, 80 దేశాల నుంచి వచ్చిన 400 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కైలాష్ చౌదురి మాట్లాడుతూ.. సీఎం కిసాన్‌పథకం ద్వారా ఎకరానికి రూ. 6వేల చొప్పున ఇస్తున్నామని, వీటితో అన్నదాతలు మేలైన విత్తనాలు కొని సాగుచేయాలన్నారు. ఆసియా దేశాల్లో తొలిసారి హైదరాబాద్‌లో ఇస్టా సదస్సు నిర్వహించడం దేశానికి గర్వకారణమన్నారు. మహమూద్‌అలీ మాట్లాడుతూ..నాణ్యమైన విత్తనాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని, తెలంగాణ విత్తనాలు దేశమంతా ఆదరణ పొందడానికి ఇదే కారణమన్నారు. సదస్సుతో రాష్ట్ర విత్తనాలకు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ కృషితో మేలైన విత్తనోత్పత్తికి చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. ఐరోపా దేశాలకు విత్తనాల ఎగుమతులకు అవసరమైన అనుమతులు సాధిస్తామన్నారు. ఇస్టా అధ్యక్షుడు క్రెగ్ మెక్ గ్రిల్ మాట్లాడుతూ..ఇస్టా ధ్రువపత్రం పొందిన విత్తనాలను పలుదేశాలు దిగుమతి చేసుకుంటున్నాయన్నారు.

తెలంగాణలో జాతీయ రహదారులకు టెండర్లు పిలవండి

కేంద్ర మంత్రి గడ్కరీకి తెరాస ఎంపీల వినతి

ఈనాడు, దిల్లీ: తెలంగాణలో డీపీఆర్‌లు పూర్తయిన జాతీయ రహదారులకు టెండర్లు పిలవాలని, డీపీఆర్‌లు కాని వాటికి వెంటనే పూర్తి చేయాలని కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని తెరాస లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు కోరారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో బుధవారం నామాతోపాటు ఎంపీలు బొర్లకుంట వెంకటేశ్ నేత, బండ ప్రకాశ్ ముదిరాజ్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ కలిశారు. రాష్ట్రంలో 3,155 కిలోమీటర్ల మేర పలు రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. జాతీయ రహదారుల పనులకు రాష్ట్రం తరఫున ఎలాంటి మద్దతు ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారని వారు కేంద్ర మంత్రికి వివరించారు. చెన్నూరు-మందమర్రి (ఎన్‌హెచ్ 63-ఎన్‌హెచ్ 363)లను అనుసంధానించేందుకు రూ.209 కోట్లతో 45 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించాలని కోరారు. అనంతరం నామా విలేకరులతో మాట్లాడుతూ..తమ వినతులకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై ఎంపీలతో త్వరలో సమావేశం నిర్వహిస్తానని చెప్పారన్నారు.

కాళేశ్వరానికి రూ.25 వేల కోట్లు విడుదల చేయండి

రాజ్యసభలో ఎంపీ బండ ప్రకాశ్ విజ్ఞప్తి

ఈనాడు, దిల్లీ: తెలంగాణలో 45 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాశ్ కోరారు. జల వనరులపై రాజ్యసభలో బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యంతో అంచనా వ్యయాలు రూ.1.20లక్షల కోట్లకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు, తాగు నీటి అవసరాలకు కీలకమైన కాళేశ్వరానికి రూ.25 వేల కోట్లను విడుదల చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా తాగునీటి సంక్షోభం తలెత్తుతోందని, కలుషిత నీరు తాగి ఏటా దేశంలో 2 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తెలంగాణలో 25 వేల ఆవాసాలకు పైపులైన్ ద్వారా శుద్ధమైన నీటిని అందించేందుకు రూ.40 వేల కోట్లతో మిషన్ భగీరథను ప్రారంభించామన్నారు. మిషన్‌భగీరథకు రూ. 25వేల కోట్లు, కాకతీయకు రూ.5వేల కోట్లు మంజూరు చేయాలని నీతి ఆయోగ్ సూచించిందని, ఆ నిధుల్నివిడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు.

మీలా కుటుంబ సభ్యులకు ఉపరాష్ట్రపతి పరామర్శ

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా సత్యనారాయణ మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి పోన్లో సంతాపం తెలిపారు. పార్లమెంటు సమావేశాలు ఉండడం వల్ల రాలేకపోతున్నామని, ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నట్లు వారు చెప్పారని భాజపా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు తెలిపారు.

మృతదేహం భద్రతలో నిర్లక్ష్యం

రూ.25వేల నష్టపరిహారం

ఈనాడు, హైదరాబాద్: శవాగారంలో మృతదేహాన్ని భద్రపర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను వైద్యారోగ్యశాఖ మూల్యం చెల్లించుకుంది. మృతురాలి దగ్గరి బంధువుకు రూ.25వేల నష్టపరిహారాన్ని చెల్లించాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. 2017లో ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని శవాగారంలో మధు అనే మహిళ మృతదేహాన్ని సరైన రీతిలో భద్రపర్చని కారణంగా మృతదేహాన్ని ఎలుకలు కొరికేశాయి. ఈఘటనపై అప్పట్లో పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. దీనికి బాధ్యులైన ఇద్దరు సిబ్బందిపై వైద్యశాఖ సస్పెన్షన్ వేటు వేసింది. ఇదే ఘటనపై సయ్యద్ నదీముద్దీన్ జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించారు. స్పందించిన మానవ హక్కుల సంఘం 4వారాల్లోగా ఘటనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. వైద్యారోగ్యశాఖ నివేదికను ఆధారంగా చేసుకొని బాధిత మహిళ సమీప బంధువుకు రూ.25వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని మానవ హక్కుల సంఘం ఆదేశించింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. వైద్యవిద్య సంచాలకుల ఖాతా నుంచి రూ.25వేల నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

బీసీ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతివ్వాలి: కృష్ణయ్య

ఈనాడు, దిల్లీ: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లపై రాజ్యసభలో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రవేశపెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభలు, ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు కోరుతూ పార్లమెంట్ స్ట్రీట్‌లో బుధవారం ప్రదర్శన, ఆందోళన నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ..చట్ట సభల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఇచ్చిన ప్రభుత్వాలు బీసీలను మాత్రం విస్మరించాయన్నారు.

వాతావరణ మార్పుపై మేలుకోకుంటే ముప్పే

- **ఆందోళన వ్యక్తం చేసిన వివిధ దేశాల ప్రతినిధులు**
- **తీవ్రత తగ్గింపుపై సిర్‌డ్యాప్ సమాలోచనలు**

ఈనాడు, హైదరాబాద్: వివిధ కారణాల వల్ల వాతావరణంలో వస్తున్న మార్పులు.. భవిష్యత్తులో మానవాళిపై మరింతగా చెడు ప్రభావాలను చూపించనున్నాయని వివిధ దేశాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేశారు. వాతావరణ మార్పుల వల్లే సముద్రమట్టాలు పెరుగుతున్నాయని, వరదలు తదితర విపత్తులు తలెత్తుతున్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఏటా 1.50లక్షల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. వాతావరణంలో శరవేగంగా వస్తున్న పరిణామాలపై.. అంతే వేగంగా స్పందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లేకుంటే ప్రపంచవ్యాప్తంగా మానవాళి భవిష్యత్తు, ఆగమ్య గోచరమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆసియా, పసిఫిక్ సమగ్ర గ్రామీణాభివృద్ధి కేంద్రం(సిర్‌డ్యాప్) రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ(ఎన్ఐఆర్‌డీ)లో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌తో సహా 15దేశాలు సిర్‌డ్యాప్‌లో సభ్యత్వం కలిగి ఉన్నాయి. వాతావరణంలోని మార్పుల తీవ్రతను తగ్గించేందుకు ఎలాంటి కార్యాచరణ అవసరమనేది రెండురోజుల పాటు నిర్వహించే సదస్సులో ఆయా ప్రతినిధులతో కూడిన సాంకేతిక సంఘం ప్రతిపాదిస్తుంది. సిర్‌డ్యాప్ డైరెక్టర్ జనరల్ తెవిట జి.జోస్లైవక (బంగ్లాదేశ్) మాట్లాడుతూ.. 1979లో ఏర్పాటైన సిర్‌డ్యాప్‌కు భారత్ మూలస్తంభంగా ఉంటూ, మిగతా దేశాల కంటే అధికంగా నిధులను అందజేస్తోందని తెలిపారు. సదస్సులో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ పంపిన సందేశాన్ని ఎన్ఐఆర్‌డీ డైరెక్టర్ జనరల్ డబ్ల్యుఆర్ రెడ్డి చదివి వినిపించారు. వాతావరణ మార్పులపై సిర్‌డ్యాప్ సాంకేతిక సంఘం చేసే సూచనలకు సాంకేతిక, ఆర్థిక సాయాన్ని భారత్ అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు. సిర్‌డ్యాప్ కేంద్రాన్ని ఎన్ఐఆర్‌డీ ప్రాంగణంలో ప్రారంభిస్తున్నట్లు డబ్ల్యుఆర్ రెడ్డి తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి లీనా జొహ్రా తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా జస్టిస్ పి.వి.సంజయ్‌కుమార్



ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.వి.సంజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉన్న జస్టిస్ వి.రామసుబ్రమణియన్ హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ పి.వి. సంజయ్‌కుమార్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు.

బాబ్రీ కారణంగానే పీవీని పక్కనబెట్టారు: చిన్నారెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని దివంగత పీవీనరసింహారావుపై ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో కూర్చున్న పీవీని పిలిచి సోనియాగాంధీ ప్రధానిని చేస్తే.. ఆయన పార్టీలో ఎందరినో అణగదొక్కారని ఆరోపించారు. పీవీ తిన్నింటి వాసాలు లెక్కబెట్టిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. బాబ్రీమసీదును కూల్చి పెద్ద తప్పిదం చేశారని.. అందుకే ముస్లింలు కాంగ్రెస్‌కు దూరమయ్యారని, ఆ కారణంగానే ఆయనను గాంధీ కుటుంబం పక్కన పెట్టిందన్నారు. బాబ్రీని కూల్చినందుకే పీవీని భాజపా నేతలు పొగుడుతున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ సహాభాజపా ఎంపీలు.. పీవీని గాంధీ కుటుంబం ఘోరంగా అవమానించిందని చేసిన ఆరోపణలపై చిన్నారెడ్డి స్పందిస్తూ.. ప్రణబ్ ముఖర్జీ కూడా పీవీ మారిదిగానే వ్యవహరించారని విమర్శించారు. కాంగ్రెస్ ఆయనను రాష్ట్రపతిని చేస్తే.. నాగ్‌పూర్‌లో ఆర్ఎస్ఎస్ సభకు వెళ్లి ప్రణబ్ 'భారత రత్న' తెచ్చుకున్నారని మండిపడ్డారు.

సికింద్రాబాద్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా కుమార్తె స్నేహ-సందీప్‌కుమార్‌ల వివాహానికి హాజరైన గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి ఈశ్వర్, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, మాజీ ఎంపీ వినోద్

తెలంగాణలో కాషాయ జెండా ఎగరేస్తాం

- **కేంద్ర పథకాలను తెరాస ప్రభుత్వం అమలు చేయట్లేదు**
- **భాజపా సభ్యత్వ నమోదు జాతీయ ఇన్‌ఛార్జి శివరాజ్‌సింగ్ చౌహాన్**

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో భాజపాకు మంచి భవిష్యత్తు ఉంది. 2023లో ఇక్కడ అధికారంలోకి రావడమే లక్ష్యంగా జాతీయ నాయకత్వం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పార్టీ సభ్యత్వ నమోదు జాతీయ ఇన్‌ఛార్జి, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర పదాధికారులు, సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జులతో బుధవారమిక్కడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదులో అన్ని రాష్ట్రాలకు అదనంగా 20 శాతం లక్ష్యం ఇస్తే.. తెలంగాణకు అదనంగా 100 శాతం లక్ష్యాన్ని ఇస్తున్నామన్నారు. గల్లీ నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలంతా సభ్యత్వ నమోదులో పాల్గొనాలని, భాజపా సభ్యత్వం అన్ని వర్గాలకు విస్తరించాలని స్పష్టం చేశారు. అంతకు ముందు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నలుగురు ఎంపీలను ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్, ఒడిశా, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అధికారంలోకి రావడమనే లక్ష్యసాధనపై పార్టీ దృష్టి సారించిందని చెప్పారు. కేంద్ర పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదని, సీఎం కేసీఆర్ అభివృద్ధిని పట్టించుకోకుండా ప్రచారానికే పరిమితం అవుతున్నారని విమర్శించారు. నీతిఆయోగ్ సమావేశానికి సీఎం కేసీఆర్ వెళ్లకపోవడం సరైంది కాదని, హాజరై ఉంటే రాష్ట్ర సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు.

భాజపా రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతున్న శివరాజ్‌సింగ్ చౌహాన్. పక్కన మురళీధర్‌రావు, లక్ష్మణ్, రాజాసింగ్, డీకే అరుణ, దత్తాత్రేయ

కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదు

కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. జాతీయ అధ్యక్షుడు ఎవరో తెలియని స్థితిలో ఆ పార్టీ ఉందని శివరాజ్‌సింగ్‌చౌహాన్ ఎద్దేవా చేశారు. కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వాలను భాజపా పడగొట్టదని.. వాటంతట అవే కూలిపోతే తామేం చేయలేమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. మధ్యప్రదేశ్‌లో చౌహాన్ ప్రభుత్వం పదేళ్ల క్రితం ప్రారంభించిన పథకాలనే కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తూ గొప్పగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. కార్యక్రమంలో భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ, ఎమ్మెల్యే రాజాసింగ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు, డీకే అరుణ, పేరాల శేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు భాజపాలోకి తెదేపా తెలంగాణ నేతలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ తెదేపా నేతలు ఇనుగాల పెద్దిరెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి, బోడ జనార్దన్ భారతీయ జనతా పార్టీ గూటికి చేరనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా సమక్షంలో దిల్లీలో గురువారం కాషాయ తీర్థం పుచ్చుకోనున్నారు. వీరితోపాటు మెదక్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత శశిధర్‌రెడ్డి కూడా భాజపాలో చేరనున్నట్లు తెలిసింది. ఈ నలుగురు చేరికనేపథ్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ గురువారం దిల్లీకి వెళ్లనున్నారు. తెదేపాకు చెందిన కొన్ని జిల్లాల అధ్యక్షులు, ఇతర నేతల చేరికలు హైదరాబాద్‌లో జులై రెండోవారంలో ఉండనున్నట్లు సమాచారం.

పోలీసుల ఒత్తిడితోనే హన్మకొండ సంఘటన

- **భాజపా నేత మురళీధర్‌రావు**

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ధోరణికి నిరసనగా దిష్టిబొమ్మ దహనాన్ని కార్యకర్తలు ప్రజాస్వామ్యయుతంగా కొనసాగిస్తుండగా.. పోలీసుల బెదిరింపులు, ఒత్తిడి కారణంగానే హన్మకొండలో దుర్ఘటన చోటుచేసుకుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ఆరోపించారు. తొమ్మిది నెలల పసికందుపై హత్యాచారం..సర్కారు నుంచి కనీస స్పందన లేకపోవడంపై అక్కడి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం వేళ మంటలు ఎగిసిపడటం తెలిసిందే. ఆ సంఘటనలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బింగి శ్రీనివాస్ 40 శాతం కాలిన గాయాలకు గురై కంచన్‌బాగ్‌లోని డీఆర్‌డీఎల్ ఆస్పత్రిలో వైద్యశాల వసీయూలో చికిత్స పొందుతుండటం విదితమే. ఆయనను మురళీధర్‌రావు బుధవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తితో కలిసి పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందేలా పార్టీ అండగా ఉంటుందంటూ శ్రీనివాస్ కుమారులను ఓదార్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ- తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యంగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. సుభాష్ చందర్, కె.సహదేవ్‌యాదవ్ ఉన్నారు.

పుల్వామా దాడి అంశంలో నిఘా వైఫల్యం లేదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

దిల్లీ: పుల్వామా ఉగ్రవాద దాడి అంశంలో నిఘా వైఫల్యం ఏమీ లేదని.. ఆత్మాహుతి దాడి చేసిన వ్యక్తితో పాటు కుట్రదారులను కూడా ఎన్ఐఏ గుర్తించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన బుధవారం ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భద్రతా సంస్థలన్నీ సమన్వయంతోనే పనిచేస్తున్నాయని.. నిఘా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అన్ని సంస్థలకు పంపుతున్నామని

విద్యా ప్రమాణాలు పెంచుతున్నాం

- నిరంతర మూల్యాంకనం చేస్తున్నాం
- బోధనా ప్రమాణాల మెరుగుకూ చర్యలు
- హైకోర్టుకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

ఈనాడు - హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు నిరంతర మూల్యాంకనం జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. ఉపాధ్యాయుల్లో కూడా ప్రమాణాల మెరుగుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. ఆదర్శ పాఠశాలలు, గిరిజన, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాలలు, మైనారిటీ గురుకుల పాఠశాలల వంటివి నిర్వహిస్తూ అత్యున్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పడిపోతున్న విద్యా ప్రమాణాలను పెంచేలా అదేశాలివ్వాలంటూ ఎంపీ ఫౌండేషన్ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ టి.విజయ్‌కుమార్ ఇటీవల కౌంటరు దాఖలు చేశారు. 2011 నాటి సర్వే ఆధారంగా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారని, కాని ప్రస్తుతం నిర్మాణాత్మక, సంక్షిప్త పరీక్షల ద్వారా పాఠశాలల పనితీరుపై నిరంతర మూల్యాంకనం జరుగుతోందన్నారు. ప్రతి విద్యార్థికి సంబంధించిన సమాచారం ఆన్‌లైన్‌లో ఉంచుతున్నామని, జిల్లా, మండల విద్యాశాఖాధికారులతోపాటు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసి దాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందుకోసం పిటిషనర్ కోరినట్లుగా ప్రత్యేకంగా విద్యావేత్తను నియమించాల్సిన అవసరం లేదని తెలిపారు.

డిజిటల్ పాఠ్యాంశాలు

రెగ్యులర్ తరగతులతోపాటు ప్రభుత్వం డిజిటల్ పాఠ్యాంశాలు రూపొందించి మన టీవీ ద్వారా ప్రతి రోజు అందజేస్తోందని టి.విజయ్‌కుమార్ చెప్పారు. పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని, యాక్టివిటీ షీట్స్, వర్క్‌షీట్స్‌కు సంబంధించిన వనరులను ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మండలస్థాయిలో విద్యాప్రమాణాల మెరుగుకు చర్యలు తీసుకోవడానికి 18 పాఠశాలలకు ఓ రిసోర్స్ పర్సన్ ఉన్నారని, ప్రత్యేకంగా రెండో మండల విద్యాధికారి నియామకం అవసరంలేదన్నారు. అవసరాలకు అనుగుణంగా నిరంతరం అధ్యయనం చేస్తూ విద్యాప్రమాణాల పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందున పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు.

వీసీల నియామకానికి ఇక సెర్చి కమిటీలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఏడు విశ్వవిద్యాలయాల ఉపకుల పతుల పదవీకాలం వచ్చే నెలలో ముగుస్తున్నందున, త్వరలోనే అన్వేషణ (సెర్చి) కమిటీలను నియమించనున్నారు. ఈ మేరకు దస్త్రాన్ని విశ్వవిద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపించినట్లు తెలిసింది. ఓయూతో పాటు జేఎన్‌టీయూహెచ్, కాకతీయ, తెలుగు, పాలమూరు, తెలంగాణ, అంబేద్కర్ వర్సిటీల వీసీలను 2016 జులై చివరి వారంలో నియమించగా.. వారి మూడేళ్ల పదవీకాలం జులైలో ముగియనుంది. ప్రభుత్వం మాత్రం సెర్చి కమిటీలను వేసి ఎంపిక చేసేందుకే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ప్రకటన ఇచ్చి..దరఖాస్తులు ఆహ్వానించకుండా..ముగ్గురు సభ్యుల అన్వేషణ కమిటీయే అర్హులను గుర్తిస్తేనే ఈ నెల రోజుల సమయమూ సరిపోతుంది. పాత విధానంలో చేయాలనుకుంటే మటుకు ఈ ఏడు వర్సిటీలకు కూడా ఏఎస్ఎస్ అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమించక తప్పదు. ఇక జాన్‌పలోని ఆర్‌జీయూకేటీకీ, శాతవాహన వర్సిటీకి ప్రస్తుతం ఏఎస్ఎస్ అధికారులే ఇన్‌ఛార్జి ఉపకులపతులుగా ఉన్నారు. ఆర్కిటెక్చర్ వీసీకి వచ్చే జనవరి వరకు పదవీకాలం ఉంది. నల్గొండలోని మహాత్మాగాంధీ వర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్ పదవీకాలం గడువు ఈ నెల 29వ తేదీకి ముగియనుంది. అన్వేషణ కమిటీ ద్వారా కొత్త ఉపకులపతిని నియమించడం సాధ్యం కాదు. అందుకే ఏఎస్ఎస్ అధికారిని ఇన్‌ఛార్జి వీసీగా నియమించే అవకాశం ఉంది.

చిత్తశుద్ధితో మూల్యాంకనం చేస్తా

అధ్యాపకుల నుంచి హామీపత్రం

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్‌మీడియట్ మూల్యాంకనంలో పాల్గొనే అధ్యాపకుల నుంచి హామీపత్రం తీసుకోవాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. ఇటీవల మూల్యాంకనంలో కొందరు అధ్యాపకులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు పునఃపరిశీలనలో తేటతెల్లం కావడంతో వచ్చే మార్చి పరీక్షల మూల్యాంకనంలో పాల్గొనే వారి నుంచి హామీపత్రం తీసుకోవాలని యోచిస్తోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో మొత్తం 3.82 లక్షల మంది తప్పడం.. ఫలితాల్లో సాంకేతిక తప్పిదాలు జరగడంతో పెద్ద వివాదానికి దారితీసింది. హైకోర్టు ఆదేశంతో పరీక్షలు తప్పిన 3.82 లక్షల మందికి చెందిన 11 లక్షలకుపైగా జవాబుపత్రాలను పునఃపరిశీలన చేయించారు. అందులో మొత్తం 1,183 మంది ఉత్తీర్ణులయ్యారు. వేలాది మందికి మార్కులు పెరిగాయి. ఇక పునఃమూల్యాంకనం చేస్తే ఇంకెన్ని తప్పిదాలు బయటపడేవన్నది ప్రశ్న. ఈ నేపథ్యంలో మూల్యాంకనంలో పాల్గొనే అధ్యాపకుల నుంచి ఇంటర్ బోర్డు హామీపత్రం తీసుకోనుంది. మూల్యాంకనానికి హాజరైన వారు 'చిత్తశుద్ధితో జవాబు పత్రాలు దిద్దుతా. అన్ని పుటలు చూసి.. జవాబులు చదివి మార్కులు ఇస్తా. మొత్తం మార్కులు కూడికలో తప్పులు లేకుండా జాగ్రత్త వహిస్తాను' అనే అర్థం వచ్చేలా ఇంటర్‌బోర్డు రూపొందించే హామీపత్రంపై సంతకాలు తీసుకుంటారు. వాటిని మూల్యాంకన కేంద్రంలో అందరికీ కనిపించేలా నినాదాలుగా రాసి ప్రదర్శిస్తారు. దీని వల్ల కొందరైనే మారతారన్నది అధికారుల ఆలోచన.

దిద్దిన పత్రాలు విద్యార్థులకు చూపించాకే ఫలితాలు

మౌలానా ఆజాద్ ఉర్దూ వర్సిటీ సంస్కరణ

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన విషయంలో గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం (మనూ) సరికొత్త సంస్కరణను అమలు చేస్తోంది. సెమిస్టర్ పరీక్ష జవాబు పత్రాలను అధ్యాపకులు మూల్యాంకనం చేసిన తర్వాత వాటిని విద్యార్థులకు చూపించనున్నారు. మూల్యాంకనానికి సంబంధించి విద్యార్థులకు ఏవైనా సందేహాలుంటే వాటిని నివృత్తి చేసిన తరువాత ఫలితాలను వెల్లడించే ప్రక్రియను మనూ ప్రవేశపెట్టింది. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో పారదర్శకతను తీసుకొచ్చే ఉద్దేశంతో ఈ విధానం అమలు చేస్తున్నట్లు వీసీ ఆస్రాం పర్వేజ్ స్పష్టం చేశారు. జూన్‌లో విడుదల చేసిన సెమిస్టర్ పరీక్షల ఫలితాల నుంచి ఈ కొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పరీక్షల్లో తాము రాసిన తప్పులను విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా భవిష్యత్తులో ఆలాంటి తప్పులు మళ్లీ చేసే అవకాశం ఉండదన్నారు. ఆయా తప్పులపై విద్యార్థులు అధ్యాపకులతో చర్చించి తాము బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై మరింత దృష్టి సారించి, వచ్చే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ విధానంపై అధ్యాపకులకు కార్యశాల ఏర్పాటు చేసి అవగాహన కల్పించామన్నారు. దేశంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మొదటిసారి ఇలాంటి విధానాన్ని మనూ ప్రవేశపెట్టిందని వీసీ వివరించారు.

'తప్పనిసరిగా బోధించాలన్న నిబంధనేమీ లేదు'

దిల్లీ: వర్సిటీలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలని విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) బుధవారం స్పష్టం చేసింది. అందుకే, ఫలానా ప్రత్యేక సబ్జెక్ట్‌ను మాత్రమే తప్పనిసరిగా బోధించాలన్నదేమీ లేదని పేర్కొంది. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం(జెఎన్‌యు)లో బీఏ, బీటెక్ కోర్సుల్లో హిందీని తప్పనిసరి చేసేందుకు సంబంధిత వర్సిటీ యత్నిస్తోందంటూ విద్యార్థి సంఘం ఆరోపణలు చేసిన నేపథ్యంలో యూజీసీ ఈ ప్రకటన చేసింది. విద్యార్థి సంఘం ఆరోపణలపై వర్సిటీ మంగళవారం స్పందిస్తూ హిందీ భాషను బలవంతంగా రుద్దేయకు యత్నాలు జరుగుతున్నాయంటూ వార్తలు రావడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించింది.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1.1 కోటి విరాళం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం కోటి రూపాయల విరాళం అందింది. అమెరికాకు చెందిన ప్రవాస భారతీయులు కొమ్మారెడ్డి మాదవి, కొమ్మారెడ్డి నగేష్ దంపతులు ట్రస్టుకు రూ.1.1 కోట్ల విరాళం ఇచ్చారు.

17 నుంచి దక్షిణాయనం ప్రారంభం

తిరుమల, న్యూస్‌టుడే: వచ్చే నెల జులై 17 నుంచి ఉత్తరాయనం ముగిసి, దక్షిణాయనం ప్రారంభమవుతుందని తితిదే ఒక ప్రకటనలో పేర్కొంది. జులైలో విశేష ఉత్సవాల వివరాలు వెల్లడించింది. ఏడున మరీచి మహర్షి జయంతి, 12న శయన ఏకాదశి, చాతుర్మాస్య వ్రతారంభం, 16న ఆషాఢ పూర్ణిమ, వ్యాసరాజ, గురు పూర్ణిమ, చంద్రగ్రహణం, కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 17న ఆణివార ఆస్థానం, కర్కాటక సంక్రమణం, 28న సర్వ ఏకాదశి ఉత్సవాలు జరుగుతాయని వివరించింది.

మలేసియాకు తాబేళ్ల స్మగ్లింగ్

హైదరాబాదీ సహా నలుగురు భారతీయుల అరెస్టు

సింగపూర్: మలేసియా పోలీసులు నలుగురు భారతీయులను అరెస్టు చేసి, వారినుంచి దాదాపు 5వేల తాబేళ్లతో పాటు 14 కిలోల మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాలు రవాణా చేసినవారిలో హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి కూడా ఉన్నాడు. ఇతని వద్ద, బెంగళూరు నుంచి మరో వ్యక్తి వద్ద మెతాంఫెటమైన్ మాదకద్రవ్యాన్ని కౌలాలంపూర్ విమానాశ్రయంలో స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు భారతీయులు కౌలాలంపూర్ విమానాశ్రయానికి చైనాలోని గువాంగ్‌యు నుంచి వచ్చారు. వారివద్ద 5,255 తాబేలు పిల్లలున్నాయి.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
ఎస్.వి. గో సంరక్షణ శాల, తిరుపతి
ఈ-టెండరు ప్రకటన

NIT No: C1/30021(10)/SVGS/TTD/TPT/2019, తేది: 25-06-2019.
ఎస్.వి. గోశాలలో పర్ ఇండివిడ్ బేసిస్, పండుపై పట్ట "ఎప్పంత సేద్యం (Contract Farming) ప్రాదుపర్యాన్ని పర్యవేక్షణ, అభివృద్ధి పెర్మ్ మేనేజ్‌మెంట్ మరియు గ్రాసం అత్యత్తి కొరకు ఎస్.వి. గో సంరక్షణ శాల, తిరుపతి, రిలయన్స్ ఎనర్జీ ఈ-టెండర్లు (25 సెట్లు) ఆహ్వానించడమైనది. టెండర్ డాక్యుమెంట్ వివరాలకు https://tender.apeprocurement.gov.in వద్దనున్న లాగిన్ మరియు కొనండి టెండర్లను ఎంపిక చేసుకొని ఆన్లైన్ క్లిక్‌పై కడపకు "రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ టీఎస్సీఎంఎల్ - టెక్నోక్రాట్స్ పేర్లతో పత్ర మరియు సర్టిఫికేట్‌లతో "ఎస్.వి. గో సంరక్షణ శాల వెబ్‌సైట్ నందు ఎంపికచేసుకొని ఆన్లైన్ సెల్ఫ్ బిడ్డింగ్ క్లిక్‌పై డౌన్‌లోడ్ చేసుకోవలసిన్నదు.
NIT No: 1. TTD/30021(10)/SVGS/TTD/TPT/2019

టెండరు డాక్యుమెంట్ కొనుగోలు	ప్రారంభ తేది	: 27-06-2019, ఉ॥ 11-00 గంటల నుంచి
	ముగింపు తేది	: 11-07-2019, సా॥ 4-00 గంటల వరకు
టెండరు తెరవు తేది	టెక్నికల్ బిడ్	: 12-07-2019, ఉ॥ 11-00 గంటలకు
	ఫైనాన్షియల్ బిడ్	: 12-07-2019, మ॥ 3-00 గంటలకు

తదుపరి వివరాలకు సంప్రదించండి/ఎస్.వి పౌర్ నెం: 08577-220470
Roc.No.PR4/13907/Adv.No.134/PRO/2019, Dated: 26.06.2019.
కార్యనిర్వహణాధికారి

ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల దరఖాస్తు గడువు పెంపు

- ప్రైవేటు వైద్య కళాశాలలకూ వెసులుబాటు

ఈనాడు, హైదరాబాద్: వైద్యకళాశాలల్లో ఆర్థిక బలహీన వర్గాల(ఈడబ్ల్యూఎస్) కోటా కింద అదనపు సీట్ల కేటాయింపుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి భారతీయ వైద్య మండలి(ఎంసీఐ) గడువు పొడిగించింది. ఈనెల 11తోనే గడువు ముగిసిపోగా.. తాజాగా ఈనెల 28 వరకూ పెంచింది. నిబంధనల ప్రకారం 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను అమలు చేయాలంటే వైద్యకళాశాలలో ప్రస్తుతమున్న మొత్తం వైద్య సీట్లను 25 శాతానికి పెంచాల్సి ఉంటుంది. ఇప్పటివరకూ ప్రభుత్వ వైద్యకళాశాలలకే దరఖాస్తు చేసుకోవడానికి ఎంసీఐ అనుమతించగా.. తాజా ఉత్తర్వుల్లో ప్రైవేటు వైద్యకళాశాలలకు వెసులుబాటు కల్పించింది. ఈ కళాశాలల్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రుసుములనే స్వీకరించడం, అఖిల భారత వైద్యవిద్య కోటాకు 15 శాతం వైద్య సీట్లను కేటాయించడం.. తదితరాలను అమలుచేయాలని స్పష్టీకరించింది. ఈ నిబంధనలన్నీ పాటించే కళాశాలలు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎంసీఐకి దరఖాస్తులను పంపించాలని సూచించింది. తెలంగాణలోని ప్రైవేటు వైద్యకళాశాలల్లో 50శాతం సీట్లను కన్వీనర్ కోటాలో ప్రభుత్వమే రిజర్వేషన్ల నిబంధనలను అనుసరించి భర్తీ చేస్తోంది. ప్రభుత్వం నిర్ణయించిన రుసుములనే ప్రైవేటులో స్వీకరిస్తున్నారు. ఇక అఖిల భారత వైద్య సీట్ల కోటాకు 15 శాతం సీట్లను కేటాయించడమనేది ఇప్పటివరకూ అమలు కావడంలేదు. ఒకవేళ ప్రభుత్వమే తాము భర్తీ చేస్తున్న 50శాతం కన్వీనర్ కోటా సీట్ల నుంచి 15 శాతం సీట్లను అఖిల భారత కోటాకు కేటాయించడానికి సిద్ధపడితే.. అప్పుడు ఎంసీఐ విధించిన అన్ని నిబంధనలనూ రాష్ట్రంలోని ప్రైవేటు కళాశాలలు అమలు చేస్తున్నట్లు అవుతుంది. ఈ విషయంపై స్పష్టత లేనందున రాష్ట్రంలోని ప్రైవేటు వైద్యకళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ సీట్ల పెంపు సందేహమేనన్నే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రైవేటు వైద్యకళాశాలలు ఇదే విషయంపై గురువారం సమావేశమయ్యే అవకాశాలున్నట్లు తెలిసింది.

తగ్గిన సీట్లుకూ..

రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలకు ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ కోటా కింద 190 సీట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 25 శాతం అదనంగా మంజూరు చేయాల్సి ఉండగా.. ఇందులో హేతుబద్ధత పాటించలేదు. దాదాపు 36 సీట్లు రాష్ట్రానికి తక్కువగా మంజూరయ్యాయి. ఈ విషయంపైనా కేంద్రానికి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ తరఫున ప్రత్యేకంగా లేఖ రాయనున్నట్లు వైద్యవర్గాలు తెలిపాయి.

తానా నవలల పోటీ విజేత 'కొండపొలం'

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి

ఈనాడు, హైదరాబాద్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నవలల పోటీలో 2019 ఏడాదికి సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి రచించిన 'కొండపొలం' ఎంపికైంది. ఈ ఏడాది నిర్వహించిన పోటీకి అమెరికాతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 58 నవలలు పోటీపడ్డాయి. ప్రాథమిక పరిశీలన తరువాత నాలుగు నవలల్లో 'కొండపొలం'ను ఎంపిక చేశారు. జులై 4, 5, 6 తేదీల్లో వాషింగ్టన్‌లో నిర్వహించనున్న 22వ మహాసభల సందర్భంగా నవలల పోటీ కింద రూ.2లక్షల బహుమతి ప్రకటించింది. ఈ మేరకు తానా అధ్యక్షులు సతీష్ వేమన, పూర్వ అధ్యక్షులు డాక్టర్ జంపాల చౌదరి, ప్రచురణల కమిటీ అధ్యక్షులు చంద్ర కన్నెగంటి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తానా చరిత్రలో రూ.2లక్షల బహుమతి అందుకుంటున్న తొలి నవలగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. రచయిత వెంకటరామిరెడ్డి స్వస్థలం కడప జిల్లా బాలరాజుపల్లె. ఓవైపు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ మరోవైపు రచనలు చేస్తున్నారు. దాదాపు 75కి పైగా కథలు రాశారు. 2017లో తానా నిర్వహించిన పోటీల్లోనూ 'ఒంటరి' నవలకు బహుమతి లభించింది. రచయితకు త్వరలో బహుమతి అందిస్తామని, కొండపొలం నవలను ప్రచురిస్తామని తానా ప్రతినిధులు పేర్కొన్నారు.

పదోన్నతులు పొందే ఎస్జీటీలు 3,000 మంది

- స్కూల్ అసిస్టెంట్లుగా లబ్ధి పొందనున్న ఉపాధ్యాయులు
- రాష్ట్రపతి ఉత్తర్వుల జారీలోపు సమాచార సేకరణ

ఈనాడు, హైదరాబాద్: సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్జీటీ)లకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో 3,000 మంది ఉపాధ్యాయులు ప్రయోజనం పొందనున్నారు.ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీల్లో బీఈడీ అర్హత ఉన్నవారు సీనియారిటీ ఆధారంగా స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందేందుకు అర్హులవుతారు. మొత్తం స్కూల్ అసిస్టెంట్ ఖాళీల్లో 70 శాతాన్ని పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. మిగిలిన 30 శాతం ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (టీఆర్‌టీ) ద్వారా నింపుతారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు 5,000 వరకు ఉండొచ్చని అంచనా. టీఆర్‌టీ-2017లో 1,941 స్కూల్ అసిస్టెంట్ల నియామకానికి పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. అది 2016 నాటి ఖాళీల ఆధారంగా చేసినందున డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీకి మరో 500-1000 వరకు స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు ఉండొచ్చు. పదోన్నతులు లభిస్తే కొందరు భాషా పండితులు (జనరల్ బీఈడీ) పోటీపడవచ్చని చెబుతున్నారు.

హైకోర్టు ఆదేశాలు ఉన్నందున కొత్త జిల్లాల ప్రకారం పదోన్నతులు కల్పించాలని నిర్ణయించారు. ఒక్కో జిల్లా రెండు నుంచి నాలుగు జిల్లాలుగా విభజన అయింది. పాత జిల్లా నుంచి కొన్ని మండలాలు మరో పాత జిల్లా పరిధిలోకి కూడా వెళ్లాయి. గతంలో ఉమ్మడి జిల్లా కావడంతో ఒకచోట పుట్టిన వారు అదే జిల్లా పరిధిలో, ఇతర జిల్లాల్లో విద్యనభ్యసించారు. ఎవరు.. ఏ జిల్లాకు చెందినవారన్నది మొదట నిర్ణయించాలి. గతంలో 31 జిల్లాలకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. కొత్తగా రెండు జిల్లాలు ఏర్పాటైనందున 33 జిల్లాలుగా గుర్తిస్తూ రాష్ట్రపతి నుంచి సవరణ ఉత్తర్వులు జారీ కావాలి. అది చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల క్రితమే దస్త్రాన్ని పంపింది. ఆమోదం పొందేలోపు ఉపాధ్యాయులను ఏ జిల్లా వారో తేల్చేందుకు మార్గదర్శకాల తయారీకి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉపాధ్యాయులకు చదివిన, పుట్టిన ప్రాంతాన్ని బట్టి ఏ జిల్లాకు వెళతారో నిర్ణయించుకోమని ఆప్షన్ ఇచ్చే అవకాశం ఉందని, సీనియారిటీ ప్రకారం జిల్లా కేటాయిస్తారని చెబుతున్నారు. ఒక జిల్లాకు ఎక్కువమంది ఆప్షన్ ఇచ్చుకుంటే అక్కడున్న పోస్టుల సంఖ్యను బట్టి.. సీనియారిటీ ప్రకారం వారిని తీసుకుంటారు. మిగిలిన వారు ఉమ్మడి జిల్లాలోని కొత్త జిల్లాకు వెళ్లాల్సి ఉంటుందని చెబుతున్నారు. దీనిపై మార్గదర్శకాలు వస్తే స్పష్టత ఏర్పడుతుంది.

పాఠశాల విద్యలోనూ సెమిస్టర్ విధానం!

ఈనాడు, హైదరాబాద్: వార్షిక పరీక్షల కంటే సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థులు బాగా చదువుతారని విద్యాశాఖ భావిస్తోంది. వార్షిక పరీక్షలంటే ఎప్పుడో మార్చి, ఏప్రిల్‌లో కదా అని తేలిగ్గా తీసుకుంటారని, ఏడాది పొడవునా దృష్టి పెట్టకుండా పరీక్షల సమయంలో చదివినా విద్య సామర్థ్యాలు పెరగవని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సెమిస్టర్ పరీక్షలు జరిపితే బాగుంటుందని యోచిస్తున్నారు. దీన్ని ఇప్పటికే విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే విద్య సంవత్సరం ప్రారంభం కావడం, విద్యా క్యాలెండర్ ఖరారు కావడం.. పుస్తకాలను సైతం వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ముద్రించడం వల్ల ఈ ఏడాది సాధ్యం కాదు. జాతీయ నూతన విద్య విధానంలోనూ ఆరో తరగతి నుంచి సెమిస్టర్ విధానంలో పరీక్షలు పెట్టాలని ప్రతిపాదించారు. దీనిపై లోతుగా చర్చించి.. ప్రభుత్వం ఆమోదం తెలిపితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలయ్యే అవకాశం ఉంది.

ధ్రువపత్రాల పరిశీలనకు 90 శాతం హాజరు

రాష్ట్ర పోలీసు నియామక మండలి ఛైర్మన్

ఈనాడు, హైదరాబాద్: పోలీసు ఉద్యోగాల భర్తీలో భాగంగా నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు 90 శాతం అభ్యర్థులు హాజరైనట్లు తెలంగాణ పోలీసు నియామక మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 కేంద్రాల్లో 8 రోజులు నిర్వహించిన ఈ పరిశీలనకు మొత్తం 1,02,048 మందికిగాను 91,836 మంది హాజరయ్యారన్నారు. క్రీడా కోటా కింద.. నిబంధనల ప్రకారం, అభ్యర్థుల ప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు పొందిన 29 క్రీడల్లో దేనిలోనైనా దేశం తరఫున అంతర్జాతీయ పోటీల్లో లేదా రాష్ట్రం నుంచి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు పొందినవారిని పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

నడిరోడ్డుపై మరో హత్య

- హైదరాబాద్ పంజాగుట్టలో దారుణం
- ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య ఘర్షణ
- అందరూ చూస్తుండగానే పొడిచిన సహచరుడు
- కత్తిపోట్లతో రాణాకు వెళ్లి కుప్పకూలిన బాధితుడు
- భయాందోళనతో పరుగులు తీసిన జనం

కత్తిపోట్లతో ప్రాణాలు కాపాడుకోడానికి రాణాకు వచ్చిన అన్వర్

రాణాలో లొంగిపోయిన నిందితుడు మీర్ రియాసత్ అలీ

పంజాగుట్ట, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో నడిరోడ్డు మీద మరో దారుణహత్య చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో పంజాగుట్ట కూడలిలో ఓ ఆటో డ్రైవరు మరో ఆటోడ్రైవరును దారుణంగా పొడిచి చంపిన సంఘటన తీవ్రకలకలం రేపింది. అత్యంత రద్దీగా ఉన్న సమయంలో జరిగిన ఈ దారుణాన్ని చూసిన వాహనదారులు, పాదచారులు, షాపింగ్‌కు వచ్చిన వారు భయంతో పరుగులు తీశారు. కత్తిపోట్లకు గురైన బాధితుడు ప్రాణాలు రక్షించుకునేందుకు పక్కనే ఉన్న పోలీసుస్టేషన్‌కు వెళ్లి అక్కడే కుప్పకూలిపోయాడు. వివాహేతర సంబంధం అనుమానమే ఈ హత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పంజాగుట్ట సమీపంలో నివసించే అన్వర్ (32), ప్రకాష్‌నగర్‌కు చెందిన రియాసత్ అలీ (35) గతంలో స్నేహితులు. ఓ మహిళతో వివాహేతర సంబంధంపై అనుమానం వారిద్దరి మధ్య కక్షలకు దారితీసింది. ఈ క్రమంలోనే బుధవారం సాయంత్రం పంజాగుట్ట ఆటో స్టాండ్ వద్ద ఘర్షణపడ్డారు. రియాసత్ తన వెంట తెచ్చుకున్న కత్తితో అన్వర్‌ను పొట్టలో పొడిచాడు. అతడు ప్రాణాలు దక్కించుకునేందుకు పరుగులు తీయగా వెంటాడిమరీ ఇష్టమొచ్చినట్లు పొడిచాడు. ప్రాణభయంతో బాధితుడు పక్కనే ఉన్న పంజాగుట్ట ఏసీపీ కార్యాలయంలోకి.. అక్కడి నుంచి పంజాగుట్ట రాణాలోకి వెళ్లి కుర్చీలో కుప్పకూలిపోయాడు. అప్పటికే పేగులు బయటకు రావడంతో తీవ్ర రక్తస్రావమైంది. అతడి వెనకాలే పోలీసుస్టేషన్‌కు వచ్చిన నిందితుడు రియాసత్ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ వద్ద లొంగిపోయాడు. అన్వర్‌ను కాపాడటం కోసం పోలీసులు అంబులెన్సుకు సమాచారం ఇచ్చి రప్పించారు. వారు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న అతడి బంధువులు అక్కడకు చేరుకుని నిందితుడి ఆటోను ధ్వంసం చేశారు. 'తన భార్యకు ఎయిడ్స్ రక్తం ఎక్కించడానికి అన్వర్ ప్రయత్నిస్తున్నాడని.. అందుకే చంపేశానంటూ నిందితుడు రియాసత్ చెప్పాడని.. అయితే ఇందులో నిజానిజాలను తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామని పంజాగుట్ట ఏసీపీ తిరుపతన్న తెలిపారు. అన్వర్‌కు ముగ్గురు మగ పిల్లలు, నలుగురు ఆడపిల్లలు ఉన్నారు.

ఆహార విధానంతో పోషకాహార లోపం అధిగమించొచ్చు

ఏఎన్‌హెచ్ అకాడమీ వీక్‌లో శాస్త్రవేత్తలు

ప్రొఫెసర్ సునీత

మహేంద్రదేవ్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: సమగ్ర ఆహార విధానం ద్వారా పోషకాహార లోపాన్ని అధిగమించొచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ఇంటర్నేషనల్ ఫుడ్‌పాలసీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఫ్‌పీఆర్ఐ), లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్ (ఎల్ఎస్‌హెచ్‌టీఎం), జాతీయ పోషకాహార సంస్

ఈనెల 29 శ్రీకూర్మ జయంతి

నీటిలోని తాబేలు నిగూఢ నిజాలు!

కూర్మావతారం ఏం చెబుతుందంటే...

ఓ వైపు హాలాహల జ్వాలలు...
మరోవైపు కొండంత భారం...
కానీ
ఎక్కడా తొణకలేదు...
ఇసుమంతైనా బెణకలేదు...
ఆ నిశ్చలత్వం,
ఆ నిశ్చయతత్త్వం,
ఆ త్యాగం నిరుపమానం...
అందుకే ఆ అవతారం
మహోన్నతం...
పరమాత్మ శిష్టరక్షణ కోసం
ఎత్తిన ఈ ద్వితీయ అవతారం
అతి ప్రాచీనం, నిగూఢమైన
భావాల సమాహారం.
తాబేటి రూపంలో భగవంతుడు
బోధించిన అద్భుత సందేశాల
పరంపర నిత్యస్మరణీయం...

శ్రీ మహావిష్ణువు అవతారాల్లో అన్నిటికన్నా భిన్నమైంది కూర్మావతారం. మిగిలినవన్నీ రాక్షస సంహారం కోసం ఉద్దేశించినవి. కానీ ఈ అవతారం లక్ష్యం వేరు. క్షీరసాగర మథన సమయంలో సముద్రంలోకి కుంగిపోతున్న మందర పర్వతాన్ని నిలబెట్టడానికి శ్రీమహావిష్ణువు కూర్మావతారాన్ని ధరించాడన్నది అందరికీ తెలిసిన పురాణం కథనం. ఇక్కడ ఎలాంటి పోరాటం లేదు. రక్తపాతం అసలు లేదు. కానీ మంచిని రక్షించేందుకు భారం మొత్తాన్ని తన భుజస్కంధాలపై మోశాడు పరమాత్మ. భాగవతంలో, బ్రహ్మపురాణంలో కూర్మావతారానికి సంబంధించిన గాథలు విస్తారంగా ఉన్నాయి. కూర్మ - అనే పదానికి వ్యుత్పత్తి ప్రకారం 'కం జలం ఊర్వతీతి హినస్తేతి కూర్మః' - అంటే నీటిలోని క్రిములను సంహరించేది అని అర్థం ఉంది. కూర్మానికి నీటిలోని క్రిములను, మురికిని నశింపజేసే గుణం ఉంది. అందువల్ల దానికి ఆ పేరు వచ్చింది. లౌకిక అర్థంలో సాధారణ నీటిలో ఉన్న క్రిములను నశింపజేస్తే ...ఆధ్యాత్మిక కోణంలో భవసాగరంలో మునిగిన మనిషిలో ఉండే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే క్రిములను నశింపజేసే వాడు కూర్మనాథుడనే అర్థాన్ని చెప్పుకోవచ్చు.

కూర్మం స్థిరత్వానికి ప్రతీక. జలంలో నివసించే తాబేలు తాను కదలాలనుకున్నప్పుడు మాత్రమే కాళ్లను కదిలిస్తుంది. అలా లేనప్పుడు నీటిలో స్తంభించి ఉంటుంది. ఇంద్రియాలను పూర్తిగా అదుపులో ఉంచుకుని అవసరమైనప్పుడు మాత్రమే వాటిని ఉపయోగించాలనే స్థితప్రజ్ఞతకు ఇది నిదర్శనం. అవసరమైనప్పుడు బహిర్ముఖంగా ఉన్నా నిరంతరం అంతర్ముఖంగా ఉండే చిత్తవృత్తికి కూర్మమే ప్రతీక. అది తన దేహంతో జలమంతా క్రీడిస్తున్నట్లు.. మనిషి కూడా విశ్వశక్తిలో ఓలలాడమనే సందేశమూ ఇందులో ఉంది. ఇలాంటి మహోన్నత భావాలకు సూచిక అయిన కూర్మం భగవత్స్వరూపమని భక్తులు విశ్వసిస్తారు.

ఆ పట్టుదల అద్భుతం...

కూర్మావతారం మనిషికి మరో మహత్తరమైన సందేశాన్ని అందిస్తుంది. పట్టుదల, ఓర్పు, సహనం మనిషికి తప్పనిసరిగా ఉండాలని, అప్పుడే అతడి లక్ష్యం నెరవేరుతుందని ఈ అవతారం ద్వారా మహావిష్ణువు ఆచరణాత్మక సందేశం ఇచ్చాడు. మనం ఏమైనా గొప్ప కార్యాలు తలపెట్టినప్పుడు ఆ పని భారం మందర పర్వతం తీరులో చాలా బరువుగా మారుతుంది. ఒక్కోసారి వదిలేయాలని అనిపిస్తుంది. దీనికి తోడు కార్యసాధనలో మనకు కలిగే అవాంతరాలు మందర పర్వతానికి కట్టిన వాసుకి సర్పం విడిచే విషజ్వాలల్లాంటివి. అవి మన పలిస్థితుల్ని మరింతగా వేడెక్కిస్తాయి. ఇలా ఎన్ని సమస్యలు వచ్చినా పట్టువదలకుండా స్థిరంగా ఉంటేనే అమృతం పుట్టినట్లు మన కార్యం విజయవంతమై ఆశించిన లక్ష్యసాధన అనే అమృతం పుడుతుందని కూర్మం సందేశాన్నిస్తుంది. ఈ సందేశాన్ని అందిపుచ్చుకుంటే మానవ జీవితం అమృతమయం అవుతుందనటంలో సందేహం లేదు.

సృష్టికర్త అయనా?

బ్రహ్మ సృష్టి చేయడానికి పూనుకున్నాడు.

దేనిని ముందుగా సృష్టించాలా అని ఆలోచించటం ప్రారంభించాడు.

ఈ దశలో అన్యావదేశంగా తన శరీరాన్ని కదిలించాడు. వెంటనే ఆయన శరీరం నుంచి కొన్ని రుషి సంఘాలు పుట్టాయి. వారే అరుణులు, కేతులు, వాతరశనులు.

ఆయన గోళ్ల నుంచి వైఖానసులు, వెంట్రుకల నుంచి వాలఖిల్యులు జన్మించారు.

అప్పుడే బ్రహ్మ శరీరంలోని సారమంతా ఒక పెద్ద కూర్మంగా రూపాంతరం చెంది నీటిలో సంచరించడం మొదలుపెట్టింది. దానిని చూసిన బ్రహ్మ నువ్వు నా శరీర మాంస సారం నుంచి పుట్టావు కదా అని ప్రశ్నించాడు. అప్పుడా కూర్మం నేను నీ కంటే ముందు నుంచే ఈ జలంలో ఉన్నానని చెప్పింది.

బ్రహ్మకన్నా ముందు ఉన్నదేంటి? అయితే అది పరబ్రహ్మే. ఆ కూర్మమే పరమాత్మ అని గ్రహించాడు. అతనిని వేయి శిరస్సులు, కళ్లు, కాళ్లు ఉన్న మహా పురుషుడిగా గ్రహించాడు బ్రహ్మ.

నీవు నా కన్నా ముందు నుంచే ఉన్నవాడవు కాబట్టి కురుష్వ (సృష్టి చెయ్యి) అన్నాడు బ్రహ్మదేవుడు. అప్పుడు కూర్మనాథుడు సూర్యుడు, ఇంద్రుడు, అగ్ని తదితరాలను సృష్టించాడు.

ఈ విధంగా జగన్నిర్మాణమనే కర్మ చేయడం వల్ల ఆయనకు కూర్మ అనే పేరు వచ్చింది.

శ్రీకూర్మం

శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మం కూర్మనాథ క్షేత్రం. స్థల పురాణాన్ని అనుసరించి శ్వేతమహీపతిని అనుగ్రహించటానికి స్వామి వెలిశాడని చెబుతారు. అలాగే, రోగి అస్థికలను ఇక్కడి శ్వేత పుష్కరిణిలో వేస్తే అందులో నీరు తాబేళ్లుగా మారాయని, అందుకనే అశుచి కలిగిన మనుషులు అక్కడి నీళ్లను తాకకూడదన్న నిబంధన ఉంది. ఈ దేవాలయాన్ని గురించి కాల వివరాలు అంత సమగ్రంగా లేవు. క్రీ.శ. రెండో శతాబ్దం నాటికే ఈ దేవాలయం ఉందని చరిత్రకారులు చెబుతారు. ఏడో శతాబ్దానికి దేవాలయ వైభవం ఉచ్ఛస్థితిలో ఉన్నట్లు తెలిపే శాసనాలు, ఆలయ మంటపంలోని స్తంభాలపై కనిపిస్తాయి. 11వ శతాబ్దంలో ఆ ఆలయాన్ని తూర్పు గంగరాజులు, ప్రాకారాన్ని మధ్వాచార్యులైన నరహరితీర్థులు నిర్మించారని చారిత్రక శాసనాలు వివరిస్తున్నాయి. స్వామికి సింహళ దేశానికి చెందిన భాగళాదేవి అమూల్య ఆభరణాలు సమర్పించారని, చైతన్య ప్రభువు క్రీశ 1512లో ఆలయాన్ని సందర్శించారని చెబుతారు. పద్మపురాణం, పాంచరాత్రాగమసంహిత గ్రంథాలు ఆ క్షేత్ర మహిమను ప్రస్తావించాయి. చోళ చక్రవర్తి కాలంలో ఈ వైభవం తారస్థాయికి చేరినట్లుగా మరికొన్ని శాసనాలు ద్వారా తెలుస్తోంది. అనంగభీముడు నిర్మించిన 'తిరుచుట్టుమంటపం' స్తంభాలపై ఒరియా, తెలుగు, దేవనాగరి, ప్రాకృత భాషల్లో కనిపిస్తాయి. సింహాచలం కప్పస్తంభం మాదిరిగానే ఈ క్షేత్రంలో కూడా ఇచ్ఛాప్రాప్తి స్తంభం ఉంది. దీనికి కౌగిలించుకుంటే కోరికలు తీరుతాయని శాసనాలు తెలియజేస్తున్నాయి.

– కప్పగంతు రామకృష్ణ

కచ్ఛపేశ్వరస్వామి

శ్రీమహావిష్ణువుకు అత్యంత బాధ కలిగిన అవతారం కూర్మావతారం. తాబేలు రూపంలో మందర పర్వతాన్ని మోస్తున్నప్పుడు మొదట హాలాహలం పుట్టింది. ఆ విషం నుంచి ఉద్భవించిన జ్వాలలకు స్వామి శరీరం తపించిపోయింది. కానీ లోకసంరక్షణ కోసం స్వామి అమృతం పుట్టేవరకు అలాగే కదలకుండా ఉన్నాడు. ఆ ఘట్టం పూర్తయింది. కానీ, స్వామికి కలిగిన తాపం మాత్రం తగ్గలేదు. ఏం చేయాలో దిక్కుతోచలేదు. చివరకు పరమేశ్వరుడిని ఆశ్రయించాడు విష్ణుమూర్తి. అప్పుడు పరమేశ్వరుడు విష్ణువుతో 'నేను కాంచీపురంలో ఏకాంబరేశ్వరుడిగా ఉన్నాను. నేను తూర్పుదిక్కును చూస్తుంటాను. నా ఆలయానికి దగ్గరగా పశ్చిమదిక్కును చూస్తూ నీవు నిలబడు' అన్నాడు. సరిగ్గా ఆ ప్రాంతంలో నిలబడ్డాడు విష్ణువు. అప్పుడు పరమేశ్వరుడి జటాజూటంలో ఉండే చంద్రమక చల్లదనం తగిలి శ్రీమహావిష్ణువు శరీరం చల్లబడింది. ఇక్కడ శివుడికి చంద్రకంఠేశ్వరుడు అని పేరు. శ్రీ మహావిష్ణువుకు కచ్ఛపేశ్వరస్వామి అని పేరు. తిరుమంగై ఆళ్వార్లు అక్కడ శ్రీమహావిష్ణుస్వరూపం మీద స్తోత్రం చేశారు.

ఈ రెండూ...

విష్ణువు కూర్మరూపంలో అవతరించిన తిథి జ్యేష్ఠ బహుళ ద్వాదశి. ఆ రోజును కూర్మజయంతిగా వ్యవహరిస్తారు.

వేదం నాదం

ఓం పూర్ణమదః పూర్ణమిదం
పూర్ణాత్ పూర్ణముదచ్యతే!
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణమేవావశిష్యతే!!
ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః

రెండులోంచి ఒకటి తీస్తే
మిగిలేది ఒకటి...
ఇది గణితం...
నీలోంచి నిన్ను తీసేస్తే
మిగిలేది ఏంటి?
నీవే...
ఇది వేదాంతం!
ఉపనిషత్తులకు
మణిమకుటంలాంటి
మంత్ర సారమిది..

ఈ లెక్క తప్పదు!

భారతీయ ఆర్ష వాఙ్మయం ఓ అద్భుతం. అందులో వేదాంతాలుగా, వేద సారాలుగా ఉన్న ఉపనిషత్తులది ప్రధాన స్థానం. వీటి శిరోమణుల్లా బాసించేవి శాంతి మంత్రాలు. ఒక్కో ఉపనిషత్తుకు ప్రారంభంలో ఒక్కో శాంతి మంత్రం ఉంటుంది. ఉపనిషత్తుల్లో తొలిదైన ఈశావాస్యోపనిషత్తులో ఉన్న మంత్రమిది. ఈ శాంతి పాఠాన్ని అర్థం చేసుకోగలిగితే విశ్వశాంతికి బాటలు వేసే మనస్తత్వం అలవడుతుంది.

'అది పూర్ణం. ఇది పూర్ణం. పూర్ణం నుంచి పూర్ణం ఆవిర్భవిస్తుంది. పూర్ణం నుంచి పూర్ణాన్ని తీసేసినా మిగిలేది పూర్ణమే!' ఇది మంత్రార్థం. ఈ భావం ఎంత గాఢమైందో అంత తేలికైంది కూడా.

ఇక్కడ చెప్పిన పూర్ణత్వం పరబ్రహ్మాన్ని ఉద్దేశించింది. అనంతానంతమైన పరబ్రహ్మం నుంచి ఈ చరాచర సృష్టి భావమాత్రంగా వచ్చింది. దాని నుంచి తిరిగి నిరంతరం భౌతిక సృష్టి జరుగుతూనే ఉంటుంది. ఇక్కడ పరిశీలిస్తే పరబ్రహ్మ, సృష్టి రెండూ పరిపూర్ణాలే. ఒకసారి సృష్టి అయిన తరువాత పరబ్రహ్మం డొల్లగా మారదు. అది ఎప్పటికీ పూర్ణమే. అంటే బ్రహ్మం అనేది ఎంత తీసేసినా తరగని నిధే. అది ఎప్పటికీ సంపూర్ణమే.

దీన్ని నిత్య జీవితంలో కనిపించే ఉదాహరణలతో పోల్చి చూడొచ్చు.

వెలుగుతున్న ఓ దీపం నుంచి మరో దీపం వెలిగిస్తాం. మరో దీపం వెలిగించిన తర్వాత కూడా మొదటి దీపంలోని వెలుగు తగ్గలేదు. కొత్తగా వెలిగించిన దీపం కూడా నిండుగానే వెలుగుతుంది. ఇక్కడ ఈ పూర్ణంలో నుంచి ఆ పూర్ణాన్ని తీసినా మిగిలింది సంపూర్ణమే.

మనిషి విద్యతో పరిపూర్ణుడవుతాడు. ఆ మనిషి తన విద్యతో మరొకరిని కూడా విద్యావంతుడిగా తీర్చదిద్దగలుగుతాడు. అలా తన దగ్గరున్న విద్యను ఎంత బోధించినా అది తగ్గదు. అంతేకాదు దాన్ని పొందిన వాడూ ఉన్నతుడవుతాడు. అలాగే మంచితనం, ప్రేమ, త్యాగం వంటివి కూడా. పంచేకొద్దీ పెరుగుతూనే ఉంటాయి.

ముమ్మారు శాంతిః

ఉపనిషత్తుల్లోని ఈ మంత్రాల చివర మూడుసార్లు శాంతి శాంతి శాంతి అని కనిపిస్తుంది. ఇందులో కూడా విశేషార్థముంది. మన జీవితంలో మూడు రకాల ఆటంకాలు ఎదురవుతాయి. అవి ఆధ్యాత్మికం, అది భౌతికం, అది దైవికం. శారీరక, మానసిక అనారోగ్యాలు ఆధ్యాత్మికం కిందికి వస్తాయి. ఇతరుల వల్ల కలిగే బాధలు అది భౌతికాలు. ప్రకృతి వైపరీత్యాల వంటివి అది దైవికం కిందికి వస్తాయి. ఈ మూడు రకాల అవాంతరాలు మానవాళికి ఏనాడూ కలగకూడదని ఆశీర్వదించేందుకు మూడుసార్లు శాంతి శాంతి శాంతి అని పలుకుతాం.

– యల్లాప్రగడ మల్లికార్జునరావు

క్రీస్తువాణి

ఆ సహనం నీకుందా?

మంచి వాళ్లకే ఎక్కువ బాధలు అని కుమిలిపోతారు కొంతమంది. నీతిమంతుడు ఏడుసార్లు పడినా తిరిగి పైకి లేస్తాడు. జ్ఞానంతో కట్టే ఇల్లు వివేకంతో స్థిరమవుతుంది. కష్టాల్లో, శ్రమలలో నిరంతరం రాటుదేలిన మనిషి కొలిమిలో కాలిన బంగారంలా ప్రకాశిస్తాడు. ఆ తపన, సహనం లేని మనిషి ఏం సాధించలేడు. - బైబిల్

ఇస్లాం సందేశం

భవనమా? భగవంతుడి సన్నిధా?

ఒక దారిలో రెండు ఇళ్లున్నాయి.

ఒకటి అందమైన భవంతి. రాజమహల్‌ను మరిపిస్తుంది.

ఇంకోటి పాడుబడిన పెరడు, బీటలు వారిన గోడలు, తుప్పు పట్టిన కిటికీలంతో అసలిది ఇల్లేనా అనిపిస్తుంది.

'భవంతిని చూసిన వారందరూ.. ఇలాంటి ఇల్లు సొంతమైతే ఎంత బాగుంటుంది' అనుకుంటారు. పాడుబడిన ఇంటిని చూసేందుకు కూడా ఇష్టపడరు. 'ఇందులో ఏ ఇల్లు కావాలో కోరుకో. కానీ, ఒక్క షరతు అన్ని సౌకర్యాలున్న భవంతిని కోరుకుంటే.. మూడు నెలల తర్వాత బాధీ చేయాల్సి ఉంటుంది. పాడుబడిన ఇంటిని కోరుకుంటే శాశ్వతంగా మీదే' అని అడిగితే ఏం చేస్తారు. మూణ్నాళ్ల ముచ్చటకు, పైపై మెరుగులకు ఆశపడి విలాసవంతమైన భవనం కోరుకున్న వాడు బుద్ధిహీనుడు. పాడుబడినా శాశ్వతంగా ఉన్న చిన్న ఇంటిని కోరుకున్న వాడే తెలివైనవాడు'.. ఖురాన్ 87వ అధ్యాయంలోని "కానీ, మీరు మాత్రం ప్రాపంచిక జీవితానికే ప్రాధాన్యమిస్తున్నారు" అన్న సూక్తికి తాత్పర్యంగా మౌలానా ముఫ్తీ షఫీ అహ్మద్ మారిఫుల్ వివరించిన దృష్టాంతం ఇది. ఇందులో భవనం ప్రాపంచిక జీవితానికి ప్రతీక. పాడుబడిన ఇల్లు పరలోక జీవితం. తాత్కాలికమైన సుఖభోగాల కన్నా.. శాశ్వతమైన పరలోక రాజ్యానికే ప్రాధాన్యమివ్వాలన్న సత్యం ఈ కథలోని సారాంశం. ప్రాపంచిక విషయాలు సీడతో పోలుస్తారు. అది ఎన్నటికీ మనకు చిక్కదు. దానిని ఎంతగా పట్టుకోవాలని చూస్తే.. అంతగా పారిపోతుంది. దానివెంట పరుగుతీస్తే మిగిలేది శూన్యమే! దైవంపై విశ్వాసం ఉంచి పరలోక రాజ్యంలో సాఫల్యం కోసం పాటుపడాలి. జీవితంలో ఎదురయ్యే తాత్కాలికమైన కష్టసుఖాలకు లోబడితే.. మానవ జన్మకు సార్థకత ఉండదు. మంచు అమ్మే వ్యాపారి నష్టాలపాలు కావొద్దంటే.. అది కరిగేలోగా అమ్మేయగలగాలి. అలాగే జీవితానికి పరమార్థం కలగాలంటే.. అది ముగిసేలోగా సత్కార్యాలతో సార్థకం చేసుకోవాలి.

– బైరుప్పీ సావేగం

ఈనాడు సినిమా

నేనెప్పటికీ డాక్టర్‌నే

సాయి పల్లవి

డాక్టర్ కాబోయి యాక్టర్ అయినవాళ్లని చాలామందిని చూశాం. సాయిపల్లవి కూడా ఆ జాబితాలో ఉంటుంది. తనకు వైద్యవృత్తి అంటే చాలా ఇష్టం. ఎంబీబీఎస్ కూడా పూర్తి చేసింది. కానీ అనుకోకుండా సినిమాలవైపు అడుగులు పడ్డాయి. కానీ ఎప్పటికైనా డాక్టర్‌గా సేవలు అందిస్తానంటోంది సాయిపల్లవి. "నేనెప్పటికీ డాక్టర్‌నే. మా అమ్మానాన్నలు నన్ను అలానే చూడాలనుకున్నారు. చిన్నప్పటి నుంచీ నా కలలూ దాని చుట్టూనే తిరిగేవి. ఎప్పటికీ వైద్య వృత్తిని వదులుకోను. ప్రస్తుతం సినిమాల్ని, నటనని ఆస్వాదిస్తున్నా. ఎంతకాలం ఈ రంగంలో ఉండగలనో అప్పటి వరకూ ఉంటాను. ఆ తరవాత వైద్యం చేస్తా. ఇటు సినిమా అటు వైద్యం అంటూ రెండు పడవల మీద కాళ్లు వేయడం నాకిష్టం లేదు. అందుకే సినిమాలకు దూరమయ్యాకే వైద్య వృత్తిలో స్థిరపడతా" అంది సాయిపల్లవి.

'సాహో' క్రేజ్ అలాంటిది

ప్రభాస్

'బాహుబలి' తర్వాత ప్రభాస్ నటిస్తోన్న 'సాహో' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో బాలీవుడ్ తార శ్రద్ధా కపూర్ నాయికగా నటిస్తోంది. సుజీత్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. తాజాగా ఈ సినిమా విదేశీ థియేట్రికల్ పంపిణీ హక్కుల్ని అంతర్జాతీయంగా పేరుగాంచిన పార్క్స్ ఫిలిమ్స్ దక్కించుకుంది. యశ్‌రాజ్ ఫిలిమ్స్ భాగస్వామ్యంతో విదేశీ ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది పార్క్స్ ఫిలిమ్స్. మధ్య ప్రాచ్యదేశాల్లో హాలీవుడ్, బాలీవుడ్, అరబిక్, దక్షిణాది చిత్రాల పంపిణీలో ఈ సంస్థకు మంచి పేరుంది. "ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'సాహో'. ట్రైలర్ విడుదలయ్యాక సినిమాకు మరింత క్రేజ్ పెరిగింది. ఈ ఏడాదిలో అత్యంత భారీ వ్యయంతో తెరకెక్కిన చిత్రమిది. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ క్స్సో టేట్సో రూపొందించిన పోరాట ఘట్టాలను వీక్షించడానికి ప్రభాస్ అభిమానులు ఎదురుచూస్తున్నారన్నారు పార్క్స్ ఫిలిమ్స్ సీఈవో అహ్మద్ గొల్రీన్. ఆగస్టు 15న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో 'సాహో' విడుదలకానుంది.

152 అంతా రెడీ!

చిరంజీవి

కొరటాల శివ

ఇటీవలే 'సైరా'కి గుమ్మడికాయ కొట్టేశారు. తన పాత్రకు చిరంజీవి డబ్బింగ్ చెప్పడం కూడా మొదలెట్టేశారు. నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తిచేసుకుని అక్టోబరు 2న ఈ చిత్రం విడుదలకానుంది. ఈలోగా చిరు తన 152వ చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లడానికి సిద్ధం అవుతున్నారు. ఈ చిత్రాన్ని కొరటాల శివ తెరకెక్కించనున్నారు. రామ్‌చరణ్ నిర్మాత. జులై మొదటి వారంలో మొదలు కానుంది. ఇందుకోసం హైదరాబాద్ శివార్లలో ఓ సెట్‌ని తీర్చుదిద్దుతున్నారు. అక్కడే తొలి షెడ్యూల్ మొదలు కానుంది. చిరు ద్విపాత్రాభినయం చేయనున్న ఈ చిత్రంలో నయనతారని నాయికగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు. 2020 వేసవికి ఈ చిత్రాన్ని విడుదల చేస్తారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడవుతాయి.

నటులకి ఇలాంటి సవాళ్లు అవసరమే

ఆది

తొలి అడుగుల్లోనే ప్రతిభ చాటిన కథా నాయకుడు... ఆది సాయికుమార్. 'ప్రేమ కావాలి', 'లవ్‌లీ' చిత్రాలతో వరుసగా విజయాలు అందుకొన్నారు. సాయికుమార్ తనయుడు అనే గుర్తింపుతో పరిత్రమకి పరిచయమైన ఆయన యువ కథా నాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొన్నారు. ఈ ఏడాది 'బుర్ర కథ', 'ఆపరేషన్ గోల్డ్‌ఫిష్', 'జోడీ' చిత్రాలతో సందడి చేయబోతున్నారు. 'బుర్రకథ' త్వరలో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ఆది విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

మీ 'బుర్రకథ'తో పాటు మరికొన్ని సినిమాలు విడుదలవుతున్నాయి. పోటీ గట్టిగానే ఉంటుంది కదా?

పోయిన వారం 9 సినిమాలు విడుదలయ్యాయి. ఈసారి నాలుగు సినిమాలు వస్తున్నాయి. పోటీ అనేది ఎప్పుడూ ఉండేదే. అయితే సినిమా బాగుందనే మాట వినిపించిందంటే మాత్రం ప్రేక్షకులు కచ్చితంగా ఆ చిత్రాన్ని చూస్తారు.

ఇందులో ద్విపాత్రాభినయం చేశారా?

తెరపై కనిపించేది ఒక్కడినే. కానీ ద్విపాత్రాభినయంలా ఉంటుంది. ఒక మనిషిలో రెండు బుర్రలు ఉంటే ఎలా ఉంటుంది? ఆ రెండు బుర్రలు ఎప్పుడెలా స్పందించాయి? ఒక బుర్రకి ఇంకో బుర్ర ఉందని తెలుసా? తెలిస్తే ఎలా ఉంటుంది? తదితర ఆసక్తికరమైన విషయాలతో సినిమా సాగుతుంది. ఇందులో అభి, రామ్ అనే రెండు పాత్రల్లో నేను కనిపిస్తా.

నటన పరంగా ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?

రెండు పాత్రల మధ్య వైవిధ్యం ప్రదర్శించగలనా అని భయపడ్డాను. నటులకి ఇలాంటి సవాళ్లు అవసరమే. అప్పుడే ప్రతిభ బయటికొస్తుంది. ఇదివరకటి సినిమాల్లో పాత్రల గురించి చెప్పగానే 'ఇది సులభంగా చేసేస్తా' అనిపించేది. కానీ ఇలాంటి పాత్రల విషయంలో అలా అనుకోలేం.

రెండు మెదళ్లతో ఒక వ్యక్తి పాత్ర గురించి చెప్పినప్పుడు మీలో కలిగిన ఆలోచనలు ఎలాంటివి?

మొదట ఆశ్చర్యంగా అనిపించింది. ఆ తర్వాత ఒక పత్రికలో వచ్చిన వ్యాసం చదివాను. అందులో ఒక అబ్బాయికి రెండు మెదళ్లు ఉంటాయి. ఆ అబ్బాయికి ఒకసారి మంచి మార్కులు వస్తుంటాయి, మరోసారి మార్కులేమీ రావు. ఒక రోజు చాలా హుషారుగా ఉంటాడు. మరొకరోజేమో నిస్సత్తువగా ఉంటాడు. వైద్యుడి దగ్గరికి వెళ్లి ఇదే విషయం చెబితే ఇతనికి రెండు మెదళ్లు ఉన్నాయని చెప్పారట. ఆ వ్యాసం చదివాక ఈ సినిమాని చేయొచ్చనిపించింది. అలాగని ఇదేమీ సైన్సుతో ముడిపడిన కథ కాదు. ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది.

అభి, రామ్ పాత్రలు ఎలా ఉంటాయి? వాటి మధ్య ఎలా వైవిధ్యం ప్రదర్శించారు?

నవతరం కుర్రాళ్లు ఎలా ఉంటారో అలాంటి సరదా కుర్రాడు అభి. సినిమాలంటే ఇష్టం. రామ్ చాలా సున్నిత మనస్కుడు. లోకజ్ఞానం ఎక్కువ. అబ్బుల్ కలామ్‌లా అవ్వాలనీ, వాజ్‌పేయిలా అవ్వాలని కలలు కంటూ ఉంటాడు. వ్యక్తిగతంగా అభిలా ఉంటానని అంటుంటారు. కానీ నాలో రామ్ కూడా ఉన్నాడని అందుకే ఈ కథ కోసం మిమ్మల్ని ఎంపిక చేసుకొన్నానని దర్శకుడు చెప్పారు.

డైమండ్ రత్నబాబుకి దర్శకుడిగా ఇదే తొలి చిత్రం. సంక్లిష్టమైన ఈ కథని అనుకున్నట్టుగా తెరపైకి తీసుకొచ్చారా?

ఆయన అనుభవమున్న రచయిత. అయితే ఈ కథ మాత్రమే ఆయన ఇస్తానని చెప్పంటే చేసేవాణ్ని కాదేమో. కథ చెప్పాక, దర్శకత్వం కూడా ఆయనే చేస్తానని చెప్పారు. అప్పుడే నేను ఈ సినిమా చేయాలని నిర్ణయించుకొన్నా. ఇలాంటి కథని రాసిన రచయితే దర్శకుడైనప్పుడు ఫలితం మరింత ఉత్తమంగా ఉంటుంది. ముఖ్యంగా ఇందులో సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రతి సన్నివేశం కడుపుబ్బా నవ్విస్తుంటుంది.

కథల ఎంపికలో మీలో కొత్తగా వచ్చిన మార్పులు ఎలాంటివి?

ఈమధ్య అందరూ విభిన్నమైన కథల్నే ఎంపిక చేసుకుంటున్నారు. ప్రేక్షకులు కూడా రొటీన్ సినిమాల్ని ఇష్టపడటం లేదు. పరాజయాలు ఎదురైనా సరే... కొత్త ప్రయత్నాలే చేద్దామన్న ధోరణితో ఉన్నారు. నేనూ అంతే. మొన్న 'ఆపరేషన్ గోల్డ్ ఫిష్' లుక్ విడుదలైనప్పుడు, ఆ లుక్ కొత్తగా ఉందని ఎన్నో ఫోన్ కాల్స్ వచ్చాయి. 'బుర్రకథ' విషయంలోనూ అంతే. పేరు దగ్గర్నుంచి, ప్రచార చిత్రాలు విడుదలయ్యే వరకూ ప్రతిసారీ బాగుందనే మాటే వినిపించింది. అలాంటి కథలతోనే ప్రయాణం చేస్తున్నా.

తొలి చిత్రం 'ప్రేమకావాలి' విడుదలై ఎనిమిదేళ్లయింది. ఈ ప్రయాణం ఎలాంటి అనుభవాల్నిచ్చింది?

ఇప్పటిదాకా 14 సినిమాలు చేశా. మరో మూడు సినిమాలు వరసలో ఉన్నాయి. 'ప్రేమ కావాలి' తర్వాత కొన్ని సినిమాలు అంతగా ఆడకపోయినా... చాలా వరకు వాణిజ్య పరంగా విజయవంతమయ్యాయి. మొన్న చేసిన 'మట్టలబ్బాయి' కూడా కమర్షియల్‌గా మంచి ఫలితమే రాబట్టింది. అయితే 'ప్రేమకావాలి', 'లవ్‌లీ' తర్వాత అంతటి విజయాల్ని మళ్లీ చూడలేదు. అందుకు రకరకాల కారణాలుండొచ్చు. కానీ ప్రేక్షకులు నన్ను వందశాతం స్వీకరించారు కాబట్టి మంచి సినిమా చేశానంటే ఆదరిస్తారనే నమ్మకం నాది.

'ఆపరేషన్ గోల్డ్ ఫిష్' ఎలా ఉండబోతోంది?

అర్జున్ పండిట్ అనే పాత్రలో నటించా. కశ్మీరీ పండిట్ల సమస్యని ప్రస్తావిస్తూ చేసిన సినిమా అది. సాయి కిరణ్ అడవి కథ చెప్పిన వెంటనే ఆసక్తిగా అనిపించింది. నిజ జీవిత సంఘటనలతో రూపుదిద్దుకొన్న ఈ సినిమా ప్రతి భారతీయుడు గర్వపడేలా ఉంటుంది. దేశభక్తి ప్రధానంగా ఆ సినిమా ఓ గాడతతో కూడిన థ్రిల్లర్‌గా ప్రేక్షకుల మనసుల్ని దోచేస్తుంది. 'జోడీ' మరో కొత్త రకమైన కథ. స్వచ్ఛమైన ప్రేమకథ ఆధారంగా రూపొందింది.

పెళ్లి తర్వాత ప్రేమ సన్నివేశాల్లో నటించడం కష్టమా? సులభమా?

ఆ విషయంలో నాపైన ఎలాంటి ఆంక్షలు లేవు (నవ్వుతూ). అయితే కొంతమంది లిప్‌లాక్‌లు ఉంటే బాగుంటుందంటుంటారు. నేను మాత్రం స్క్రిప్టులో ఉంటే తప్ప, సినిమాకి డబ్బులిస్తాయనో, మరో కారణంతోనో అలాంటి సన్నివేశాల్లో నటించను.

ముద్దు సన్నివేశాల ట్రెండ్‌పై మీ అభిప్రాయం ఏమిటి?

సినిమా తీస్తున్నప్పుడు లాభాల గురించి ఆలోచించడంలో తప్పు లేదు. నావరకు నా సినిమాని కుటుంబమంతా కలిసి చూసేలా ఉండాలనుకొంటా.

కొత్తగా ఒప్పుకున్న సినిమాలేమున్నాయి?

తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమా చేస్తున్నా. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణ పూర్తయింది. కార్తీక్ - విష్ణేష్ అనే దర్శకులు కలిసి చేస్తున్న సినిమా అది.

> షూటింగ్ తర్వాత మా పాప అయినా తోనే నా కాలక్షేపం. తనతో గడిపితే సమయమే గుర్తుండదు. నా సినిమా చిత్రీకరణలకి వస్తుంటుంది. రోజూ నేను ఎక్కడికి వెళుతుంటానో కూడా తనకి తెలుసు. ఉదయం 7కి వెళ్లి సాయంత్రం 6కి ఇంటికి వచ్చానంటే, 'షూటింగ్‌కి వెళ్లావా?' అని అడుగుతుంది. టీవీలో నా సినిమాల్ని, వీడియోల్ని చూసి 'ఈ ఆది ఎవరు?' అడుగుతుంటుంది. 'బుర్రకథ'లో ఇద్దరిగా కనిపిస్తాను కాబట్టి ఈ మూడో ఆది ఎవరని అడుగుతుంది (నవ్వుతూ).

ఆడపిల్లల కోసం ఈ సినిమా ఒప్పుకున్నా

విజయ్ కుమార్, నివేదా, రామ్, వివేక్, నారా రోహిత్, శ్రీవిష్ణు

శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన చిత్రం 'బ్రోచేవారెవరురా'. నివేదా థామస్ కథానాయిక. రాహుల్ రామకృష్ణ, సత్యదేవ్, నివేదా పేతురాజ్ కీలక పాత్రధారులు. వివేక్ ఆత్రేయ దర్శకుడు. వివేక్ సాగర్ స్వరకర్త. విజయ్‌కుమార్ నిర్మాత. 28న విడుదలవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. ముఖ్య అతిథి రామ్ మాట్లాడుతూ "వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన 'మెంటల్‌మదిలో' బాగా నచ్చింది. 'నిన్నుకోరి'తో నివేదా ఎంత మంచి నటో అర్థమైంది. శ్రీవిష్ణు మంచి నటుడు. తనకు ఈ చిత్రం విజయాన్ని అందించాల"న్నారు. శ్రీవిష్ణు మాట్లాడుతూ "మిత్ర అనే పాత్ర నచ్చి ఈ సినిమా ఒప్పుకున్నా. ప్రతి అమ్మాయిలోనూ మిత్ర ఉంటుంది. అందుకే ఆడపిల్లల కోసం ఈ సినిమా చేస్తున్నా. ఈ పాత్రలో నివేదా అదరగొట్టేసిం"దన్నారు. నారా రోహిత్ మాట్లాడుతూ "విడుదలకు ముందే ఈ టీమ్‌లో ఆనందం కనిపిస్తోంది. వాళ్లెంత మంచి సినిమా తీశారో అర్థమైపోతోం"దన్నారు. "నేను కాదు.. ఈ సినిమానే మాట్లాడాల"న్నారు దర్శకుడు. "ఇది నాకు సినిమాయే కాదు. అంతకు మించి. ప్రతి అమ్మాయి ఈ సినిమా చూడాల"ంది నివేదా. కార్యక్రమంలో డి.సురేష్‌బాబు, సత్యదేవ్, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలీవుడ్ 'అర్జున్ రెడ్డి'కి రూ.100 కోట్లు

షాహిద్ కపూర్

'అర్జున్ రెడ్డి'కి రీమేక్‌గా బాలీవుడ్‌లో తెరకెక్కిన 'కబీర్ సింగ్' రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. షాహిద్ కపూర్, కైరా అద్వాణీ జంటగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.104.90 కోట్లు వసూలు చేసింది. ఈ ఏడాదిలో అత్యంత వేగంగా సెంచరీ కొట్టిన చిత్రాల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది 'కబీర్ సింగ్'. 3123 తెరల్లో విడుదలైన ఈ చిత్రం అంతకంటే ఎక్కువ తెరల్లో విడుదలైన చిత్రాల కన్నా వేగంగా ఈ మనత సాధించింది. అక్షయ్ కుమార్ 'కేసరి' 7రోజులు, రణ్‌వీర్ సింగ్ 'గల్లీబాయ్' 8రోజులు, అజయ్ దేవగణ్ 'టోటల్ ధమాల్' 9రోజుల్లో రూ.100 కోట్లు సాధించాయి. 4రోజుల్లో సెంచరీ సాధించిన సల్మాన్ ఖాన్ 'భారత్' మాత్రమే ఈ జాబితాలో 'కబీర్ సింగ్' కన్నా ముందుంది.

> కథల విషయంలో అంచనాలు కొన్నిసార్లు తప్పుతుంటాయి. కొన్ని ఒప్పు అవుతుంటాయి. నేను విని వద్దనుకొన్న కథలు కొన్ని ఘన విజయాల్ని అందుకొన్నాయి. కొన్ని పరాజయాన్ని చవిచూశాయి. నేను వద్దనుకొన్న కొన్ని సినిమాల విషయంలో మా సిస్టర్ 'అసలు నీకు టేస్ట్ లేదురా' అంటూ ఉంటుంది. మల్టీస్టారర్ కథలు వస్తే చేయడానికి నేను సిద్ధమే. విలన్ పాత్రలతో మాత్రం ఇప్పటిదాకా ఎవ్వరూ నన్ను సంప్రదించలేదు.

ఆలియా తెరవెనుక విశేషాలతో...

ఆలియా భట్

సినిమా తారలు ప్రేక్షకుల్ని అలరించడానికి తెరవెనుక వాళ్లు చాలా కష్టపడాల్సి వస్తుంది. ఒక్కోసారి చిన్న సీన్ అయినా భారీ కసరత్తు చేయాల్సి ఉంటుంది. వాటి గురించి బయటకు తెలిసే అవకాశాలు తక్కువ. కానీ తన సినిమాలకు సంబంధించిన తెరవెనుక ముచ్చట్లను పంచుకోవడానికి ఆలియాభట్ ఓ యూట్యూబ్ ఛానెల్‌ను మొదలెట్టనుంది. "ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్‌లో నా సందడి ఎలా ఉంటుందో చూసేశారు. ఇక యూట్యూబ్‌లో ఆస్వాదించండంటోంది ఆలియా. "ఆలియా సినిమాలకు సంబంధించి తెరవెనుక జరిగే విషయాలను ఈ ఛానెల్‌లో చూడొచ్చు. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జరిగే సరదా విషయాలతో సహా ఇందులో ఉంటాయి. అందం, ఆరోగ్యం కోసం ఆలియా పాటించే సూత్రాలు లాంటి విషయాలూ ఈ ఛానెల్‌లో చూడొచ్చు" అని ఆలియా సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

వసుంధర

? నాకు ఇరవై ఏళ్లు. నేను, మా మేనత్త కొడుకు ఏడాదిన్నరగా ప్రేమించుకుంటున్నాం. ఈ విషయం మా కుటుంబాలకూ తెలుసు. మొదట్లో పెళ్లికి ఒప్పుకొన్నారు. ఆ తరువాత కొన్ని కలహాల వల్ల అడ్డు చెబుతున్నారు. నాకు వేరొకరితో పెళ్లి చేయాలని చూస్తున్నారు. బావను తప్ప ఇంకెవరిని చేసుకోనని చెప్పినా వినడంలేదు. మా పెద్దవాళ్లను ఇద్దరం బతిమాలే ప్రయత్నం చేశాం. ఇతరుల ద్వారా చెప్పించాం. ఎవరు ఏమన్నా నేను, బావ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. ఎటూ తేల్చుకోలేకపోతున్నాం. – ఓ సోదరి

బావనే చేసుకోవాలనుకుంటున్నా!

డియర్ వసుంధర

డాక్టర్ పద్మజ సైకాలజిస్టు

మీరు రాసిన ఉత్తరం ప్రకారం మీరు, మీ బావ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని అర్థం అవుతోంది. పెద్దవాళ్లను ఒప్పించలేకపోతున్నామని మీరు బాధపడుతున్నారు. ఇరు కుటుంబాల మధ్య వచ్చిన కలహాలేంటో మీ ఉత్తరంలో స్పష్టంగా చెప్పలేదు. పెద్దలకు మీ విషయం గురించి ముందే తెలిసినా వారి మధ్య వచ్చిన పొరపొచ్చాలు ఇద్దరి అనుబంధానికి విఘాతం కలిగించడం తట్టుకోలేకపోతున్నారు. పెద్దవాళ్ల సమస్యలు ఏంటనేది పక్కన పెడితే ప్రస్తుతం మీరిద్దరూ వాళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. భవిష్యత్తులో మీ ఇద్దరూ ఎవరి కుటుంబాలకు వారు ప్రాధాన్యం ఇస్తూనే ఎదుటి వారి కుటుంబంలోని తప్పులను ఎత్తి చూపకుండా ఉంటారనే నమ్మకం మీకు ఉందా... ఇద్దరిలోనూ కష్టసుఖాలకు తోడుగా నిలబడగలం, ఎప్పుడూ కలిసి ఉండగలమనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్నాయా... మీ బంధం దృఢమైందేనా... కేవలం ఇంకొకరు కాదంటున్నారన్న బాధతోనో, పరస్పర సానుభూతితోనో మీ మధ్య గట్టి బంధం ఉందని భావిస్తున్నారా... కలిసి నిర్ణయించుకున్నాం అని గట్టిగా అనుకుంటున్నారు కదా... భవిష్యత్తులో ఇరువైపుల నుంచి రాబోయే పరిణామాలకు మీరు సంసిద్ధులై ఉన్నారా... ఇరుకుటుంబాల్లో వ్యతిరేకత తగ్గకపోతే ఒకరికొకరు అండగా నిలబడగలరా... ఒకరిలో మరొకరికి లోపాలు కనిపిస్తే దాన్ని భూతద్దంలో చూసుకుంటూ కష్టపెట్టుకోమనే నమ్మకం ఉందా... వీటన్నింటినీ ఇద్దరూ కూర్చొని చర్చించుకోండి. ఏ కారణంతోనైనా మీ వాళ్లు అలాంటి వారు, మీ వాళ్లు ఇలాంటి వారు అని అనుకునే అవకాశం ఉంటుంది కాబట్టి అన్నింటినీ ముందే మాట్లాడుకోండి. ఒకరిమీద ఒకరికి పరస్పర విశ్వాసం, విలువ కల్గితంగా ఉన్నాయనే గట్టి నమ్మకం వచ్చాక మరోసారి పెద్దవాళ్లతో మాట్లాడండి. అతి ప్రయత్నంగా మాత్రమే మీ నిర్ణయాన్ని అమలు చేయండి. అంతకన్నా ముందు చదువుపై దృష్టి పెట్టండి. ముందు జీవితంలో స్థిరపడేందుకు ఓ లక్ష్యం పెట్టుకోండి. ఆ తరువాతే పెళ్లి గురించి ఆలోచించండి. ఇంతలో పెద్దవాళ్ల ఆలోచనలోనూ మార్పు రావొచ్చు.

మీ ప్రశ్నలు ఇకపై vasupsych@eenadu.net కు పంపించగలరు.

లేచిన వెంటనే ఫోనెందుకు?

దినచర్య ఉత్సాహంగా, ప్రశాంతంగా ఉండాలంటే... నిద్రలేచిన వెంటనే ఉరుకులు, పరుగులతో జీవితాన్ని మొదలుపెట్టకండి. ఇలా చేసి చూడండి.



● రాత్రంతా శరీరం విశ్రాంతి తీసుకుంటుంది. లేచిన వెంటనే రోజును హడావుడిగా మొదలు పెట్టడం వల్ల వెన్ను, కండరాలపై ప్రభావం చూపుతుంది. సరిగ్గా లేచే సమయానికి కొన్ని నిమిషాల ముందే అలారం పెట్టుకొని మేల్కొనండి. కనీసం పదినిమిషాలు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి. కండరాలు పూర్తి స్థాయిలో చురుగ్గా మారిన తరువాత రోజు ప్రారంభించండి. అప్పుడే అన్ని భాగాలకు రక్త ప్రసరణ ఉంటుంది.

● గృహిణులు, ఉద్యోగినులు పనులన్నీ పూర్తయ్యే వరకు అల్పాహారం జోలికి వెళ్లరు. కొందరైతే ఆసలు తినడమే మానేస్తారు. ఇది సరికాదు. నిద్రపోయినప్పుడు జీవక్రియలు నెమ్మదిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయులు క్రమంగా తగ్గుతాయి. రోజు సరిగ్గా ప్రారంభం కావడానికి శరీరానికి శక్తి కావాలి. లేచిన 45 నిమిషాల్లోపే గుడ్డు, పండు, పాలు, తృణ ధాన్యాలు, పిడికెడు నట్స్ వంటివి తీసుకోవాలి. బాగా కడుపులోనే రెండు నుంచి మూడు గ్లాసుల నీళ్లు తాగడం మంచిది.

● కొందరు అలారం మోగుతున్నా ఓ పట్టాన లేవరు. ఆ ప్రభావం రోజంతా ఉంటుంది. మరికొందరు లేచిన వెంటనే మెయిళ్లు, ఫోను చూస్తారు. ఇలా సమయాన్ని వృథా చేసుకునే బదులు ఓ అరగంట మానసిక ప్రశాంతతకు కేటాయించుకోండి. నడవడమో, యోగా, శ్వాస వ్యాయామాలో సాధన చేయాలి. వీలైతే పుస్తకాలు చదవండి. ఉదయం ఆనందంగా ప్రారంభిస్తే రోజూ మొత్తం ప్రశాంతంగా గడిచిపోతుంది.

అందానికి పాలమాస్క్

పాలు ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయనేది అందరికీ తెలిసిందే. వాటిని అప్పుడప్పుడూ చర్మసంరక్షణకూ ఉపయోగించి చూడండి. మెరిసే మేనిఛాయ మీ సొంతం అవుతుంది.

● చాలామంది మహిళలు ఎండలోకి వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోరు. ఎండ పడిన చోట చర్మం కమిలిపోయి నల్లగా, ఎర్రగా మారుతుంది. ఈ సమస్యకు పాల మాస్క్‌ని వేసి చూడండి. శుభ్రమైన తెల్లటి, పల్చటి కాటన్ వస్త్రాన్ని పాలల్లో ముంచండి. ఆ వస్త్రాన్ని ముఖంపై పరిచి, అయిదు నిమిషాలు అదిమిపెట్టాలి. చర్మం శుభ్రపడటమే కాదు, నలుపు సమస్యా కొంతవరకూ అదుపులోకి వస్తుంది.

● బొప్పాయి ముక్కలు, పాలు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి పూతలా వేసుకోవాలి. ఇరవై నిమిషాల తరువాత చల్లటి నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై పేరుకున్న నలుపు తొలగిపోవడమే కాకుండా చర్మం కాంతిమంతంగా మారుతుంది.

● పాలతో ముఖానికి వేసుకున్న అలంకరణనూ తొలగించొచ్చు. పాలలో దూది ఉండను ముంచి ముఖాన్ని శుభ్రంగా తుడవాలి. అలంకరణతోపాటు, చర్మంలోని మలినాలూ పోతాయి.

● రెండు మూడు చెంచాల పాలలో కాసిని దానిమ్మగింజలు వేసి మెత్తగా చేయాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు రాసి... నాలుగైదు నిమిషాలు మర్దన చేయాలి. కాసేపాగి గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. పెదాల నలుపుదనం తగ్గిపోయి సహజ ఎరుపు రంగులోకి వస్తాయి. పొడిబారకుండానూ ఉంటాయి.

మాటలతో ....ఆటాడిస్తాం

క్రికెట్ తెలుసుకున్నా...

పరిస్థితికి తగ్గట్టు సర్దుకుపోవడం, కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి...చేసే పనిలో వంద శాతం కష్టపడాలనుకునే తత్వం నన్ను ఈ స్థాయికి చేర్చాయి. అనుకోకుండా వినోద రంగంలోకి వచ్చినా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోగలుగుతున్నా. వార్తాప్రయోక్తగా, యాంకర్‌గా వేలాది కార్యక్రమాలు చేశా. తాజాగా క్రికెట్ ప్రపంచకప్ పోటీలకు వ్యాఖ్యాతగా క్రీడాభిమానులందరినీ అలరించడం ఓ మంచి అవకాశంగా భావిస్తున్నా. మాది సికింద్రాబాద్. ఇక్కడి సెయింట్ ఆన్స్ గాల్స్ హైస్కూల్, కస్తూర్బాగాంధీ కాలేజీలో డిగ్రీ పూర్తిచేశా. మిస్ కస్తూర్బాగా ఎంపికైనప్పుడు మొదటిసారి ఫ్యాషన్‌పై అవగాహన కలిగింది. నేను ముందునుంచీ చదువుతోపాటు ఆట పాటల్లోనూ చురుగ్గా ఉండేదాన్ని. డిగ్రీ రెండో ఏడాదిలో ఉన్నప్పుడు అన్నా హజారే లోక్‌పాల్ బిల్లుకోసం ఉద్యమించారు. దానికి సంబంధించిన ఓ చర్చావేదికలో నేను మా కాలేజీ తరపున పాల్గొన్నా. అక్కడ ఆనర్గళంగా మాట్లాడుతున్న నన్ను చూసి ఓ టీవీఛానెల్ వార్తలు చదవమంటూ అవకాశం ఇచ్చింది. కొన్ని రోజులు గమనించాక చదువుతానని చెప్పా. మూడు నెలల తరువాత వార్తలు చదివేందుకు ఒప్పుకొన్నా. చదువు పూర్తయ్యాక ఒక ఏడాది విరామం తీసుకున్నా. మోడలింగ్ అవకాశాలూ వచ్చాయి. ఆ రంగంలోని ఇబ్బందుల్ని అర్థం చేసుకుని కొన్నాళ్లకే దూరమయ్యా. మళ్లీ టీవీ అవకాశాలు రావడంతో ఈటీవీ, మాటీవీ, జెమినీటీవీ, టీవీ9 వంటి అన్ని ఛానెళ్లలోనూ ఎన్నో ప్రముఖ కార్యక్రమాలు నిర్వహించా.

ప్రో కబడ్డీతో అవకాశం...

అప్పటికి మాటీవీలో చాయ్‌బిస్కెట్ ప్రోగ్రాం చేస్తున్నా. మొదటిసారి స్టార్‌స్పోర్ట్స్ తెలుగులో కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రెజెంటేటర్లకోసం ఆడిషన్ నిర్వహించింది. నన్ను సంప్రదించడంతో వాయిస్ పంపించా. వడపోతల అనంతరం ఎంపిక చేశారు. 2017లో మొదటిసారి ప్రో కబడ్డీకి తెలుగులో మొదటి ప్రెజెంటేటర్‌గా పనిచేసే అవకాశం లభించింది. తరువాత ఐపీఎల్ -5, 6 సిరీస్‌లకూ... మొన్నామధ్య జరిగిన ఇండియా-న్యూజిలాండ్, ఇండియా- ఆస్ట్రేలియా సిరీస్‌లకూ పనిచేశా. నేను చిన్నప్పుడు స్కూల్లో కబడ్డీ ఆడేదాన్ని. ఆ నియమాలు, ఆటతీరుపై అవగాహన ఉంది. క్రికెట్ గురించి తెలియకపోవడంతో మాట్లాడాలంటే భయం వేసింది. వివిధ దేశాలకు చెందిన ఆటగాళ్లు... వారి పేర్లు, చరిత్ర ఏదీ తప్పు చెప్పకూడదు. మన దేశంలో క్రికెట్‌కి ఆదరణ ఎక్కువనీ తెలుసు. ఇవన్నీ ఆలోచించాక ఈ ఆటపై మాట్లాడటం సవాలేనని అర్థమైంది. చివరకు క్రీడాకారుల చరిత్ర, వారి ట్రాక్‌రికార్డు, వీల్డ్ పొజిషన్లు, గెలుపు ఓటములు ఎలా ఉండబోతున్నాయి...వంటివన్నీ అర్థంచేసుకున్నా. బ్యాట్-బాల్‌తో పిచ్ మీద ఆడకపోయినా నియమాలు, క్రీడాకారుల మెరుపులు, మరకలు.. అన్నీ తెలుసుకున్నా. ఇప్పుడు వంటల కార్యక్రమం నిర్వహించినంత సులువుగా ప్రీ, పోస్ట్ మ్యాచ్‌లను చేయగలుగుతున్నా. ఐపీఎల్ ఆక్షన్ షోను లైవ్‌లో దాదాపు అరుగంటలపాటు నిర్వహించడం ఓ మధుర జ్ఞాపకమే. ఇప్పుడు నాకు సామాజిక మాధ్యమాల్లో లక్షల్లో ఫాలోవర్లు మొదలయ్యారు.

అమ్మ ప్రోత్సాహంతో...

అమ్మ మమత టీచరైనా... ఆటలంటే ఇష్టం. అప్పట్లో ఆడపిల్లకు అంక్షలు లేకపోతే ఓ మంచి క్రీడాకారిణిగా రాణించేదేమో! నేను ఏ రంగంలోకి అడుగుపెడతా అన్నా...స్వేచ్ఛ, ధైర్యం ఇచ్చి ప్రోత్సహించేది. మా పూర్వీకుల స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా. అరవైఏళ్ల క్రితమే హైదరాబాద్‌కి వచ్చి స్థిరపడ్డాం. నాన్న సత్తిరెడ్డి వ్యవసాయం చేస్తారు. సేవా కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే కుటుంబం మాది. అవన్నీ చూస్తూ పెరిగిన నేనూ నా సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నా. ఇప్పటివరకూ పదిమంది పిల్లల చదువుల బాధ్యత తీసుకున్నా. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నా. స్వేచ్ఛ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో సంస్థను ప్రారంభించా.

గూగుల్‌లో ఉద్యోగం మానేశా...

ఢిల్లీ నుంచి గల్లీ వరకూ క్రికెట్ అంటే ప్రాణం ఇచ్చేవారందెరో. నేనూ అంతే. చిన్నప్పటి నుంచీ క్రికెట్ చూస్తూ పెరిగా. ఆ గెలుపోటముల్ని నావిగా భావించేదాన్ని. అంతటి ఇష్టమున్న రంగంలో పనిచేసే అవకాశం వస్తే ఆగుతానా! తెలుగు క్రికెట్ ప్రెజెంటేటర్‌గా నాదైన శైలిలో దూసుకుపోవడానికి ప్రయత్నిస్తా కదా! అదే చేస్తున్నా. నేను మాటీవీలో రీస్టార్ట్ పేరుతో షో చేస్తున్నప్పుడు ఆడిషన్స్‌కి రమ్మంటూ పిలుపొచ్చింది. మ్యాచ్‌ని ఎలా టేకాఫ్ చేయాలి...ఎలా పూర్తిచేయాలి... వంటివన్నీ రికార్డు చేసి పంపించా. మొత్తం అరవైమందిలో ఇద్దరు ముగ్గురుని ఎంపికచేసి నన్ను ముంబయికి ఆడిషన్‌కి పిలిచి ఎంపికచేశారు. ప్రోకబడ్డీ, ఐపీఎల్, ఇండియా- ఆస్ట్రేలియా సిరీస్ పూర్తి చేశా. ఐపీఎల్‌లో మొదటి రోజు పనిచేయడం నాకో కొత్త అనుభూతి. సన్‌రైజర్స్ మ్యాచ్ జరుగుతోన్న సమయంలో స్టేడియం నుంచే లైవ్ ఇచ్చాం. వీవీఎస్ లక్ష్మణ్, హర్షాభోగ్లే వంటివారితో చేసిన ఇంటర్వ్యూ బలే సంతృప్తినిచ్చింది. ఇప్పుడు వరల్డ్‌కప్‌లో ఫాలో ద బ్లూస్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా. ప్రీమ్యాచ్, పోస్ట్‌మ్యాచ్, ఎనాలసిస్... అన్నీ చెబుతాం.

ఆటలపై చిన్నప్పటి నుంచీ ఆసక్తి

మాది ముదిగొండ మండలం గోకినేపల్లి. నాన్న హరనాథబాబు రైతు. అమ్మ వాణి గృహిణి. తమ్ముడి ఇంజినీరింగ్ అయిపోయింది. చిన్నప్పటి నుంచీ నాకు క్రీడల్లో ప్రవేశం ఉంది. రెండేళ్లకే జిమ్నాస్టిక్స్ నేర్చుకోవడం మొదలుపెట్టా. నేషనల్ ఛాంపియన్‌ని. కంప్యూటర్‌సైన్స్‌లో ఇంజినీరింగ్ పూర్తిచేశా. ఈతలోనూ రాష్ట్రస్థాయి పతకాలు అందుకున్నా. నాకు ఆసక్తి లేకపోయినా అమ్మకోసమే గూగుల్‌లో ఉద్యోగం చేశా. అరునెలల తరువాత రాజీనామా చేశా. అమ్మకు క్రికెట్ అంటే పిచ్చి. ఇండియా-ఆస్ట్రేలియా మ్యాచ్ వచ్చిందంటే చాలు టీవీకి అతుక్కుపోతుంది. అలాంటి క్రికెట్‌కి నేను ప్రెజెంటేటర్‌గా మారడం నాకెంతో ఆనందంగా ఉంది. జిమ్నాస్టిక్స్‌లో మన దేశం తరపున ప్రాతినిధ్యం వహించాలనేది కల. గాయాలు, చదువు వంటివాటివల్ల అది సాధ్యం కాలేదు. ఇప్పుడు మన దేశం తరపున ఆడుతున్న క్రీడాకారుల గురించి అప్‌డేట్‌లు ఇవ్వడం గర్వంగా అనిపిస్తోంది.

బంగారం-వెండి

26న ముగింపు-క్రితం

హైదరాబాద్	ముగింపు	క్రితం
బంగారం (24క్యా)	35,270	35,770
ఆర్నమెంట్	32,890	33,350
వెండి (కిలో)	38,750	39,200
విజయవాడ		
బంగారం (24క్యా)	35,180	35,710
ఆర్నమెంట్	32,600	33,100
వెండి (కిలో)	38,900	39,400
ప్రొద్దుటూరు		
బంగారం (24క్యా)	34,000	34,200
ఆర్నమెంట్	31,480	31,580
వెండి (కిలో)	38,800	39,000
రాజమహేంద్రవరం		
బంగారం (24క్యా)	35,140	35,680
ఆర్నమెంట్	32,470	32,030
వెండి (కిలో)	38,800	39,200
విశాఖపట్నం		
బంగారం (24క్యా)	34,980	35,460
ఆర్నమెంట్	32,530	32,980
వెండి (కిలో)	39,500	39,500
తమిళనాడు		
బంగారం ఆర్నమెంట్ (గ్రా)	3,247	3,303
వెండి (గ్రా)	40.80	41.30

(రూ. లలో)

నజరానా

తెలుపు రంగు దుస్తుల్ని నానబెడుతున్నారా... ఆ నీటిలో పావుకప్పు నిమ్మరసం కలపండి. దుస్తులపై పడిన మరకలు పోయి... తెల్లగా వస్తాయి.

email: vasumdhara@eenadu.net

ఇంటివైద్యం

గోరుచుట్టుకు మునగాకు

వర్షాకాలంలో ఎక్కువగా బాధించే సమస్యల్లో గోరుచుట్టు ఒకటి. కాసేపు సేపు నీళ్లలో పనిచేసినా గోరు దగ్గర వాచి నొప్పి మొదలవుతుంది. ఈ సమస్యను నివారించాలంటే కొన్ని చిట్కాలు ఉన్నాయి.

గోరు కింది భాగంలో ఇన్‌ఫెక్షన్ రావడాన్ని గోరుచుట్టు అంటారు. ఈ సమస్య ఒక్కొక్కసారి త్వరగా తగ్గుముఖం పడుతుంది. కొన్ని సందర్భాల్లో దీర్ఘకాలం బాధిస్తుంది. బ్యాక్టీరియా లేదా పంగస్ కారణంగా వచ్చే ఈ సమస్య నీళ్లలో పనిచేసేవారికి తరచూ వస్తుంది. వేళ్ల చివర అయ్యే గాయాల వల్లా గోరుచుట్టు రావొచ్చు. మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునేటప్పుడు గోరుచుట్టూ రక్షణగా ఉండే పొర పోయినా ఈ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది.

మీ ప్రశ్నలు ఇకపై vasuayur@eenadu.net కు పంపించగలరు.

నూనెతో...

రోజులో అధికభాగం నీటిలో పనిచేసేవారికి, సబ్బులు, బట్టల సోడా ఎక్కువగా వినియోగించేవారికి గోరుచుట్టూ ఉండే రక్షణ పొర దెబ్బతింటుంది. అందులోంచి బ్యాక్టీరియా లేదా పంగస్ గోరు వెనుక ఉండే సున్నిత భాగంలోకి ప్రవేశించి ఇన్‌ఫెక్షన్‌ని కలిగిస్తాయి. నీటిలో పని పూర్తవగానే చేతుల్ని పొడి వస్త్రంతో తుడుచుకోవాలి. ఆ తరువాత కొబ్బరి లేదా నువ్వుల నూనె రాసి మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ నూనెలు గోళ్లచుట్టూ ఉండే పొరల్ని రక్షిస్తాయి.

లక్షణాలు

నొప్పి, పోటు, వాపు, గోరు చుట్టూ ఉండే భాగం ఎర్రబడటం, చీము వంటివి ఈ సమస్య లక్షణాలు.

ఏం చేయాలి

ఎక్కువ మంది నిమ్మకాయకు రంధ్రం చేసి గోరుచుట్టు వచ్చిన వేలుకి తగిలించుకుంటారు. ఈ చిట్కా సమస్య మొదటి దశలో ఉన్నప్పుడే ఉపశమనం కలిగిస్తుంది తప్ప అన్నిసార్లు కాదు.

- మునగాకు ముద్దగా నూరి ఆముదంలో వేయించాలి. దీన్ని వేడిగా ఉన్నప్పుడే గోరు చుట్టు ఉన్న భాగంపై వేసి కట్టుకట్టాలి. ఇలా రెండు పూటలా చేస్తుంటే కోత కోసి చీము తీయాల్సిన అవసరం లేకుండా గోరుచుట్టు తగ్గిపోతుంది. చిన్నగా చికిత్స చేసి చీము తీసినా గోరుచుట్టు ఇన్‌ఫెక్షన్ తిరిగి బాధిస్తూనే ఉంటుంది. మునగాకు కట్టుతో ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.
- వెల్లుల్లి, మిరియాలు కలిపి మెత్తగా నూరి లేపనం వేసినా తగ్గుతుంది. పసుపు, కరక్కాయ, వేపాకును కలిపి మెత్తగా నూరి గోరుచుట్టుపై వేసుకున్నా ఉపశమనం ఉంటుంది.
- ఈ సమస్య ఎక్కువకాలం బాధిస్తోంటే మందులు వాడవలసి ఉంటుంది. కాంచనార గుగ్గులు మూడు పూటలు ఒక్కొక్కటి చొప్పున, ఖదిరారిష్టం లేదా మహా మంజిష్ఠాది కషాయం మూడు చెంచాల మందుకి మూడు చెంచాల నీటిని కలిపి మాత్రలకు అనుపానంగా వాడాలి.
- గోరుచుట్టు రాకుండా ఉండటానికి ముందస్తు జాగ్రత్త అత్యవసరం. కొందరికి గోళ్లు కొరుక్కునే అలవాటు ఉంటుంది. లేదంటే కత్తిరించే సమయంలో అజాగ్రత్తగా ఉన్నా గోరు లోపలివరకు గాయం అవుతుంది. గోరుకి రక్షణగా ఉండే క్యూటికల్ పొర దెబ్బ తింటుంది. ఇది గోరుచుట్టుకి దారితీయొచ్చు.

డాక్టర్ గాయత్రీదేవి ఆరోగ్యవేదం

చదువు
నైపుణ్య
10
ఈనాడు
కరీంనగర్
గురువారం జూన్ 27, 2019
■ e-mail: edc@eenadu.in



విజయంలోనూ.. విరోధంలోనూ మన మాటలు.. హావభావాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అవి ఎంత బాగుంటే అంతగా మన సామాజిక సంబంధాలు మెరుగ్గా ఉంటాయి. వీటినే శాస్త్రీయంగా వెర్బల్, నాన్‌వెర్బల్ నైపుణ్యాలు అంటారు. విద్యార్థులుగా ఎదగాలన్నా, ఉద్యోగాలు సాధించుకోవాలన్నా.. సమాజంలో సక్సెస్‌ఫుల్‌గా నిలవాలన్నా.. ఇవి ఎంతో ముఖ్యం. వీటిలో కొన్ని సహజంగా అలవడితే.. మరికొన్నింటిని ప్రత్యేకంగా నేర్చుకోవాల్సి ఉంటుంది. నలుగురితో కలవడం.. నవ్వుతూ మాట్లాడటం అందరూ అనుసరించాల్సిన జీవన సూత్రం. అందుకే నోటి మాటలను, శారీరక సైగలనూ సమర్థంగా, సక్రమంగా వినియోగించుకునే సామాజిక మంత్రాలైన సోషల్ స్కిల్స్‌ను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలి.

మాటే మంత్రం!

కళాశాలైనా.. ఆఫీసైనా.. ఇంట్లో మాటలైనా.. ఇంటర్వ్యూ అయినా నలుగురితో మాట్లాడటం, కలిసి పనిచేయడం తప్పనిసరి. అది సాఫీగా సాగడం అనేది మన మాటతీరు, ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. అవే తోటి వారితో మన సంబంధ బాంధవ్యాలను ప్రభావితం చేస్తాయి. అలాంటి విలువైన స్నేహాలు పొందాలన్నా.. అవసరమైన సమయంలో అందరి సహాయ సహకారాలు అందాలన్నా.. కొన్ని సోషల్ స్కిల్స్ (సామాజిక నైపుణ్యాలు) ఉండాలి. మంచి మానవ సంబంధాలకు, కెరియర్‌లో విజయానికి ఇవి ఎంతో అవసరం. వయసుతో నిమిత్తం లేకుండా అందరూ అలవర్చుకోవాలి. విద్యార్థి దశ నుంచి సాధన చేయడం మరీ మంచిది. సోషల్ స్కిల్స్ ప్రధానంగా రెండు రకాలు. ఒకటి వెర్బల్ (మాట్లాడే), రెండోది నాన్ వెర్బల్ (శరీరభాష, చర్యలు) నైపుణ్యాలు.

మెప్పించేది మాటే!

సుధీర్ కొత్తగా కళాశాలలో చేరాడు. లెక్చరర్ పరిచయం చేసేటపుడు క్లాసులో అతనే టాప్ ర్యాంకర్ అని చెప్పారు. టాపర్ అనేసరికి అందరూ అతడితో స్నేహం చేయడానికి ఆసక్తి చూపారు. అయితే రోజుల వ్యవధిలోనే అందరూ అతడిని దూరం పెట్టడం మొదలు పెట్టారు. కారణం- సుధీర్ మాటెప్పుడూ అధికారం చెలాయిస్తున్నట్లుగా ఉంటుంది. చుట్టూ పరిస్థితులను పట్టించుకోకుండా తన మాటే నెగ్గించుకోవడానికి ఎంతసేపైనా వాదిస్తుండేవాడు. తాను సాధించిన ర్యాంకులు, అవార్డుల గురించే ఎప్పుడూ మాట్లాడేవాడు. తనకు నచ్చినవి చెప్పినా, తన మాటను కాదన్నా కోపాన్ని ప్రదర్శించేవాడు.

సుధీర్‌కి ఉద్యోగాన్ని సంపాదించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలన్నీ ఉన్నాయి. అయితే సాంఘిక నైపుణ్యాలే కొరవడ్డాయి. అతడి పరిస్థితి నుంచి ఏం నేర్చుకోవచ్చు?

★ మాట్లాడేటపుడు గొంతు ఏ స్థాయిలో ఉందో చూసుకోవాలి. మరీ నెమ్మదిగానో, మరీ పెద్దగానో మాట్లాడకూడదు. ★ ఎదుటివారికి మీరేం చెబుతున్నారో అర్థమయ్యే స్థాయిలో మాట్లాడాలి. అయితే మాటల్లో ఆత్మవిశ్వాసం కనిపించాలి కానీ, వాదన చేస్తున్నట్లు అనిపించకూడదు. ★ సంభాషించేటపుడు చుట్టూ ఉన్న వాతావరణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. మీరు మాట్లాడేది పక్కవారికి ఇబ్బంది కలిగించేలాగానో, వారిపై ప్రభావం పడేలాగానో ఉండకూడదు.

ఎలా మెరుగుపరచుకోవాలి?

కొత్తవారితో మాట్లాడుతుండటం ద్వారా ఈ నైపుణ్యాలు మెరుగుపరుచుకోవచ్చు. అయితే సంభాషణను కొనసాగించాలంటే కొన్ని అంశాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. తెలియని వ్యక్తులతో మొదటిసారి మాట కలిపేటప్పుడు సాధారణ విషయాలు, ప్రస్తుత పరిస్థితికి తగినవాటి గురించి ప్రస్తావించాలి. పూర్తిగా మీ వ్యక్తిగత విషయాలో, మీ గొప్పలు చెప్పుకునేలానో మాట్లాడకూడదు. ఉదాహరణకు- కళాశాల తోటి విద్యార్థులైతే..'ఈ రోజు సర్ పాఠం బాగా చెప్పారు కదా!', 'మీ మొబైల్ చాలా బాగుంది. ధర ఎంత ఉంటుంది?' ఇలా ప్రారంభించొచ్చు. అలాగే అవతలి వ్యక్తి దగ్గర నచ్చినవి- వస్తువులు కానీ, దుస్తులు, ప్రవర్తన కానీ ఉంటే అభినందించొచ్చు.

ఆపై సంభాషణ కొనసాగించడానికి సాధారణ అంశాల తరువాత వ్యక్తిగత విషయాల గురించి ప్రశ్నించవచ్చు. కుటుంబం, ఉద్యోగం, వ్యాపకాల గురించి అడగడం ద్వారా సంభాషణను పొడిగించడమే కాకుండా, అర్థవంతంగానూ మలచుకోవచ్చు. అయితే అడిగే విధానం మర్యాదగా ఉండాలి. అలాగే సంభాషణ ఇరువైపులా ఉండాలి. అవతలివారు ఏదైనా చెబుతున్నపుడు కేవలం వినడానికే పరిమితం కాకూడదు. ఎలా?, ఎప్పుడు, ఎందుకలా? అంటూ కొనసాగింపు ప్రశ్నలు వేయాలి. ఆ ప్రశ్నలు ఎదుటివారికి ఇంకా చెప్పాలి అనిపించాలి.

ఈ అంశాలు వద్దు: ఒక తెలియనివారితో మాట్లాడేటపుడు కొన్ని అంశాల జోలికి వెళ్లకుండా ఉండటం మంచిది. ముఖ్యంగా బాధ/ కోపం కలిగించే అవకాశమున్న విషయాల ప్రస్తావన తేకపోవడం మేలు. మతం, రాజకీయాలు, కుల ప్రస్తావన మొదలైనవి వీటి కిందకే వస్తాయి. ఇలాంటి వాటి ప్రస్తావన అప్పటిదాకా ఉన్న సానుకూల వాతావరణాన్ని మార్చే ప్రమాదముంది.

బాడీ లాంగ్వేజ్‌తో భద్రం

అమధ్య ఇంగ్లండ్‌తో భారత్ వన్డే సిరీస్‌లో ఆ దేశ క్రికెటర్ రూట్ సెంచరీ చేసిన తర్వాత బ్యాట్ కిందకి వేసికొట్టి సైగలు చేశాడు. గుర్తుందా? అతడి చర్య మనవారికే కాకుండా ఆ దేశస్థులు కొందరికీ కోపం తెప్పించింది. మాటల్లో చెప్పేదానికంటే మన చర్యలు, బాడీలాంగ్వేజ్ ఎదుటివారికి ఎక్కువ శక్తిమంతంగా సమాచారాన్ని చేరవేస్తాయని ఈ ఉదాహరణ వల్ల తెలుస్తుంది. బాడీ లాంగ్వేజ్, చర్యలు కూడా సోషల్ స్కిల్స్‌లో భాగమే. పైగా విద్యార్థులూ, ఉద్యోగార్థులుకూ ఇవి తప్పనిసరి. ఈ నైపుణ్యాలు వ్యక్తుల ఆత్మవిశ్వాసం, ప్రవర్తన వంటి అంశాలను అంచనా వేయడానికి పనికి వస్తాయి.

ఎలా ఉండాలి?

మన ఐ కాంటాక్ట్, ముఖ కవళికలు, చర్యలు ఏ సంకేతాలను ఇచ్చే అవకాశముందో గమనించుకుంటూ ఉండాలి. ఉదాహరణకు- ఐ కాంటాక్ట్ ఇవ్వకపోవడం, అందరికీ దూరంగా ఉండటం వంటి చర్యలు మాట్లాడటం ఇష్టం లేదన్న సంకేతాన్నిస్తాయి. కాబట్టి, ఎవరితోనైనా మాట్లాడేటపుడు ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించేలా ఉండాలి.

❖ చేతులు కట్టుకోకూడదు, నిటారుగా నిలబడాలి. ఈ చర్యలు ఎదుటివారికి మంచి అభిప్రాయాన్ని ఏర్పరుస్తాయి. ❖ నిజమైన చిరునవ్వు పెదాలపై ఉండేలా చూసుకోవాలి. ఎదుటివారితో మాట్లాడటానికి మనం సుముఖంగా ఉన్నామనే విషయాన్ని అది బోధపరుస్తుంది. సంభాషణ ఆద్యంతం అది కొనసాగేలా చూసుకోవాలి. ❖ బయటికి వెళ్లేటపుడు మనపై మనం కొంత శ్రద్ధ పెట్టుకోవాలి. దుస్తులు, చెప్పులు వంటి వాటిని చూసుకోవాలి. ఆహార్యం కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

తీర్చిదిద్దుకోండి.. ఇలా!

నలుగురి మధ్య ఉన్నప్పుడు ఇతరుల ప్రవర్తన ఎలా ఉందో గమనిస్తుండాలి. వారిలో ఎవరినైనా ప్రవర్తన నచ్చితే దానికి కారణాలను గమనించాలి. అంటే.. మాట్లాడేటప్పుడు వారి బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంది? ముఖ కవళికలు, ఐ కాంటాక్ట్ ఎలా ఇస్తున్నారు? వంటి అంశాలను పరిశీలించాలి. మనల్ని మెరుగుపరచుకోవడంలో అవసరమైతే వాటిని అనుకరించవచ్చు. ఇక్కడ రెండు విధాలుగా పరిశీలన ఉండాలి. ఇద్దరు తెలిసిన వ్యక్తుల మధ్య, తెలియని వ్యక్తుల మధ్య ఎలాంటి తేడాలున్నాయో గమనించాలి.

నేర్చుకున్నది ఉపయోగించాలి

నైపుణ్యాలను తెలుసుకోవడం, సాధన చేయడం ఒక ఎత్తయితే.. వాటిని ఉపయోగించడం మరో ఎత్తు. నేర్చుకోవడం వుస్తకాన్ని చదవడంలాంటిదైతే, ఉపయోగించడం ప్రాక్టికల్స్ లాంటిది. ఒకరకంగా మనల్ని మనం పరీక్షించుకోవడం అన్నమాట.

చొరవ చూపాలి: బ్యాంకులు, మార్కెట్లు మొదలైన చోట్ల ఇద్దరు నుంచి ముగ్గురు బిజీగా లేనివారిని ఎంచుకుని మాట కలపాలి. పరిస్థితికి అనుగుణంగా మాట్లాడాలి. ముందుగా మాట్లాడే ప్రయత్నం చేయాలి.

బిడియ పడొద్దు: అత్యవసర సమయంలో ఏదైనా అడగటానికి ఎలాగైతే వెనుకాడమో ఇక్కడా అదే సూత్రాన్ని అనుసరించాలి. కొత్త వారితో ఏదైనా సందేహం లేదా ప్రశ్నలతో మాట కలపాలి. ఇది మనలోని బిడియాన్ని దూరం చేస్తుంది.

చెప్పేది వినాలి: వ్యక్తుల మనస్తత్వాలను బట్టి వారిచ్చే సమాధానంలోనూ మార్పు ఉంటుంది. కొందరు ఒక్కముక్కలో సంభాషణను ముగిస్తే, మరికొందరు వివరంగా చెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. ఏదైనా ముందు చెప్పేది వినాలి. ఉపయోగపడేదైతే వినియోగించుకోవాలి. మరీ ఎక్కువ సమయం తీసుకునే సంభాషణను అయితే దాన్ని ఎలా ముగించాలనే దానిపై అవగాహన వస్తుంది.

ఎక్కువమందితో మాట్లాడాలి: సోషల్ ఒక రిద్దరితో మాట్లాడి సంభాషణ సజావుగా అనిపించగానే ఈ నైపుణ్యాలు వచ్చేశాయని అనుకోకూడదు. మన మొదటి ప్రయత్నంలో సరైన వ్యక్తి ఎదురయ్యారని అర్థం. ఒక్కోసారి ఇందుకు విరుద్ధంగా జరిగినా బాధపడాల్సిన అవసరం లేదు. అలాగే మనలో సోషల్ స్కిల్స్ లేవనీ కాదు. ఇది కూడా పాఠమే! మరోసారి ఎలా ప్రవర్తించాలో తెలుస్తుంది.

ఐ కాంటాక్ట్: ఎదురుగా ఉన్న వ్యక్తి కళ్లలోకి చూస్తూ మాట్లాడటం మన ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుంది. అలాగని మాట్లాడుతున్నంతసేపూ కళ్లలో కళ్లు పెట్టి అదేపనిగా చూడమని కాదు. ఎక్కువశాతం అంటే.. మాట్లాడుతున్న ప్రతిసారి కనీసం 3-5 సెకన్లపాటు కొనసాగిస్తే చాలు. సాధ్యమైనంత సహజంగా ఉండేలా చూసుకోవాలి.

సాధన ఎక్కడ? ఎలా?

ఈ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి సరైన ప్రదేశం- ఇల్లే. బాగా అలవాటైన ప్రదేశం కాబట్టి, భయం, కంగారు వంటివి ఉండవు. పైగా ఎలాంటి ఒత్తిడీ ఉండదు. అలాగే కుటుంబ సభ్యులతో సంభాషణను వీడియో తీసుకుని చూసుకుంటుండాలి. దాని ఆధారంగా మన బాడీ లాంగ్వేజ్‌ను ఎలా మెరుగుపరచుకోవచ్చో చూసుకోవాలి. అద్దం ముందు నిలబడి కూడా మాట్లాడి చూసుకోవచ్చు. ఇంకా అవసరమనుకుంటే కుటుంబంలో మన దగ్గరి వ్యక్తులు, స్నేహితుల సలహాలు అడగొచ్చు.

ముగింపూ ముఖ్యమే

సంభాషణను ఎంత మర్యాదగా ప్రారంభించారో, ముగింపూ అలాగే ఉండాలి. ఎదుటివారు మాట్లాడుతున్నపుడు మధ్యలో తుంచేసి వెళ్లిపోవడం వంటివి చేయవద్దు. నిజంగా మధ్యలో వెళ్లాల్సిన పరిస్థితే ఉంటే, మర్యాదగా ఆ విషయాన్ని తెలియజేయాలి. మనం చెప్పే విధానం అవతలి వాళ్లను బాధ పెట్టకూడదు. అలాగే వాళ్లు చెప్పిన విషయాలను మనం ఆసక్తిగా విన్నామనే అభిప్రాయాన్ని కలిగించగలగాలి. 'నాకు ఆలస్యమవుతోంది. నేనిక వెళ్లనా! మళ్లీ మనం తప్పకుండా కలుస్తామనుకుంటున్నాను', 'మీతో మాట్లాడుతుంటే సమయమే తెలియలేదు. ఇక నేను వెళ్లకపోతే బస్ మిస్ అవుతాను. మరి ఉండనా!' లాంటి మాటలు ఇక్కడ ఉపయోగపడతాయి.

లంచం ఇస్తే.. Back handler

ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలంటే Phrasal verbs **తెలుసుకుంటూ ఉండాలి. ఈ వారం రెండు వ్యక్తీకరణలను పరిచయం చేస్తూ, వాటిని సంభాషణల్లో ఎలా ఉపయోగించ వచ్చో ఉదాహరణలతో ఇస్తున్నాం. వీటిని సంభాషణల్లో ప్రయోగించడానికి ప్రయత్నించండి.**

ఎం. సురేశన్

Sekhar: Hi, friend, how are you getting on? Long time since we met (హాయ్ మిత్రమా, ఎలా ఉన్నావు? కలుసుకుని చాలా రోజులైంది).

Jayaram: That is true. I have been busy all these days with something or the other (అది నిజమే. నేను ఈమధ్య ఏదో ఒకదానితో తీరిక లేకుండా ఉన్నాను).

Sekhar: You know Suryarao, I think. He gave the official a back handler so that he may succeed in getting him a job. But the official was uncorrupt and he did not accept the bribe (సూర్యారావు నీకు తెలుసనుకుంటా. అతను ఒక ఆఫీసర్‌కు డొంగతనంగా డబ్బు చెల్లించి ఉద్యోగం పొందాలనుకున్నాడు. కానీ, ఆ ఆఫీసర్ చాలా నిజాయతీపరుడు. సూర్యారావు ఇచ్చిన లంచాన్ని అతను స్వీకరించలేదు).

Jayaram: I know what he has done. He set up a booby trap for the official so that he may lose his life (నాకు తెలుసు వాడేం చేశాడో. అతను ఆ ఆఫీసర్‌కు ఒక పేలుడు పదార్థాన్ని పెట్టి చంపాలని చూశాడు).

Sekhar: Suryarao is a real villain. He will go to any extent to get the job and be in it (సూర్యారావు నిజమైన దుర్మార్గుడు. అతను ఎంతకైనా తెగిస్తాడు, ఆ ఉద్యోగాన్ని పొందేందుకు).

Jayaram: That is the trouble with Suryarao. He always thinks of himself and never allows anyone to deprive him of his chances (అదే సూర్యారావుతో వచ్చిన చిక్కు. అతనెప్పుడూ తన గురించే ఆలోచిస్తాడు, ఇతరులు తన అవకాశాన్ని దక్కించుకోకుండా చూస్తాడు).

Sekhar: He is very selfish (అతను చాలా స్వార్థపరుడు).

Jayaram: He always scotches the plan and never allows anyone to come near him. He is very selfish and does not bother about the others (అతనెప్పుడూ తన పథకాన్ని ఎవరూ పాడు చేయకుండా చూసుకుంటాడు. చాలా స్వార్థపరుడు. ఇతరుల గురించి ఆలోచించడు).

Sekhar: Yes, of course (అవును, నిజమే).

PHRASAL VERBS

Look at the following words from the conversation:

1. He gave the official a back handler so that he may get the job.

Back handler = Illegal payment / to corrupt someone (లంచం ఇవ్వడం/ ఇతరులకు ఆశ చూపించడం).

Ramesh: The official is very corrupt. Pay him some money and he will get you a job (ఆ ఆఫీసర్ చాలా లంచగొండి. అతనికి డబ్బు ఇవ్వు, నీకు ఏదో ఒక ఉద్యోగం చూపిస్తాడు).

Radhakrishna: Is he so corrupt? Then I will pay him a back handler so that I may get the job (అంత లంచగొండా అతను? అయితే నేను అతనికి డబ్బు ఎరగా చూపి, ఉద్యోగం పొందుతాను).

2. **Booby trap** = An explosive device designed to explode when an unsuspected victim walks over it (పేలుడు పదార్థం పెట్టి, ఒకరు చనిపోయేట్టు చూడటం).

Anand: I know what you have done. You set up an explosive device so that the officer may die (నాకు తెలుసు నువ్వేం చేశావో. నువ్వు ఒక పేలుడు పదార్థం పెట్టావు, ఆ ఆఫీసర్ చనిపోవడానికి).

Lakshmikanth: No, I didn't do anything of the sort. I did not set up a booby trap so that the officer may be killed. I just wanted to get the job, which is all (నేను అలాంటిదేమీ చేయలేదు. ఆ ఆఫీసర్ చనిపోవడానికి నేను పేలుడు పదార్థమేమీ పెట్టలేదు. ఆ ఉద్యోగం రావాలని అనుకున్నాను. అంతే).

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్లు

న్యూఢిల్లీలోని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్‌వో)... సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టు:** సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ **అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణత. డేటా ఎంట్రీ వర్కులో గంటకు 5000 కీ డిప్రెస్స్ వేగం ఉండాలి. **వయసు:** 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాతపరీక్ష స్కిల్ టెస్ట్ ఆధారంగా. **పరీక్ష తేదీలు:** ఆగస్టు 31, సెప్టెంబరు 1 **ఆన్‌లైన్ దరఖాస్తు:** జూన్ 27 నుంచి జులై 21 వరకు. **వెబ్‌సైట్:** www.epfindia.gov.in **గమనిక:** ఖాళీలను జూన్ 27 నాటి సమీక్ష ప్రకటనలో పేర్కొంటారు.

స్పాలో నాన్ టీచింగ్ పోస్టులు

స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్పా), న్యూఢిల్లీ... నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టులు-ఖాళీలు:** సెక్షన్ ఆఫీసర్-01, పర్సనల్ అసిస్టెంట్-07, సీనియర్ అసిస్టెంట్-02, అసిస్టెంట్-02, స్టెనోగ్రాఫర్-05, జూనియర్ అసిస్టెంట్-16, హిందీ టైపిస్ట్-01. **అర్హత:** ఇంటర్, డిప్లొమా/ సర్టిఫికెట్, డిగ్రీ, డీజీ, టైపింగ్, షార్ట్‌హ్యాండ్ నైపుణ్యాలు, అనుభవం. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్/ ట్రేడ్ టెస్ట్ ఆధారంగా. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ **చివరితేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్ (29 జూన్ - 5 జులై 2019)లో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి నెల రోజుల్లోపు. **వెబ్‌సైట్:** http://spa.ac.in/

ఐఐఎంలో నాన్ ఫ్యాకల్టీ పోస్టులు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) జమ్మూ ... నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టులు-ఖాళీలు:** సిస్టమ్స్ మేనేజర్-01, ప్లేస్‌మెంట్ ఆఫీసర్-01, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-03, సెక్రటరీ టు డైరెక్టర్-01, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అసిస్టెంట్-01, ఆఫీస్ అసిస్టెంట్-02, రిసెర్చ్ అసోసియేట్-04, లైబ్రరీ ట్రైనీ-02, ఐటీ అండ్ సిస్టమ్స్ ట్రైనీ-02. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** జులై 12 **వెబ్‌సైట్:** www.iimj.ac.in

ప్రవేశాలు

ఎంఏ డెవలప్‌మెంట్ స్టడీస్

హిమాచల్‌ప్రదేశ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) మండీ... 2019 ఏడాదికిగానూ ఎంఏ ప్రోగ్రాములో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. **కోర్సు:** ఎంఏ ఇన్ డెవలప్‌మెంట్ స్టడీస్ **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్/ బీఏ/ బీఎస్సీ ఉత్తీర్ణత. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** జులై 8 **వెబ్‌సైట్:** www.iitmandi.ac.in

ఫెలోషిప్స్

సీఎస్ఐఆర్ ఫెలోషిప్స్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సీఎస్ఐఆర్)... ఫెలోషిప్ వాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. 1) సీనియర్ రిసెర్చ్ ఫెలోషిప్స్ (ఎస్ఆర్ఎఫ్) 2) రిసెర్చ్ అసోసియేటిషిప్స్ (ఆర్ఏ) **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత. **వయసు:** ఎస్ఆర్ఎఫ్‌కైతే 32 ఏళ్లు, ఆర్ఏకు 35 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ:** జులై 26. **వెబ్‌సైట్:** www.csirhrdg.res.in

దరఖాస్తు చేశారా?

- **ఇండియన్ నేవీలో ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు**
  అర్హత: బీటెక్ ఫైనల్ ఇయర్ అభ్యర్థులు; చివరితేది: జూన్ 27
- **నిమ్‌హాన్స్ బెంగళూరులో 115 పోస్టులు**
  అర్హత:ఇంటర్, బీఎస్సీ నర్సింగ్, డిగ్రీ, టైపింగ్; చివరితేది: జూన్ 29
- **ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ ఆన్‌లైన్ టెస్ట్**
  అర్హత: డిగ్రీ, బీఈ/ బీటెక్, బీఏ, ఎస్‌సీసీ; చివరితేది: జూన్ 30
- **రైల్వేలో కాంట్రాక్టు డేటా ఎంట్రీ ఆపరేట్లు**
  అర్హత: బీసీఏ/ బీఎస్సీ, ఎంఎస్ ఆఫీస్; చివరితేది: జూన్ 30
- **ఇండియన్ కోస్ట్‌గార్డులో సివిల్ పోస్టులు**
  అర్హత: పదోతరగతి, ట్రేడ్ సర్టిఫికెట్, డిప్లొమా, అనుభవం; చివరితేది: జూన్ 30

జయవిజయుల రాతి విగ్రహాలు

తిరుమల నుంచి యాదాద్రికి జయవిజయుల విగ్రహాలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: వైష్ణవత్వం ఉట్టిపడే తీరులో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం జరుగుతోంది. వైష్ణవ ఆలయాల్లో జయ విజయుల విగ్రహాలను పొందుపర్చడం సంప్రదాయం. ఆ క్రమంలోనే కృష్ణశిలతో తిరుమల తిరుపతిలో శిల్పకారులు చెక్కిన విగ్రహాలను బుధవారం యాదాద్రికి తీసుకొచ్చారు. ప్రధాన ఆలయ గర్భగుడి ద్వారం ఇరువైపులా వాటిని పొందుపరుస్తారు. పది అడుగుల ఎత్తులో సిద్ధమైన విగ్రహాల స్థాపనకు రాతి గద్దెలను గుట్టకు చేర్చారు. గర్భగుడితో సహా తూర్పు, పడమర దిశల్లోని రాజగోపురాలకు ఇరువైపులా భక్తులను స్వాగతించేలా విగ్రహాలను ఏర్పాటుచేయనున్నట్లు స్థపతులు చెబుతున్నారు. విగ్రహాలను ఆలయ ముఖమండపంలో భద్ర పరిచేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

చమురు నిక్షేపాల కోసం ఓఎన్‌జీసీ అన్వేషణ

చమురు నిక్షేపాల కోసం సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం బీబీపేట్ పొలాల్లో ఓఎన్‌జీసీ అన్వేషణ చేపట్టింది. ఉపగ్రహం ద్వారా సర్వే నిర్వహించిన సంస్థ సభ్యులు. బీబీపేట్ శివారులో ట్రాక్టర్లతో 40 నుంచి 50 మీటర్ల దూరంలో 80 అడుగుల లోతు రంధ్రాలు చేస్తున్నారు. అందులో పేలుడు పదార్థాలు అమర్చి పేలుస్తున్నారు. భూమి కంపనాల ఆధారంగా నిక్షేపాలు ఉన్నదీ.. లేనిదీ తెలుసుకుంటున్నారు. అయితే వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం అనుకూలించడం లేదని ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు, నీటి పారుదల అధికారులను అడిగితే తమకు సమాచారం లేదన్నారు.

– న్యూస్‌టుడే, కల్హేర్

రాష్ట్రంలో రూ.3,825 కోట్లతో 1,200 చెక్‌డ్యాంలు

కృష్ణా, గోదావరి బేసిన్‌ల రాష్ట్ర ముఖ్య ఇంజినీర్ హమీద్‌ఖాన్

తాండూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తొలిసారిగా భారీ స్థాయిలో దాదాపు 1200 చెక్‌డ్యాంలను నిర్మించబోతున్నట్లు కృష్ణా, గోదావరి బేసిన్‌ల రాష్ట్ర ముఖ్య ఇంజినీరు హమీద్‌ఖాన్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లాలోని తాండూరు మండలం చిట్టిగణాపూర్ వద్ద కాగ్నా నదిలో చెక్‌డ్యాం నిర్మించే ప్రదేశాన్ని బుధవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఐసీఎస్‌ఠః మహేందర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం హమీద్‌ఖాన్ మాట్లాడుతూ.. మిషన్ కాకతీయ పథకం తరహాలో ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. చెక్‌డ్యాంలు నిర్మించేందుకు రూ.3,825 కోట్లు మంజూరయ్యాయని, వారం రోజుల్లో టెండర్లు పిలిచి జులైలో పనులు ప్రారంభిస్తామన్నారు. తొలి ఏడాదిలో 600, మిగిలిన 600లను వచ్చే ఏడాదిలో నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలో మిషన్ కాకతీయ పథకంలో మొదటి, రెండో విడతలో మంజూరైన చెరువుల మరమ్మతు పనులు వందశాతం పూర్తయినట్లు తెలిపారు. ఆయన వెంట వికారాబాద్ జిల్లా ఈఈ చంద్రశేఖర్‌రావు, తాండూరు డీఈ నీరజ తదితరులున్నారు.

జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ప్రవీణ్‌రావు సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఐటీసీ అధికారి సంజయ్‌సింగ్, రిజిస్ట్రార్ సుధీర్‌కుమార్

ఐటీసీతో జయశంకర్ వర్సిటీ ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: కృషి విజ్ఞాన కేంద్రాలు, వ్యవసాయ కాలేజీకి చెందిన ఖాళీ భూములో మొక్కలు పెంచేందుకు ఐటీసీ కంపెనీ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరస్పర అవగాహనా ఒప్పందం చేసుకున్నాయి. బుధవారం వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఐటీసీ పేపర్ బోర్డ్ లిమిటెడ్ కంపెనీ ప్రత్యేక కాగితపు విభాగం సీఈఓ సంజయ్ సింగ్, కంపెనీ ప్రతినిధి ఉషారాణి, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధీర్‌కుమార్‌లు ఒప్పంద పత్రాలపై ఉపకులపతి ప్రవీణ్‌రావు సమక్షంలో సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. కొత్తగూడెం, మల్యాలలోని కృషి విజ్ఞాన కేంద్రాలు, అశ్వారావుపేట వ్యవసాయ కాలేజీకి చెందిన ఖాళీ భూములో అటవీ వ్యవసాయం పేరుతో మొక్కల పెంపకం చేపట్టాలని నిర్ణయించారు.

తెరాస సభ్యత్వాల సందడి

- నేటి నుంచి ఎమ్మెల్యేలకు నెలరోజుల పరీక్ష
- కేటీఆర్ రోజువారీ సమీక్ష
- నేడు తెరాస విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం
- పార్టీ సంస్థాగత నిర్మాణం, పురపాలక ఎన్నికలపైనా చర్చ

ఈనాడు, హైదరాబాద్: దాదాపు కోటి మంది సభ్యులతో పార్టీని వార్డు నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసే లక్ష్యంతో గురువారం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది. తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే తెరాస విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దీనిని ప్రారంభించనున్నారు. ఆయన తొలి సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వం పొందుతారు. పార్టీ కార్యాలయాల నిర్మాణం, సంస్థాగతంగా బలోపేతం చేయడం, పురపాలక ఎన్నికల వంటి వాటిపై సీఎం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. సభ్యత్వ నమోదు జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరగడం. ఏప్రిల్ 27న నిర్వహించే పార్టీ ప్లీనరీలో వీటిపై చర్చించడం ఆనవాయితీ. ఈసారి వరుసగా ఎన్నికల దృష్ట్యా సభ్యత్వ నమోదు, ప్లీనరీని వాయిదా వేశారు. గురువారం నుంచి వచ్చే నెల 27 వరకు నెల రోజుల పాటు సభ్యత్వ నమోదుకు గడువు ఇచ్చారు. రోజూ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమీక్షలు నిర్వహిస్తారు.

సభ్యత్వ నమోదు ప్రక్రియ డిజిటలీకరణ

సభ్యత్వ నమోదు ప్రక్రియను డిజిటలీకరణ చేయనున్నారు. ప్రతి జిల్లాకు ఐటీ నిపుణులను, కంప్యూటర్లను పంపించి, రోజూ నమోదును ఆన్‌లైన్ చేయనున్నారు. సభ్యుల ఫోన్, ఆధార్ నంబర్లను అనుసంధానం చేస్తారు. వారితో టెలికాన్ఫరెన్స్, ఏదైనా అవదలో ఉంటే వారికి సత్వర సాయం వంటి లక్ష్యాలతో ఈ పద్ధతిని ఎంపిక చేసుకున్నారు. సభ్యత్వ నమోదు ఎమ్మెల్యేలకు పరీక్షగా మారనుంది. శాసనసభ ఎన్నికల అనంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెరాస ఏడు స్థానాల్లో ఓడిపోయింది. మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో 71 స్థానాల్లోనే మెజారిటీ వచ్చింది. తెరాస ఎమ్మెల్యేలున్న దాదాపు 30 నియోజకవర్గాల్లో లోటు వచ్చింది. అనంతరం జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెరాస మన విజయాలు సాధించినా ఎమ్మెల్యేల పనితీరుపై అధిష్ఠానం దృష్టి ఉంది. ప్రస్తుతం తెరాసకు 70 లక్షల మంది పార్టీ క్రియాశీల, సాధారణ సభ్యులుగా ఉన్నారు. ఈ సంఖ్యను ప్రతి బీటా పెద్దఎత్తున పెంచాలని, తాజాగా ప్రతి నియోజకవర్గానికి 70 వేల నుంచి లక్ష మేరకు సభ్యత్వ నమోదు చేయించాలని అధిష్ఠానం ఎమ్మెల్యేలకు నిర్దేశించనుంది.

డీఎంకే తరహాలో మార్పాలని సీఎం యోచన

వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని, తమిళనాడులోని డీఎంకే తరహాలో మార్పాలని సీఎం భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా చర్యలు అవసరమని గుర్తించారు. ఇందులో బాగంగా పార్టీ జిల్లా కార్యాలయాల నిర్మాణాలు చేపట్టారు. 29 జిల్లాల్లో ఒకే రోజు శంకుస్థాపనలు చేశారు. హైదరాబాద్, వరంగల్ గ్రామీణ జిల్లాల్లో శంకుస్థాపనలు జరగాల్సి ఉంది. మరోవైపు పార్టీ నేతల పనితీరు ఆధారంగా నియమిత పదవులు, పార్టీ పదవులను ఇవ్వడం వంటి వాటిపై దృష్టి సారించనున్నారు. సభ్యత్వ నమోదు పూర్తయిన తరువాత పార్టీ శ్రేణులకు శిక్షణా తరగతులుంటాయి. సభ్యత్వ నమోదుతో పాటు అన్ని విభాగాల కార్యవర్గ కమిటీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందుకోసం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం విందు

ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం కొత్త సచివాలయం, శాసనసభ శంకుస్థాపనల అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రగతిభవన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌లకు విందు ఇస్తారు. వారితో ముచ్చటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు అక్కడి నుంచి తెలంగాణభవన్‌కు వెళ్లి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సఖ్యత తదితర అంశాలను వివరిస్తారు.

శారదా పీఠాధిపతులకు కేసీఆర్ పుష్పాభిషేకం

- జలవిహార్‌లో ఘనంగా మహోత్సవం
- సభాపతి, మంత్రులు, వేదపండితుల హాజరు
- కోకాపేటలో స్థలం పత్రాల అందజేత
- తెలంగాణ నుంచే ధర్మ ప్రచారం సాగిస్తానని స్వాత్మానందేంద్రస్వామి వెల్లడి

ఈనాడు – హైదరాబాద్

విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రకు పుష్పాభిషేకం చేస్తున్న సీఎం కేసీఆర్

విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర, ఉత్తరాధిపతి స్వాత్మానందేంద్ర స్వాములకు బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం ఘనంగా పుష్పాభిషేకం జరిపింది. పీఠం ఉత్తరాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత స్వాత్మానందేంద్ర తొలిసారి హైదరాబాద్ వచ్చారు. ఇటీవల సీఎం విజయవాడకు వెళ్లినప్పుడు స్వాత్మానందేంద్ర, స్వరూపానందేంద్రలకు హైదరాబాద్‌లో పుష్పాభిషేకం చేస్తామని ప్రకటించారు. ఆ మేరకు జల విహార్ వద్ద ఘనంగా ఏర్పాట్లుచేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ పీఠాధిపతులకు ఘన స్వాగతం పలికారు. మంగళధ్వానాలు, వేదనాదాల మధ్య పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించారు. సుబాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, దాదాపు మూడువేలమంది వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాములకు ముఖ్యమంత్రి నూతన వస్త్రాలు సమర్పించి పుష్పమాలతో సత్కరించారు. హైదరాబాద్ కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన 2 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు స్వరూపానందేంద్ర ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషకరమని.. విశాఖ పీఠానికి హైదరాబాద్‌లో స్థలం కేటాయించడం గొప్ప విషయమని స్వరూపానందేంద్ర అన్నారు. దేశం నలుమూలలా పర్యటించి ధర్మప్రచారం సాగిస్తానని, తెలంగాణ నుంచే దానికి శ్రీకారం చుడతానని స్వాత్మానందేంద్ర చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కోకాపేటలో తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో వేదపాఠశాల నిర్మాణానికి స్వరూపానంద శంకుస్థాపన చేశారు.

దిల్లీలోని భవనాల విభజన

28న ఇద్దరు సీఎంల భేటీ ఎజెండాలో అంశం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల మధ్య ఈనెల 28న హైదరాబాద్ ప్రగతి భవన్‌లో జరిగే సమావేశం ఎజెండాలో దిల్లీలోని భవనాల విభజన అంశాన్ని చేర్చారు. జల వివాదాలు, 9, 10వ షెడ్యూలు సంస్థల విభజనతోపాటు ఏపీభవన్ విభజనపైనా చర్చించనున్నారు. దాదాపు ఐదేళ్లుగా ఆపరిష్కృతంగా ఉన్న ఈ అంశానికి పరిష్కారం లభిస్తుందని ఇరు రాష్ట్రాల అధికారులు భావిస్తున్నారు.

పలు ప్రతిపాదనలు

ఏపీభవన్ తెలంగాణ వారసత్వ సంపద అయినందున దానిని పూర్తిగా తమకే కేటాయించాలని, ఏపీభవన్‌ను మరోచోట నిర్మించాలని తెలంగాణ అధికారులు గతంలో వాదించారు. ఏపీ అధికారులు జనాభా ప్రాతిపదికన 58: 42 నిష్పత్తిలో విభజన జరగాలని పట్టుబట్టారు. పటౌడీ హౌజ్ తెలంగాణకు ఇచ్చి, మరికొంత స్థలం నర్సింగ్ హాస్టల్‌లో ఇస్తామని, శబరి బ్లాక్, మసీదు వెనుక వైపున్న స్టాఫ్ క్వార్టర్స్, గోదావరి బ్లాక్‌లో కొంత ఇస్తామని చెప్పారు. ఒక దశలో ప్రస్తుత భవనాలు పూర్తిగా కూల్చివేసి ఎవరికి వాళ్లు కట్టుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు సీఎంల మధ్య సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

కేటీఆర్‌తో యూఎస్ కాన్సులర్ జనరల్ భేటీ

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కేథరిన్ హడ్డా బుధవారం తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. అమెరికా.. భారత్, తెలంగాణలతో సంబంధాలు ఇతర అంశాలను చర్చించారు. అమెరికా కామిక్ పుస్తకాలను ఆమె కేటీఆర్‌కు బహూకరించారు. దీనిపై కేటీఆర్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌తో చక్కటి సమావేశం జరిగిందని కేథరిన్ ట్విటర్‌లో పేర్కొన్నారు. కేథరిన్ భారత్, తెలంగాణలకు మంచి స్నేహితురాలని కేటీఆర్ తన ట్విటర్‌లో తెలిపారు.

9న శివాజీ పిటిషన్‌పై విచారణ

మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్ నుంచి వాటాల కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయని సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ సినీ నటుడు శివాజీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు జులై 9వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు శివాజీపై కఠిన చర్యలు తీసుకోరాదంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

పట్టినాగులపల్లిలో నార్సింగి మున్సిపల్ అధికారులు కూల్చేసిన అక్రమ నిర్మాణం

సినీ దర్శకుడు వి.వి.వినాయక్ భవనం కూల్చివేత

- అక్రమ నిర్మాణాల కూల్చివేతలో భాగంగా చర్యలు

నార్సింగి, న్యూస్‌టుడే: అనుమతులకు విరుద్ధంగా నిర్మించారంటూ సినీ దర్శకుడు వి.వి. వినాయక్‌కు చెందిన భవనాన్ని మున్సిపల్ అధికారులు బుధవారం కూల్చివేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధి పట్టినాగులపల్లి గొలిదొడ్డిలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఇందులో భాగంగా గొలిదొడ్డిలోని సర్వే నంబ్రు 223లో జీప్లస్ 2కు అనుమతి తీసుకుని ఆరు అంతస్తుల నిర్మాణం చేసిన రెండు భవనాలను అధికారులు కూల్చివేశారు. అందులో ప్రముఖ సినీ దర్శకుడు వి.వి. వినాయక్‌కు చెందిన భవనం ఉందని నార్సింగి మున్సిపల్ కమిషనర్ టి.క్రిష్ణమోహన్ రెడ్డి, మేనేజర్ నర్సింహులు తెలిపారు. అధికారులు ఒక భవనాన్ని పూర్తిగా కూల్చివేయగా, మరో భవనం మూడు అంతస్తులను కూల్చారు. మరో రెండు రోజుల్లో మొత్తం భవనం కూల్చివేస్తామని తెలిపారు. రెండు నోటీసులు జారీ చేసినా భవన నిర్మాణదారులు స్పందించలేదన్నారు. భవన నిర్మాణ అనుమతి పత్రాలను మున్సిపల్ అధికారుల నుంచి కాకుండా గతంలో సర్పంచిగా పనిచేసిన వారి నుంచి తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు.

పాఠశాల వాహనం కిందపడి చిన్నారి మృతి

ములుగు జిల్లాలో సంఘటన

అక్షర

ములుగు, న్యూస్‌టుడే: అయిదేళ్ల చిన్నారి ఓ ప్రైవేటు పాఠశాల వాహనం కిందపడి మృతి చెందిన సంఘటన బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లిలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు.. వాహన డ్రైవర్ సాంబయ్య తన ఇంటి వద్ద వాహనం ఆపి ఇంట్లోకి వెళ్లాడు. అదే సమయంలో ఇంటి ఎదురుగా ఉన్న చీదర సంధ్య-సంతోష్ దంపతుల కుమార్తె అక్షర(5) వాహనం ముందట ఆడుకుంటోంది. ఇంట్లో నుంచి వచ్చిన సాంబయ్య చిన్నారిని గమనించకుండా వాహనాన్ని తీయడంతో బాలిక పైనుంచి వెళ్లింది. తీవ్రగాయాలైన చిన్నారిని హుటాహుటిన వరంగల్ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది.

నారాయణపురం ఠాణాకు అరుదైన ఘనత

- దేశంలో ఉత్తమ పోలీస్ స్టేషన్లలో 14వ స్థానం
- చింతపల్లి స్టేషన్‌కు 24వ స్థానం
- మహిళల భద్రత, నేరాల నియంత్రణతో దక్కిన ర్యాంకు

ఈనాడు, నల్గొండ: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని సంస్థాన్ నారాయణపురం ఠాణాకు అరుదైన గౌరవం దక్కింది. ఠాణా పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలందించినందుకు గానూ దేశంలోనే ఉత్తమ పోలీసు స్టేషన్‌గా 14వ ర్యాంకు సాధించింది. టాప్-20లో తెలంగాణ రాష్ట్రంలో ఎంపికైన ఏకైక పోలీసు స్టేషన్ ఇదే. నల్గొండ జిల్లా చింతపల్లి ఠాణాకు 24వ ర్యాంకు దక్కింది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉత్తమ పోలీసు స్టేషన్లుగా ఎంపికైన జాబితాను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఠాణా పరిధిలోని మహిళల భద్రత, ఎస్సీ, ఎస్టీలపై నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ఆస్తి సంబంధిత నేరాల శాతం తగ్గడానికి పోలీసులు చేస్తోన్న కృషి, సంఘ విద్రోహ చర్యలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలు, ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అందుతున్న సేవలు, పోలీస్ స్టేషన్లో మౌలిక వసతులు, పోలీసులు ప్రజల పట్ల ప్రవర్తిస్తున్న తీరు, సేవలపై ప్రజల అభిప్రాయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని కేంద్ర హోం మంత్రిత్వశాఖ ర్యాంకులు ఇచ్చింది.

ఐదు దోనాల తండా రహదారి నిర్మాణానికి శ్రమదానం చేస్తున్న సీపీ మహేశ్ భగవత్
★ సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్

మారుమూల నుంచి దేశం గర్వించే స్థాయికి

ఒకప్పుడు మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న రాచకొండ గ్రామం సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోనే ఉంది. రాజధాని హైదరాబాద్‌కు కేవలం 40 కి.మీ.లో దూరంలో ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదు. రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఠాణా ఎస్సైగా పనిచేసిన మల్లేశ్వరి సంస్కరణకు శ్రీకారం చుట్టారు. రాచకొండ గ్రామంతోపాటు చుట్టుపక్కల ఉన్న ఏడు తండాలను ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా దత్తత తీసుకున్న ఠాణా పోలీసులు ఆయా గ్రామాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేశారు. ఊళ్లలో బడికి వెళ్లని పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. గతేడాది వరకు ఈ తండాల్లో సెల్‌ఫోన్లు లేకపోవడాన్ని గుర్తించి రంగారెడ్డి జిల్లా సరిహద్దులో ఉన్న డిప్పాయిగూడెంలో బీఎస్ఎల్ఎన్ సెల్ టవర్ నిర్మింపజేశారు. మండల పరిధిలోని ఐదు దోనాల తండాకు ఆరు కి.మీ. దూరం రోడ్డు నిర్మించి, పలు తండాలకు బస్సు సౌకర్యం కల్పించారు. వైద్య శిబిరాలు నిర్వహిస్తూ గిరిజనులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో దాతల సహాయంతో సీసీ కెమెరాలు అమర్చారు. ఒకప్పుడు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఈ తండాల్లోని దాదాపు 300 మంది నిరుద్యోగులకు పోలీసు నియామకాల్లో శిక్షణ ఇచ్చేందుకు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయా చర్యలు సత్ఫలితాలిచ్చాయి. మండలంలో నేరాల శాతం తగ్గింది.

❑ నల్గొండ జిల్లా చింతపల్లి పోలీసు స్టేషన్‌లో సైతం ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఇళ్లకి గిరిజనులను గుడుంబా మహమ్మారి నుంచి దూరం చేసిన పోలీసులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పించారు.

పిల్లలు ఎందుకు ఎదగడం లేదు?

- దేశంలో 38, హైదరాబాద్‌లో 15 శాతం మందిలో సమస్య
- ఈ అంశంపై అడ్డగుట్టలో అధ్యయనం చేయనున్న ఎన్‌ఐఎన్

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: చిన్నారుల వయసు పెరుగుతున్నా ఎత్తు పెరగకపోవడం (స్టంటింగ్)పై పరిశోధన జరిపేందుకు జాతీయ పోషకాహార సంస్థ(ఎన్‌ఐఎన్) ముందుకొచ్చింది. యూకేకు చెందిన వెల్‌కమ్ ట్రస్ట్ దీనికి ఆర్థిక సహకారం అందించనుంది. వయసు పెరుగుతున్నప్పటికీ పోషకాహార లోపంతో ఎత్తు పెరగకపోవడం చాలా దేశాల్లో ప్రధాన సమస్యగా పరిణమించింది. ఈ సమస్యతో బాధపడుతున్న వారు మన దేశంలో 38 శాతం ఉండగా, హైదరాబాద్‌లో 15 శాతం మంది ఉన్నట్టు ఓ అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలో ఎదుగుదల లేకపోవడానికి ఏఏ అంశాలు ప్రభావితం చేస్తున్నాయి? అనేది ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు అధ్యయనం చేయనున్నారు. "సాధారణంగా ఇరవై ఏళ్ల వరకు శారీరక మార్పులు జరిగేందుకు అస్కారం ఉంటుంది. జన్యుపరంగా ఎటువంటి సమస్యలు లేకున్నా సరైన పోషకాహారం అందక చాలా మంది గిడసబారడం అనే సమస్యను ఎదుర్కొంటున్నారు. తల్లి గర్భంలో ఉన్నప్పుడు పోషణ స్థితి సరిగా లేకపోవడం, సమతుల ఆహారం అందకపోవడం వంటివి గర్భస్థ శిశువు వృద్ధిపై ప్రభావం చూపుతున్నాయి. తక్కువ బరువుతో శిశువులు జన్మిస్తున్నారు. ఈజన్మలోనే ఎదుగులకు కూడా ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పిల్లల ఎదుగుదలపై తల్లి చూపే శ్రద్ధ, ఆరోగ్యం తదితర అంశాలు ఈ సమస్య తీవ్రమయ్యేందుకు కారణమవుతున్నాయి" అని ఈ సమస్యపై అధ్యయనం చేయనున్న శాస్త్రవేత్తలు ఆవుల లక్ష్మయ్య, భారతి కులకర్ణి తెలిపారు.

కార్మికుల సమష్టి కృషితోనే సింగరేణి అభివృద్ధి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ సహకారం, కార్మికుల సమష్టి కృషితోనే దేశంలో మహారత్న కంపెనీలతో సమానంగా సింగరేణి అభివృద్ధి చెందిందని సంస్థ సీఎండీ శ్రీధర్ తెలిపారు. 2018 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు బుధవారం సంస్థ ప్రధాన కార్యాలయానికి అధ్యయనం కోసం రాగా ఆయన మాట్లాడారు. ఏటా 6.60 కోట్ల టన్నుల బొగ్గు, 1200 మెగావాట్ల విద్యుదుత్పత్తితో దేశాభివృద్ధికి సంస్థ దోహదపడుతోందన్నారు.

విద్యుత్ సంస్థల్లో బదిలీలు

- ఉత్తర్వులు జారీచేసిన సంస్థలు

ఈనాడు, హైదరాబాద్: ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల్లో క్షేత్రస్థాయి సిబ్బంది బదిలీలకు అనుమతిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేశాయి. ఇంజినీరింగ్ ఉద్యోగుల్లో సబ్ ఇంజినీరు, అకౌంట్స్ విభాగంలో 'జూనియర్ అకౌంట్స్ అధికారి' (జేఏవో) క్యాడర్ వరకు బదిలీలకు అర్హులని తెలిపాయి. ప్రస్తుత స్థానాల్లో పనిచేస్తున్నవారిలో ఈ నెల 30 నాటికి మూడేళ్ల సర్వీసు పూర్తిచేసినవారు బదిలీకి అర్హులు. వీరి జాబితాలను ఈ నెల 29 సాయంత్రానికల్లా విడుదల చేస్తారు. వాటిపై అభ్యంతరాలను, విన్నపాలను వచ్చే నెల 2 వరకు స్వీకరిస్తాడు. వచ్చే నెల 10కల్లా బదిలీ ఉత్తర్వులు జారీచేస్తారు. ఆ తర్వాత ఎలాంటి బదిలీలూ ఉండవని డిస్కంలు తెలిపాయి. ఈ క్షేత్రస్థాయిలోవారి కన్నా పైన ఉండే ఉద్యోగుల బదిలీల విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఉత్తర డిస్కం సీఎండీ అన్నమనేని గోపాలరావు తెలిపారు.

Eenadu epaper

సెన్సెక్స్	నిఫ్టీ	డోజోన్స్	నాస్‌డాక్	రూపాయి	ముడి చమురు
39592 ▲157	11848 ▲51	26573 ▲25	7913 ▲28	69.15 ▲ (ఒక అమెరికా డాలరుకు) 21 పైసలు	66.59 ▲ (బ్రెంట్ ధర డాలర్లలో)

అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

ఘనం (+)

నిఫ్టీ	26న	మార్పు%
VEDL	179.00	5.08
JSWSTEEL	277.80	4.03
POWERGRID	208.70	3.52
SUNPHARMA	398.70	3.36
HINDALCO	208.80	3.11
TATASTEEL	511.35	2.68
UPL	957.00	2.36

గ్రహణం (-)

నిఫ్టీ	26న	మార్పు%
BRITANNIA	2729.00	-2.80
IBULHSGFIN	610.75	-1.74
INFY	739.40	-1.16
INDUSINDBK	1433.00	-1.15
BHARTIARTL	345.50	-0.89
TECHM	718.15	-0.86
MARUTI	6468.00	-0.84

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	63.19	73.27
పౌండ్ స్టెర్లింగ్	80.16	92.95
యూరో	71.76	83.21
జపనీస్ యెన్/100	58.80	68.18
ఆస్ట్రేలియా డాలరు	43.99	50.90
సింగపూర్ డాలరు	46.61	55.21
థాయ్ బాత్/100	204.76	244.81
బ్రెయిన్ దీనార్	171.02	195.67
కువైట్ దీనార్	189.31	235.81
ఒమన్ రియాల్	167.35	191.71
సౌదీ రియాల్	16.80	19.91
యూఎఈ దిర్హమ్	17.20	20.11
మలేషియా రింగిట్	14.90	18.32
నైజీరియా యువాన్	7.13	11.57

లోహ షేర్లు మెరిశాయ్

- జూన్ కాంట్రాక్టుల ముగింపు నేపథ్యం
- సెన్సెక్స్‌కు 157 పాయింట్ల లాభం

రెండో రోజూ సూచీలు రాణించాయి. జూన్ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు నేపథ్యంలో లోహ, విద్యుత్, ఆర్థిక షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. అమెరికా-చైనా వాణిజ్య ఒప్పందం దాదాపు 90 శాతం పూర్తయిందని అమెరికా ఆర్థిక మంత్రి స్టీవ్ మూచిన్ ప్రకటించడం సెంటిమెంట్‌పై సానుకూల ప్రభావం చూపింది. రుతుపవనాల పురోగతి, డాలర్ బలోపేతం సైతం ఇందుకు తోడయ్యాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 21 పైసలు బలపడి 69.15 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా చూస్తే.. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఐరోపా సూచీలు మెరుగ్గా ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 39,379.13 పాయింట్ల వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 39,319.64 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి చేరిన సూచీ.. అనంతరం బలంగా పుంజుకుంది. అదే జోరు కొనసాగిస్తూ ఒకానొకదశలో 39,674.22 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 157.14 పాయింట్ల లాభంతో 39,592.08 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 51.10 పాయింట్లు పెరిగి 11,847.55 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 11,757.55- 11,871.85 పాయింట్ల మధ్య కదలాడింది.

సమీక్ష

- మహారాష్ట్ర స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఆర్‌డీసీ) నుంచి రూ.7000 కోట్ల విలువైన ఆర్డరు దక్కించుకోవడంతో రిలయన్స్ ఇన్‌ఫ్రా షేర్లు పరుగులు తీశాయి. ఇంట్రాడేలో 24.85 శాతం దూసుకెళ్లిన షేరు.. రూ.64.80 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 17.44 శాతం లాభంతో రూ.60.95 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.238.92 కోట్లు పెరిగి రూ.1602.92 కోట్లకు చేరింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 19 లాభాలతో ముగిశాయి. వేదాంతా 4.40%, పవర్ గ్రిడ్ 4.12%, సన్‌ఫార్మా 3.59%, యెస్ బ్యాంక్ 2.77%, టాటా స్టీల్ 2.59%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.58%, బజాజ్ ఫైనాన్స్ 1.30%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.14%, ఎల్ అండ్ టీ 1.03%, యాక్సిస్ బ్యాంక్ 0.91% చొప్పున రాణించిన వాటిలో ఉన్నాయి. ఇన్ఫోసిస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, మారుతీ, టీసీఎస్ 1.12% వరకు నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో లోహ, విద్యుత్, యుటిలిటీస్, స్థిరాస్తి, ఆరోగ్య సంరక్షణ, బ్యాంకింగ్, ఫైనాన్స్ 2.88 శాతం వరకు రాణించాయి. ఐటీ, టెక్, టెలికాం, ఎఫ్ఎమ్‌సీజీ 0.65% మేర డీలాపడ్డాయి. బీఎస్ఈలో 1440 షేర్లు లాభాల్లోనూ, 1059 షేర్లు నష్టాలతో ముగిశాయి. 160 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

నేటి మార్కెట్

సూచీల లాభాలు కొనసాగొచ్చు. వాణిజ్య ఒప్పందం దాదాపు కొలిక్కి వచ్చిందని అమెరికా ఆర్థిక కార్యదర్శి వెల్లడించడంతో అంతర్జాతీయ మార్కెట్లు పరుగులు తీశాయి. ఈ నేపథ్యంలో నిఫ్టీ మళ్లీ 11970 స్థాయిని పరీక్షించొచ్చని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. జీ 20 దేశాల సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జింగ్‌పింగ్‌ల భేటీపై మదుపర్లు ఆశావహంగా ఉన్నారు. ట్రంప్, మోదీ భేటీతో అమెరికా- భారత్ సంబంధాలు మెరుగుపడొచ్చని చెబుతున్నారు. వృద్ధికి దోహదపడే విధంగా ప్రభుత్వ బడ్జెట్ ఉండొచ్చన్న అంచనాలు సైతం సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నేడు నిఫ్టీ 11750- 11970 పాయింట్ల శ్రేణిలో కదలాడొచ్చని సాంకేతిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల పెరిగిన రిలయన్స్ గ్రూప్, ఇమామీ షేర్లకు లాభాల స్వీకరణ ఎదురు కావొచ్చని అంటున్నారు.

తెలంగాణలో తొలి టైల్స్ పరిశ్రమ

- ఆగస్టులో వెల్‌స్పన్ టైల్స్ ఉత్పత్తి ప్రారంభం
- రూ.1150 కోట్ల పెట్టుబడి: సీఈవో ముఖేశ్

ఈనాడు, హైదరాబాద్: వెల్‌స్పన్ గ్రూప్ సంస్థ తెలంగాణలో రూ.1150 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న టైల్స్ టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలో ఆగస్టు నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని సంస్థ ఫ్లోరింగ్ సీఈవో ముఖేశ్ సాహ్‌లానీ బుధవారం ఇక్కడ చెప్పారు. షాద్‌నగర్ నుంచి చేవెళ్ల వెళ్లే దారిలోని చందనవెల్లిలో 600 ఎకరాల ప్రాంగణంలో పరిశ్రమ నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయని తెలిపారు. తొలిదశలో 100 ఎకరాల్లో పనులు చేపట్టినట్లు వివరించారు. ఆరంభంలో 10 లక్షల చదరపు మీటర్ల టైల్స్ ఉత్పత్తి సామర్థ్యంతో పరిశ్రమను రెండు నెలల్లో ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. 1500 నుంచి 2000 మందికి ఉపాధి లభిస్తుందని.. ప్రస్తుతం 400 మంది పనిచేస్తున్నట్లు చెప్పారు. క్లీన్ అండ్ లాక్ టెక్నాలజీతో దేశంలోనే తొలిసారి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. టైల్స్ పరిశ్రమలన్నీ ఎక్కువగా గుజరాత్‌లో ఉన్నాయని.. తెలంగాణలో తమదే తొలి టైల్స్ పరిశ్రమ అని తెలిపారు. గృహ, ఆతిథ్య, వాణిజ్య, కార్యాలయాల అవసరాలు తీర్చే టైల్స్ ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. వుడ్, మార్బుల్ ఫినిష్‌తో పాటూ కార్పెట్, కృత్రిమ గడ్డి ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. రూ.90వేల కోట్ల టైల్ పరిశ్రమలో హైదరాబాద్ వాటా రూ.500 కోట్లు అని సంస్థ బిజినెస్ హెడ్ అజయ్ మిశ్రా అన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉండటం.. దేశ, విదేశాలకు ఎగుమతికి రవాణా పరంగా హైదరాబాద్ అనుకూలంగా ఉండటంతో వ్యూహాత్మకంగా ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేశామని తెలిపారు.

విద్యుత్ ప్రాజెక్టుల పునరుద్ధరణ!

- ఎల్ఎన్‌జీ ధరలు తగ్గడంపై క్రిసిల్

దిల్లీ: ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) ధరలు తగ్గినందున, గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టుల పునరుద్ధరణకు దీన్ని మంచి అవకాశంగా ఉపయోగించుకోవచ్చని ఓ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం ఎల్ఎన్‌జీ స్పాట్ ధర మిలియన్ మెట్రిక్ బ్రిటిష్ థర్మల్ యూనిట్‌కు (ఎంఎంబీటీయూ) 5 డాలర్లుగా ఉంది. 2018 నవంబరు నాటి 10 డాలర్ల నుంచి సగానికి తగ్గింది. 'ఆస్ట్రేలియా, అమెరికాల్లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభం కావడంతో అంతర్జాతీయ మార్కెట్లలో గ్యాస్ సరఫరా పెరిగి ధరలు తగ్గాయి. 2018-19 చివరి త్రైమాసికంలో ఈ రెండు దేశాల్లో కొన్ని ప్రాజెక్టుల ద్రవీకృత గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యాలు అందుబాటులోకి రావడం కూడా ఎల్ఎన్‌జీ స్పాట్ ధరలు తగ్గుముఖం పట్టేందుకు కారణమయ్యాయ'ని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ వెల్లడించింది. 2019లోనూ ఎల్ఎన్‌జీ ధరల తగ్గుముఖం కొనసాగొచ్చని అంచనా వేసింది. ఒక్కో ఎంఎంబీటీయూ ధర సగటున 5-6 డాలర్ల మధ్య ఉండొచ్చని వెల్లడించింది. చలికాలంలో గిరాకీ పుంజుకుంటుండటంతో ఈ ఏడాది తర్వాత కాస్త పెరిగి 6-7 డాలర్లకు చేరొచ్చని పేర్కొంది.

అదానీ పవర్ చేతికి జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీ

- రుణదాతల బృందం అంగీకారం

ఈనాడు, హైదరాబాద్: రుణభారాన్ని మోయలేక ఇబ్బందులు పడుతున్న జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీ లిమిటెడ్‌ను అదానీ పవర్ సొంతం చేసుకోనుంది. అదానీ పవర్ దాఖలు చేసిన పరిష్కార ప్రణాళిక (రిజల్యూషన్ ప్లాన్) కు యాక్సిస్ బ్యాంక్ సారథ్యంలోని రుణదాతల బృందం ఆమోదించింది. దీంతో జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీ లిమిటెడ్, అదానీ పవర్ చేతికి వెళ్లే అవకాశం ఏర్పడింది. తీసుకున్న అప్పులు తిరిగి తీర్చలేని పరిస్థితి ఎదురుకావటంతో జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీ లిమిటెడ్‌ను బ్యాంకర్లు సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ సంస్థలో బ్యాంకర్లకు 52.38 శాతం వాటా ఉంది. మిగిలిన వాటా జీఎంఆర్ గ్రూపు చేతిలో ఉంది. ఈ నేపథ్యంలో జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీకి సంబంధించి పరిష్కార ప్రణాళికను ఆహ్వానించగా, అందుకు స్పందించి అదానీ పవర్ ప్రణాళిక దాఖలు చేసింది. దాన్ని తాజాగా రుణదాతల బృందం ఆమోదించింది. ఈ మేరకు ఈ నెల 24న ఎల్ఓఎ (లెటర్ ఆఫ్ ఇంటెంట్) జారీ చేశారు. దీని ప్రకారం జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీలో మెజార్టీ వాటా అదానీ పవర్ తీసుకుంటుంది. అంతేగాక సంస్థకు ఉన్న రుణాన్ని పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఈ సంస్థలో నూరు శాతం వాటా అదానీ పవర్ చేతికి వస్తుంది.

అతి పెద్ద సంస్థగా అదానీ

చత్తీస్‌గఢ్ ఎనర్జీ లిమిటెడ్‌కు చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ జిల్లా, రైపేడ వద్ద 1370 మెగావాట్ల సామర్థ్యం కల సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంటు ఉంది. ఒక్కొక్కటీ 685 మెగావాట్ల సామర్థ్యం కల రెండు యూనిట్లు ఇందులో ఉన్నాయి. చత్తీస్‌గఢ్‌లోనే ఉన్న కోర్బా వెస్ట్ పవర్‌ను కూడా ఇటీవల అదానీ పవర్ దక్కించుకున్న విషయం విదితమే. కోర్బా వెస్ట్ పవర్‌కు రాయ్‌పూర్ వద్ద 600 మెగావాట్ల థర్మల్ విద్యుత్కేంద్రం ఉంది. దీనికి తోడు ఇప్పుడు జీఎంఆర్ చత్తీస్‌గఢ్ ఎనర్జీ లిమిటెడ్‌ను కూడా సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో అదానీ పవర్ దేశీయంగా ప్రైవేటు రంగంలో అతిపెద్ద విద్యుదుత్పత్తి సంస్థగా ఎదుగుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ రెండు సంస్థలకు ఉన్న సామర్థ్యంతో కలిసి అదానీ పవర్‌కు మొత్తం 12,410 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నట్లు అవుతుంది. రుణభారాన్ని ఎదుర్కొంటున్న మరికొన్ని విద్యుదుత్పత్తి సంస్థలను కొనుగోలు చేసేందుకు అదానీ పవర్ బిడ్లు దాఖలు చేసిన విషయం గమనార్హం. తత్ఫలితంగా సమీప భవిష్యత్తులో దీనికి ఉన్న విద్యుదుత్పత్తి సామర్థ్యం ఇంకా పెరుగుతుందని స్పష్టమవుతోంది.

హైదరాబాద్‌లో హోగర్ కంట్రోల్స్ తయారీ

- రూ.100 కోట్ల పెట్టుబడి
- హోమ్ ఆటోమేషన్ ఉత్పత్తుల విభాగంలో విస్తరణ

ఈనాడు, హైదరాబాద్: అమెరికాకు చెందిన స్మార్ట్‌హోమ్, బిల్డింగ్ ఆటోమేషన్ కంపెనీ హోగర్ కంట్రోల్స్ హైదరాబాద్‌లో తయారీ యూనిట్, పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీని కోసం దేశీయ అనుబంధ సంస్థ అయిన హోగర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రూ.100 కోట్లు పెట్టుబడి పెడతారు. హోమ్ ఆటోమేషన్ ఉత్పత్తుల రూపకల్పన, తయారీ, దేశీయ విపణిలో విస్తరణ కార్యకలాపాలపై ఈ సంస్థ దృష్టి కేంద్రీకరిస్తుందని హోగర్ కంట్రోల్స్ సీఈఓ విష్ణురెడ్డి ఇక్కడ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ వద్ద గల పారిశ్రామికవాడలో 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో హోగర్ కంట్రోల్స్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. హోమ్ ఆటోమేషన్‌కు అవసరమైన 11 రకాల ఉత్పత్తులను ఈ కేంద్రంలో, ఏటా 6 లక్షల యూనిట్ల మేర తయారు చేయవచ్చని తెలిపారు. భవిష్యత్తులో ఇక్కడి నుంచే అమెరికా కెనడా, ఆస్ట్రేలియా దేశాలకు, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలకు తమ సేవలు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇంటర్నెట్ సేవలు విస్తరించటం, ఆంతరాయం లేని విద్యుత్తు సరఫరా, ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) సాంకేతిక పరిజ్ఞానం వల్ల హోమ్ ఆటోమేషన్ వేగంగా విస్తరిస్తున్నట్లు విష్ణురెడ్డి పేర్కొన్నారు. ఐడ్-వేవ్, జిగ్‌బీ, జె-వే, బ్లూటూత్ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఆటోమేషన్ ఉత్పత్తులు అందిస్తున్న బ్రాండ్ 'హోగార్' మాత్రమేనని హోగార్ కంట్రోల్స్ సహ-వ్యవస్థాపకుడు- సీఈఓ కిరణ్‌కుమార్ వివరించారు. ఇటీవల 'ప్రైమ్ ఫ్లస్' పేరుతో 'మాస్టర్ రూమ్ కంట్రోల్' విడుదల చేసినట్లు వెల్లడించారు. 'స్మార్ట్‌హోమ్' అంటే ఖరీదైన ఇల్లు కాదని, సౌకర్యవంతమైన ఇల్లు- అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని తమ ఉత్పత్తులకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. హోగర్ కంట్రోల్స్ నాలుగేళ్ల క్రితం యూఎస్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రస్తుతం మనదేశంతో పాటు ఒమన్, సింగపూర్, థాయ్‌లాండ్, యూఎఈ, యూకే దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది.

హోమ్ ఆటోమేషన్ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న సంస్థ సహవ్యవస్థాపకుడు కిరణ్‌కుమార్, సీఈఓ విష్ణురెడ్డి

మార్కెట్ కబుర్లు

- ఇండియామార్ట్ ఇంటర్‌మెష్ ఇష్యూకు చివరి రోజు నాటికి 36.16 రెట్ల స్పందన లభించింది. రూ.475 కోట్ల ఈ ఇష్యూకు మొత్తం 26,92,824 షేర్లకు బిడ్‌లను ఆహ్వానించగా మొత్తం 9,73,85,775 షేర్లకు బిడ్‌లు దాఖలయ్యాయి. రిటైల్ మదుపర్ల నుంచి 13.37 రెట్ల స్పందన రావడం విశేషం.
- డెక్కన్ వాల్యూ ఇన్వెస్టర్స్(డీవీఐ) దాఖలు చేసిన పరిష్కార ప్రణాళికలను పరిశీలించాలని ఆమ్‌టెక్ ఆటో రుణదాతలను జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) కోరింది. కొత్త పరిష్కార ప్రణాళికలను ఆహ్వానించడానికి తాజాగా సమాచార మెమొరాండం జారీ చేయాలని రుణదాతల కమిటీకి ధర్మాసనం తెలిపింది.
- అనుబంధ కంపెనీలైన డీహెచ్ఎఫ్ఎల్ ప్రమెరికా అసెట్ మేనేజర్స్, డీహెచ్ఎఫ్ఎల్ ప్రమెరికా ట్రస్టీస్‌లలో పూర్తి వాటాలు విక్రయించనున్నట్లు డీహెచ్ఎఫ్ఎల్ తెలిపింది. ప్రస్తుతం తీవ్ర ద్రవ్య సంక్షోభాన్ని ఈ కంపెనీ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.
- మైండ్ ట్రీ సీఈఓ రస్తో రావణన్ కొద్ది వారాల్లో రాజీనామా చేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఎల్ అండ్ టీ ఆ కంపెనీలో మెజారిటీ వాటాదారుగా మారడం ఇందుకు నేపథ్యం. మార్చిలో బలవంతపు టేకోవర్‌ను మొదలుపెట్టిన ఎల్ అండ్ టీ అప్పటి నుంచి తన వాటా పెంచుకుంటూ పోయిన విషయం విదితమే. కాగా, రాజీనామా విషయంలో మైండ్ ట్రీ ఇంకా స్పందించలేదు.

మౌలిక బాండ్లపై రూ.95,000 కోట్లు!

- వృద్ధికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం జారీ చేయొచ్చు
- ద్రవ్యలోటుపై ప్రభావం ఉండదు
- బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్లించ్ నివేదిక

దిల్లీ: వృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో మౌలిక బాండ్ల జారీ ద్వారా రూ.95,000 కోట్లు (జీడీపీలో 0.5%) సమీకరించడం ప్రభుత్వం దృష్టి పెట్టొచ్చని ఓ నివేదిక వెల్లడించింది. దీని వల్ల ప్రభుత్వ రుణాలు పెరిగినప్పటికీ, ప్రత్యేక అవసరాల్ని రంగాలకు తగ్గ నిధులు ఉపయోగించినందుటంతో మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడదని తెలిపింది. బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్లించ్ (బీఓఎఫ్ఏ) అర్థికవేత్తలు ఈ నివేదిక రూపొందించారు. 'ప్రభుత్వ ఆదనపు మూలధన వ్యయాల అవసరాల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ద్వారా మౌలిక బాండ్లను జారీ చేయొచ్చు. ప్రైవేట్ పెట్టుబడుల సహకారం లేకుండానే వృద్ధికి ఊతమిచ్చేందుకు ఇవి తోడ్పడుతాయ'ని నివేదిక పేర్కొంది. ఒకవేళ ప్రజలు ఈ బాండ్లను కొనుగోలు చేస్తే, ఫిక్స్డ్ డిపాజిట్ల నుంచి నిధులు ఎస్‌పీవీకి మళ్లుతాయని, అయినప్పటికీ బ్యాంకుల డిపాజిట్లు, రుణాల వృద్ధిపై ఎలాంటి ప్రభావం పడదని వెల్లడించింది. అదే సమయంలో డిపాజిట్లు రేట్లు పెరిగేందుకు కూడా ఇది కారణం కాబోదని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడ్డారు. మార్చి త్రైమాసికంలో వృద్ధిరేటు దాదాపు ఎదేళ్ల కనిష్ఠమైన 5.8 శాతానికి దిగివచ్చిన నేపథ్యంలో ద్రవ్యలోటుపై ఎటువంటి ప్రభావం పడకుండా.. పెట్టుబడులు పుంజుకునేందుకు, వృద్ధి రేటు ఊతానికి మౌలిక బాండ్ల జారీ దోహదం చేస్తుందని నివేదిక పేర్కొంది.

3000కు పైగా నియామకాలు

హెచ్‌సీఎల్ టెక్

దిల్లీ: నోయిడా కార్యాలయం కోసం 3000 మందికి పైగా ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ఐటీ సేవల సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వెల్లడించింది. జులై 6, 7 తేదీల్లో నోయిడాలో మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను కంపెనీ నిర్వహించనుంది. 'నోయిడా క్యాంపస్ కోసం 3000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకోనున్నాం. 2000 మంది పట్టభద్రులు (ఇంజినీర్లు, ఇతరులు), ఇంటర్ పూర్తి చేసిన 1000 మందికి అవకాశం కల్పించనున్నాం' అని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ తెలిపింది. ఇందులో ఎంపికైన వారికి ఫీజు ఆధారిత సాంకేతిక నైపుణ్యాల శిక్షణ ఇస్తామని, శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగంలోకి తీసుకోనున్నాట్లు వెల్లడించింది. హెచ్‌సీఎల్ టెక్ అనుబంధ సంస్థ హెచ్‌సీఎల్ ట్రైనింగ్, స్టాఫింగ్ సర్వీసెస్ ఈ శిక్షణ అందించనుంది.

26న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(రూంలు రూపాయలలో)

కోడి గుడ్లు		
హైదరాబాద్	415	వరంగల్ 418
చిల్లరగా (ఒక గుడ్డు)	4.75	విశాఖపట్నం 430
బెంగళూరు	445	చెన్నై 470
27వ తేదీకి...		చిత్తూరు 463
విజయవాడ/గోదావరి	420	నమక్కల్ 455

ఎన్ఎస్ఈ

బుధవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT &	414.95	(405.65) 3327963
ASIAN PAINTS	1359.95	(1363.10) 960174
AXIS BANK LT	788.60	(781.65) 8715757
BAJAJ AUTO L	2868.70	(2843.70) 265442
BAJAJ FINANC	3627.95	(3579.85) 978806
BAJAJ FINSER	8410.50	(8346.15) 117884
BHARTI AIRTE	345.55	(348.60) 4645627
BHARTI INFRA	271.20	(269.80) 1494735
BPCL	391.40	(393.10) 3266267
BRITANNIA	2732.90	(2807.70) 1387720
CIPLA	556.55	(550.05) 1020879
COAL INDIA L	260.30	(258.35) 4030718
DR. REDDYS	2578.95	(2536.05) 501267
EICHER MOTOR	19151.85	(19116.85) 81692
GAIL	309.25	(309.70) 4349440
GRASIM IND	919.15	(902.15) 1829768
HCL TECH	1078.75	(1079.00) 1638867
HDFC	2168.10	(2172.80) 2131272
HDFC BANK	2467.90	(2428.70) 2633409
HERO MOTOCOR	2573.60	(2584.65) 470716
HINDALCO IND	208.35	(202.50) 6730323
HINDUSTAN UN	1761.00	(1756.45) 1075017
ICICI BANK	438.65	(433.65) 12261068
INDIABULLS H	612.25	(621.55) 1559998
INDIAN OIL	154.95	(154.60) 6276777
INDUSINDBANK	1434.80	(1449.65) 2478755
INFOSYS LTD	739.20	(748.10) 5447130
ITC	277.40	(278.50) 7421269
JSW STEEL LT	277.15	(267.05) 6924967
KOTAK MAHIND	1490.60	(1483.90) 2210462
LARSEN & TOU	1551.20	(1535.00) 2789166
M&M	643.50	(641.65) 2124949
MARUTI SUZIK	6480.30	(6522.50) 572239
NTPC LTD	140.05	(138.45) 24643824
ONGC	167.55	(166.20) 5978575
POWER GRID C	209.65	(201.60) 17540344
RELIANCE IND	1294.15	(1295.85) 5299942
SBI	358.15	(356.55) 15835579
SUN PHARMA	399.45	(385.75) 9571797
TATA CONSULT	2254.20	(2267.80) 1762224
TATA MOTORS	161.10	(160.45) 18481332
TATA STEEL L	510.60	(498.00) 12960084
TECH MAHINDR	718.10	(724.35) 2781711
TITAN IND	1309.05	(1318.15) 1335984
ULTRATECH	4597.40	(4596.05) 444326
UPL LIMITED	958.45	(934.95) 3365399
VEDANTA LIMI	177.85	(170.35) 11144849
WIPRO	286.15	(285.30) 2331769
YES BANK LTD	113.05	(110.05) 72879532
ZEE ENTERTAI	342.90	(343.20) 5768024

నిఫ్టీ నెక్స్ట్ 50

ABB	1601.50	(1559.05) 138265
ACC	1582.95	(1554.55) 699597
AMBUJA CEMEN	219.35	(215.15) 2806007
ASHOK LEYLAN	85.70	(85.70) 20424534
AUROBIND PHA	621.20	(599.70) 4593681
AVENUE SUPER	1387.45	(1330.65) 796746
BAJAJ HOLDIN	3632.00	(3636.95) 21442
BANDHAN BANK	535.05	(527.70) 410527
BANK OFBAROD	121.45	(120.00) 15346189
BHEL	75.20	(73.90) 16456718
BIOCON LTD	252.75	(246.30) 3178466
BOSCH LTD	16524.95	(16469.30) 8068
CADILA HEALT	238.90	(230.40) 2899131
COLGATE PALM	1130.00	(1137.75) 290081
CONTAINER	568.95	(554.25) 1316795
DABUR INDIA	394.25	(394.30) 1161718
DIVIS LAB	1597.95	(1602.40) 461263
DLF LIMITED	184.60	(176.25) 10243007
GENERAL INS	208.35	(206.90) 164002
GODREJ CONSU	670.60	(675.65) 1164794
HAVELLS INDI	788.15	(783.95) 894834
HDFC AMC LIM	1979.30	(1952.55) 274131
HDFC STAND L	441.75	(437.50) 2378103
HINDUSTAN ZI	240.90	(230.60) 1220507
HPCL	287.85	(295.50) 4539007
ICICI LOMBAR	1117.50	(1102.00) 1077289
ICICI PRU LI	374.10	(372.10) 695150
IDEA CELLULR	12.35	(12.10) 50150199
INTERGLOBE A	1575.80	(1603.45) 995253
L&TFIN.HOLD	115.45	(113.15) 6805473
LUPIN	768.70	(754.45) 2059502
MARICO LIMIT	370.80	(371.35) 590313
MCDOWELL	566.75	(560.70) 1166570
MOTHERSON	118.80	(119.45) 11909436
MRF	56094.75	(55552.90) 5529
NHPC LTD	25.00	(24.70) 5429536
NMDC LTD	112.35	(110.95) 3617388
ORACLE FIN S	3182.25	(3209.05) 38613
P&G HYG&HEAL	10818.35	(10754.50) 1404
PAGE INDUSTR	20484.40	(20713.50) 14644
PETRONET LNG	245.85	(242.10) 1690357
PIDILITE IND	1226.00	(1233.55) 654584
PIRAMAL ENTE	1880.75	(1901.15) 1884765
SAIL	52.55	(50.35) 27494517

ఈనాడు బిజినెస్

తగ్గింపు ధరల్లో బంగారం బిస్కెట్

- కస్టమ్స్ సుంకం తగ్గిస్తారనే అంచనాల వల్లే
- ఆభరణాలకు మాత్రం మార్పు లేదు
- కొనుగోళ్లు భారీగా తగ్గాయ్
- పూర్తిగా అధికారిక అమ్మకాలతోనే ఊరట

బంగారం అమ్మకాల్లో విచిత్ర పరిస్థితి ఏర్పడింది. వ్యాపారుల మధ్య జరిగే లావాదేవీల్లో మేలిమి బంగారాన్ని, వాస్తవ ధరల కంటే తగ్గించి విక్రయిస్తున్నారు. గిరాకీ గణనీయంగా తగ్గిపోవడమే ఇందుకు కారణం. మరోపక్క ఆభరణాలు కొనుగోలు చేసుకునే ప్రజలు మాత్రం ఎన్నడూ లేనంత గరిష్ఠ ధరలు చెల్లించాల్సి వస్తోంది. ఇందువల్ల అత్యవసరమైతే మినహా బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉంటున్నారు. వివాహాది శుభకార్యాలకు ముహూర్తాలు కూడా ముగిసినందున, పండుగల సీజన్ వరకు అమ్మకాలు తక్కువగానే ఉంటాయి.

ఈనాడు వాణిజ్య విభాగం

బంగారం ధరలకు అంతర్జాతీయ విపణే ఆధారం. దేశీయ అవసరాల్లో 90-95 శాతం వరకు దిగుమతులే తీరుస్తున్నాయి. అందువల్ల డాలర్ విలువ కూడా ప్రభావం చూపుతుంటుంది. అక్కడి ఎక్స్ఛేంజీల ట్రేడింగ్‌లో పసిడి పలికే ధరకు డాలర్ మారకపు విలువ, 10 శాతం కస్టమ్స్ సుంకం, 3 శాతం వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ)తో పాటు ఇతర ఖర్చులు, మార్జిన్లు కలుపుకుంటే దేశీయ ధర అవుతుంది. ఎన్నడూ లేనంత గరిష్ఠస్థాయిలో, 999 స్వచ్ఛత (24 క్యారెట్ల) బంగారం 10 గ్రాముల ధర మంగళవారం ముంబయిలో రూ.35,960కి చేరింది. హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం ఇది రూ. 35,200గా ఉంది. అయితే హైదరాబాద్‌లోని బులియన్ వ్యాపారులు మాత్రం బిస్కెట్లను 10 గ్రాములకు రూ.1,000 వరకు తగ్గించి విక్రయిస్తున్నారు. మంగళవారం రూ.34,500కు, బుధవారం రూ.34,200కే విక్రయిస్తున్నారని వ్యాపారుల సంఘ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఆభరణాల బంగారం (916 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.32,890గా ఉంది.

ఎందుకీ పరిస్థితి?

బంగారాన్ని దిగుమతి చేసుకునేందుకు కొన్ని సంస్థలకు మాత్రమే అనుమతి ఉంటుంది. బ్యాంకులతో పాటు ఈ సంస్థలు దిగుమతి చేసుకుని, తమ ఖర్చులకు, మార్జిన్లు జత చేసుకుని, బులియన్, ఆభరణాల వ్యాపారులకు విక్రయిస్తుంటాయి. ఇటీవల ధరలు బాగా పెరిగిపోవడంతో, ఆభరణాల అమ్మకాలు బాగా తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. ఫలితంగా బులియన్ వ్యాపారుల వద్ద మేలిమి బంగారం నిల్వ ఉంది. విదేశాల నుంచి దొంగచాటుగా తెస్తున్న వారు సుంకాల భారం లేనందున, తక్కువకే విక్రయించేస్తున్నారు. దేశంలోకి పసిడిని దొంగచాటుగా తేవడాన్ని (స్మగ్లింగ్) నిరోధించేందుకు, దిగుమతులపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించాలనే డిమాండ్ వ్యాపార సంఘాల నుంచి కేంద్రానికి చేరింది. దీనిపై జులై 5న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో తప్పనిసరి చర్య లుంటాయనే వార్తలు విపణిలో ఉన్నాయి. కనీసం 3-4 శాతమైనా తగ్గింపు ఉంటుందని అంచనా వేసుకుంటున్నారు. ఒక పక్క అమ్మకాలు లేనందున, పెట్టుబడి భారం అధికమైందని, కస్టమ్స్ సుంకం తగ్గితే, మరింత తగ్గించి విక్రయించాల్సి వస్తుందనే భావనతో, బులియన్ వ్యాపారులు నగదు లభ్యత కోసం ఇప్పుడే తగ్గించి విక్రయిస్తున్నారని వ్యాపార సంఘాల ప్రతినిధులు 'ఈనాడు'కు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో చూపుతున్న విలువ కంటే తక్కువకే దొరుకుతోందని, అయినా కొనుగోళ్లు బాగా తక్కువగా ఉన్నాయని తెలిపారు. వర్షాలు కూడా అంతంత మాత్రంగా ఉండటంతో, ఈసారి పండుగల సీజన్‌లోనూ గ్రామీణ గిరాకీ ఎలా ఉంటుందోనన్న సందేహం వ్యాపారుల్లో నెలకొంది. ముంబయిలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని సమాచారం.

స్మగ్లింగ్ నిరోధిస్తేనే..

ప్రపంచంలోనే పసిడికి అధిక గిరాకీ లభించే దేశం మనది. దేశీయ అవసరాల్లో అత్యధికం దిగుమతులపైనే ఆధారపడుతున్నందున, విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా వెచ్చించాల్సి వస్తోంది. ఇందువల్ల కరెంటు ఖాతా లోటు పెరుగుతోందనే భావనతో, దిగుమతులు తగ్గించేందుకు కస్టమ్స్ సుంకాన్ని 10 శాతానికి పెంచారు. దీనికి అదనంగా 3 శాతం జీఎస్‌టీ కలిపితే, 13 శాతం సుంకాలు అవుతున్నాయి. అందువల్ల కిలోబంగారం ధర మన దేశం కంటే దుబాయి వంటి దేశాల్లో రూ.4 లక్షలు తక్కువగా ఉంటోంది. అక్కడకు వెళ్లివచ్చేందుకు, విమాన టికెట్ రూ.25,000 మేరే ఉండటం, ఇతర ఖర్చులు, కలుపుకున్నా, కిలోకు రూ.3 లక్షలు మిగులుతుండటంతో, దొంగచాటుగా తేవడం పెరిగింది. ఫలితంగా దేశంలోకి అధికారికంగా దిగుమతి అవుతున్న పసిడి మొత్తం తగ్గుతోంది. 2018లో చూస్తే దేశీయ పసిడి వినియోగం 1.5 శాతం తగ్గి 760.4 టన్నులకు చేరింది. పదేళ్ల సగటు వినియోగం 838 టన్నుల కంటే బాగా తక్కువగా నమోదవడం గమనార్హం. ధరలు ఇలానే ఉంటే, ఈ ఏడాది వినియోగం మరో 10 శాతం తగ్గవచ్చనే అంచనాను వ్యాపారులు వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల సుంకాల భారం తగ్గించి, పూర్తిగా అధికారిక విక్రయాలు జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే, పరిశ్రమకు మేలు కలుగుతుందని పేర్కొంటున్నారు.

పసిడి క్రయ, విక్రయాల్లో అక్రమాలు తగ్గాలంటే తక్షణ చర్యలు అవసరమని వ్యాపార సంఘాలు ప్రభుత్వానికి నివేదించాయి.

- ప్రస్తుతం రూ.2 లక్షల వరకు పసిడిని నగదుతో కొనే వీలుంది. దీన్ని పూర్తిగా పరిహరించి, ఆన్‌లైన్ నగదు బదిలీ/కార్డులు/చెక్‌ల ద్వారా మాత్రమే చెల్లింపునకు అవకాశం కల్పిస్తే పారదర్శకత పెరుగుతుంది.
- సుంకాల భారాన్ని 5 శాతానికి పరిమితం చేస్తే,

ఏం చేస్తే మేలు?

విదేశాలకు, మన విపణికి పెద్ద తేడా లేనందున స్మగ్లింగ్ గణనీయంగా తగ్గి, అధికారిక అమ్మకాలు పెరుగుతాయి. ఫలితంగా ప్రభుత్వానికి ఆదాయం రూపేణ నష్టం ఉండదు. ప్రభుత్వం ఈ విషయమై కచ్చితంగా నిర్ణయం తీసుకోవాలని పసిడి విక్రేతల సంఘాలన్నీ కోరుతున్నాయి.

- పసిడి స్క్రాప్‌ను మన దేశంలోకి దిగుమతి చేసుకుని, శుద్ధిచేసి, బిస్కెట్లుగా మారుస్తారు. డోర్‌టుడోర్‌గా వ్యవహరించే ఈ పద్ధతి కోసం 8 నామినేటెడ్ పెద్ద ఏజెన్సీలకు దిగుమతి సుంకంలో 0.7% మినహాయింపు ఇస్తున్నారు. దీంతో ఇతర వ్యాపారులకు, వీరికి కిలోకు ధరలో రూ.28,000 వరకు తేడా వస్తోంది. ఇందువల్ల చిన్న వ్యాపారులు నష్టపోతున్నారని అంటున్నారు. ఈ విషయంలోనూ చర్యలు అవసరమని కోరుతున్నారు.

సహకార ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న హిల్లేమ్యాన్ లేబొరేటరీస్ సీఈఓ డాక్టర్ దవిందర్ గిల్, భారత్ బయోటెక్ సీఎండీ డాక్టర్ కృష్ణ ఎల్ల

భారత్ బయోటెక్ నుంచి కలరా వ్యాక్సిన్

- అభివృద్ధి, తయారీకి హిల్లేమ్యాన్ ల్యాబ్స్‌తో ఒప్పందం
- అందుబాటు ధరల్లో విడుదలకు సన్నాహాలు

ఈనాడు, హైదరాబాద్: ఔషధ పరిశోధనలకు సంబంధించి అగ్రగామి సంస్థల్లో ఒకటైన హిల్లేమ్యాన్ లేబొరేటరీస్‌తో హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సాంకేతిక సహకార ఒప్పంద కుదుర్చుకుంది. దీని ప్రకారం 'హిల్‌కాల్' కలరా వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ అభివృద్ధి చేస్తుంది. ఆ వ్యాక్సిన్ తయారీ, వాణిజ్యీకరణ కార్యకలాపాల్లోనూ భాగస్వామి అవుతుంది. అత్యాధునాతన కలరా వ్యాక్సిన్‌ను అందుబాటు ధరల్లో ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ఈ భాగస్వామ్యం వీలుకల్పిస్తుందని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ పేర్కొంది.

పేద దేశాల్లో కలరా వ్యాధి తీవ్రత ఎంతో ఎక్కువ. 'వైబ్రియో కలరా' అనే సూక్ష్మజీవి వల్ల కలరా వ్యాధి సోకుతుంది. ఇది ఎంతో ప్రాణాంతక వ్యాధి. దక్షిణాసియా, ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా కలరా బాధితులు ఉంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) లెక్కల ప్రకారం ఏటా 95,000 మంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. మనదేశంలోనూ కలరా వ్యాధి తీవ్రత అధికంగానే ఉంది. అందుకే నోటి ద్వారా తీసుకునే కలరా వ్యాక్సిన్‌ను డబ్ల్యూహెచ్‌ఓ సిఫార్సు చేస్తోంది. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా కలరా వ్యాధి తీవ్రతను 90 శాతం మేరకు తగ్గించాలనేది డబ్ల్యూహెచ్‌ఓ లక్ష్యం. 'హిల్‌కాల్' కలరా వ్యాక్సిన్‌ను స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో ఆవిష్కరించారు. తదుపరి దీన్ని హిల్లేమ్యాన్ లేబొరేటరీస్ అభివృద్ధి చేసింది. ఈ వ్యాక్సిన్ ప్రయోగాలు బంగ్లాదేశ్‌లో నిర్వహించారు. దీని తదుపరి అభివృద్ధి ప్రక్రియను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ చేపడుతుంది. అందుకు వీలుగా హిల్లేమ్యాన్ లేబొరేటరీస్ ఈ సంస్థతో వ్యాక్సిన్ అభివృద్ధి, తయారీ ఒప్పందం కుదుర్చుకుంది.

5 కోట్ల డోసుల సామర్థ్యం ఉంది

'హిల్‌కాల్' కలరా వ్యాక్సిన్ తయారీలో ఈ ఒప్పందం ఎంతో కీలక ముందడుగు అని భారత్ బయోటెక్ వైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) డాక్టర్ కృష్ణ ఎల్ల పేర్కొన్నారు. తమకు 5 కోట్ల డోసుల వ్యాక్సిన్ తయారీ సామర్థ్యం ఉన్నట్లు చెప్పారు. కలరా వ్యాక్సిన్‌కు డబ్ల్యూహెచ్‌ఓ ప్రీ-క్వాలిఫికేషన్ సంపాదించాక ప్రపంచ వ్యాప్తంగా సరఫరా చేస్తామని, తద్వారా ఎంతో మందికి దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు అవుతుందని వివరించారు. భారత్ బయోటెక్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ఆసక్తికర ఫలితాలు ఇస్తుందని ఆశిస్తున్నట్లు హిల్లేమ్యాన్ లేబొరేటరీస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) డాక్టర్ దవిందర్ గిల్ అభిప్రాయపడ్డారు. గావి (గ్లోబల్ అలియన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్) లోని 50 దేశాలకు కలరా వ్యాధి పెద్ద సమస్యగా ఆయన పేర్కొన్నారు.

ఎల్‌జీ డబ్ల్యు స్మార్ట్ ఫోన్లు

- రూ.8,000-15,000 శ్రేణిలో
- జులై నుంచి విక్రయాలు అమెజాన్‌లో

దిల్లీ: కొరియా సంస్థ ఎల్‌జీ కొత్తగా డబ్ల్యు శ్రేణి స్మార్ట్‌ఫోన్లను ఆవిష్కరించింది. వీటిని రూ.8,000-15,000 శ్రేణిలో లభించే 5 రకాల ఫోన్లను దేశీయంగా తయారు చేస్తున్నామని, ఆన్‌లైన్ పోర్టల్ అమెజాన్ డాట్ ఇన్‌లోనే విక్రయిస్తామని ప్రకటించింది. డిసెంబరులోపు 10 లక్షల ఫోన్లు విక్రయించాలనేది సంస్థ లక్ష్యమని ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా వ్యాపారాధిపతి (మొబైల్) అద్వైత్ వైద్య తెలిపారు. భారత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఫోన్లను తొలిసారిగా ఇక్కడే ఆవిష్కరించినట్లు వెల్లడించారు. వీటిలో 2 ఫోన్లు జులై నుంచి, ఒక ఫోన్ ఆగస్టు నుంచి, మరో 2 మోడళ్ల విక్రయాలు దీపావళి సమయంలో ప్రారంభిస్తామని వివరించారు. యువతను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన డబ్ల్యు30, డబ్ల్యు 30 ప్రో స్మార్ట్‌ఫోన్లలో 3 కెమేరాలుంటాయని, అందుబాటు ధర ఆకర్షణీయమని తెలిపారు.

స్థిరాస్తిలోకి రూ.28,000 కోట్ల పీఈ పెట్టుబడులు: కొల్లియర్స్

దిల్లీ: ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు స్థిరాస్తి విపణిలోకి ప్రైవేటు ఈక్విటీ (పీఈ) పెట్టుబడులు 3.9 బిలియన్ డాలర్ల (సుమారు రూ.28,000 కోట్లు) మేర వచ్చినట్లు ప్రోపర్టీ కన్సల్టెంట్ కొల్లియర్స్ ఇంటర్నేషనల్ నివేదిక వెల్లడించింది. ప్రధానంగా వాణిజ్య, గిడ్డంగుల ప్రాజెక్టులోకి అధిక మొత్తంలో నిధులు వచ్చినట్లు పేర్కొంది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ పెట్టుబడులు 28 శాతం అధికం కావడం గమనార్హం. భారత్‌లో ప్రీమియం కార్యాలయాల స్థలాలు, రిటైల్ ప్రోపర్టీస్, గిడ్డంగుల విభాగాలపై సంస్థాగత మదుపర్లకు నమ్మకం బాగా పెరుగుతోందనడానికి పీఈ పెట్టుబడులే నిదర్శనమని సదరు కన్సల్టెంట్ సంస్థ అభిప్రాయపడింది. 'స్థిరాస్తి విపణిలోకి విదేశీ నిధులు దండిగా వస్తున్నాయి. అలాంటి మదుపర్ల నుంచి ఈ ఏడాది పెట్టుబడులు 28 శాతం పెరిగాయి. వాణిజ్య కార్యాలయాల స్థలాల విభాగంలో వారు పెట్టుబడులు గుమ్మరిస్తున్నారని కొల్లియర్స్ నివేదిక వివరించింది. పీఈ పెట్టుబడుల్లో అధిక శాతం (27%) నిధుల్ని ముంబయి నగరం ఆకర్షించింది. 1.05 బిలియన్ డాలర్లు (రూ.7,350 కోట్లు) ఇక్కడకు వచ్చాయి. పుణె విషయానికొస్తే పీఈ పెట్టుబడులు పదింతలు పెరిగి, 237 మిలియన్ డాలర్లకు (సుమారు రూ.1,650 కోట్లు) చేరాయి.

డేటా భారత్‌లోనే భద్రపరచాలి

చెల్లింపుల సంస్థలకు ఆర్‌బీఐ స్పష్టీకరణ

ముంబయి: చెల్లింపులకు సంబంధించిన మొత్తం సమాచారం (డేటా) భారత్‌లో మాత్రమే నిల్వ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) స్పష్టం చేసింది. ఒకవేళ విదేశాల్లో ప్రాసెసింగ్ చేసిన పక్షంలో ఆ డేటాను 24 గంటల్లోగా భారత్‌కు తెప్పించాలని పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్ల (పీఎస్‌ఓలు)కు తెలిపింది. అమెరికా మంత్రి మైక్ పాంపో భారత సందర్శనలో ఉన్న సమయంలో, ఈ విషయాలను ఎఫ్‌ఏక్యూ (తరచూ అడిగే ప్రశ్నల) రూపంలో ఆర్‌బీఐ వెలువరచడం విశేషం. చెల్లింపుల వ్యవస్థకు సంబంధించిన మొత్తం డేటాను అందరు సిస్టమ్ ప్రొవైడర్లు 6 నెలల్లోగా భారత్‌లోనే నిల్వ చేయాలని గతేడాది ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎఫ్‌ఏక్యూలో భాగంగా ఆర్‌బీఐ ఇంకా ఏం చెప్పిందంటే..

- భారత్ వెలుపల చెల్లింపు లావాదేవీల ప్రాసెసింగ్‌పై ఎటువంటి నిషేధం లేదు. కానీ ప్రాసెసింగ్ తర్వాత ఆ డేటాను భారత్‌లో మాత్రమే నిల్వ చేయాలి. మొత్తం లావాదేవీల వివరాలు ఆ డేటాలో భాగంగా ఉండాలి.
- ప్రాసెసింగ్‌ను విదేశాల్లో జరిపిన పక్షంలో 24 గంటల్లోగా లేదా ఒక పని దినంలోగా ఏది ముందైతే అది పద్ధతిలో ఆ డేటాను భారత్‌కు తెప్పించాలి.
- ప్రాసెసింగ్‌కు సంబంధించిన ఎటువంటి కార్యకలాపాలైనా.. అంటే ఛార్జ్‌బ్యాక్ వంటివి ఉంటే ఏ సమయంలోనైనా భారత్‌లో నిల్వ చేసిన డేటా నుంచి తీసుకోవచ్చు.
- లావాదేవీలకు సంబంధించిన మొత్తం వివరాలు, సమాచారం అన్నీ కూడా డేటాలో భాగమే. ఇందులో వినియోగదారు సమాచారం (పేరు, మొబైల్ నెంబరు, ఇమెయిల్, ఆధార్, పాన్ తదితరాలు), చెల్లింపు సమాచారం (వినియోగదారు, విక్రయదారు ఖాతా వివరాలు), చెల్లింపు వివరాలు (ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లు..), లావాదేవీ సమాచారం (ఏ కంప్యూటర్ నుంచి ఏ కంప్యూటర్‌కు సమాచారం వెళుతోంది, సమయం, లావాదేవీ రెఫరెన్స్ సంఖ్య, లావాదేవీ మొత్తం..) వంటివన్నీ ఉంటాయి.
- డేటాను దేశం వెలుపల నిల్వ చేసుకోవడానికి అనుమతి ఉన్న బ్యాంకులు (ముఖ్యంగా విదేశీ బ్యాంకులు) మాత్రం యథావిధిగా తమ విధానాన్ని కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గూగుల్, మాస్టర్‌కార్డ్, వీసా, అమెజాన్‌లు డేటా స్థానికీకరణ వల్ల తమ వ్యయాలపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

బ్యాంకులకు ఎగవేతదార్ల ఆస్తుల సమాచారం

ఆదాయపు పన్ను విభాగానికి సీబీడీటీ ఆదేశం

దిల్లీ: రుణ ఎగవేతదార్లకు ఉచ్చు మరింత బిగిసేలా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు అడిగితే ఎగవేతదార్ల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల సమాచారాన్ని అందజేయాలని ఆదాయపు పన్ను (ఐటీ) విభాగానికి ఆదేశాలిచ్చింది. బకాయిల వసూలుకు తోడ్పడేందుకు ఎగవేతదార్ల చర, స్థిరాస్తుల సమాచారాన్ని కోరుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి చాలా వినతులు వచ్చాయని సీబీడీటీ తెలిపింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయి కార్యాలయాలన్నింటికీ పై విధమైన ఆదేశాలు బుధవారం జారీ చేసినట్లు పేర్కొంది. ఈ ఆదేశాల ప్రకారం పన్ను చెల్లింపుదార్లు దాఖలు చేసే ఆదాయపు పన్ను రిటర్న్‌ల (ఐటీఆర్) నుంచి ఈ సమాచారాన్ని బ్యాంకులకు ఆదాయపు పన్ను అధికారులు అందిస్తారు. కేవలం ఆస్తుల వివరాలే కాకుండా అవసరమైతే బ్యాంకు ఖాతాలు, ఎగవేతదారు నుంచి రుణాలు తీసుకున్న వారి వివరాలు ఇవ్వొచ్చని సీబీడీటీ వెల్లడించింది. ఐటీ చట్టంలోని సెక్షన్ 138(1)(బీ) ప్రకారం ఈ సమాచారాన్ని ఆదాయపు పన్ను విభాగం అందివ్వనుంది. దీని ప్రకారం ఫలానా వ్యక్తి సమాచారం కావాలంటూ ఐటీ ప్రిన్సిపల్ కమిషనర్ లేదా ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్‌కు దరఖాస్తు పెట్టుకుంటే, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమాచారాన్ని అందివ్వడం సబబేనని భావిస్తేనే ఆయన వివరాలు అందిస్తారు.

ఇవీ షరతులు

వార్షికాదాయం రూ.50 లక్షలు పైగా ఉన్న వ్యక్తులు లేదా హిందు అవిభాజ్య కుటుంబానికి (హెచ్‌యూఎఫ్) సంబంధించిన వివరాలను మాత్రమే ఐటీఆర్ ద్వారా ఆదాయపు పన్ను విభాగం తెలియజేస్తుందని సీబీడీటీ ఆదేశాల ప్రకారం తెలుస్తోంది. రుణ గ్రహీత, తనఖాదారు, హుండీదారుకు సంబంధించి మాత్రమే బ్యాంకులకు పన్ను అధికారులు వివరాలు అందిస్తారు. అలాగే ఈ సమాచారాన్ని అందించేటప్పుడు ఒక షరతు కూడా బ్యాంకులకు ఆదాయపు పన్ను విభాగం విధిస్తుంది. అదేమిటంటే.. రుణాల వసూలు నిమిత్తం మాత్రమే ఈ సమాచారాన్ని వాడుకోవాలి. వేరే సంస్థలకు, ఏజెన్సీలు, ఇతర వ్యక్తులకు దీనిని చేరవేయకూడదు.

ఎంఎస్ఎంఈలకు రూ.15,000 కోట్లు!

ఆర్‌బీఐకి యూకే సిన్హా కమిటీ సూచన

ముంబయి: సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి సంస్థలకు (ఎంఎస్ఎంఈలు) రూ.15,000 కోట్ల ఆర్థిక సాయం అందిస్తే వాటికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నియమించిన యూకే సిన్హా కమిటీ సిఫార్సు చేసింది. ఈ సాయం గనుక అందిస్తే ఎగుమతుల్లో 40 శాతానికి పైగా వాటా కలిగి ఉన్న ఎంఎస్ఎంఈలు మరింత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఎంఎస్ఎంఈ రంగంలో వృద్ధిని ప్రభావితం చేసే అనేక సవాళ్ల కారణంగా ఆర్థిక వ్యవస్థలో ఈ రంగం వాటా ప్రస్తుతం పరిమితంగా ఉందోందని 9 మంది సభ్యులతో కూడిన కమిటీ ఆర్‌బీఐకి మంగళవారం నివేదిక సమర్పించింది. ఎంఎస్ఎంఈ రంగానికి ఆర్థిక స్థిరత్వం చేకూర్చేందుకు దీర్ఘకాలిక పరిష్కారాలను సూచించాల్సిందిగా ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు 2018-19 ఆయిదో ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో (2018 డిసెంబరులో) ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ మేరకు ఏర్పాటు చేసిన యూకే సిన్హా కమిటీ ఆ రంగం ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిశీలించి, ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో నివేదిక అందించింది.

అందులో ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు ఏమిటంటే..

- ఎంఎస్ఎంఈ రంగంలో పెట్టుబడులు పెట్టే వెంచర్ క్యాపిటల్, ప్రైవేటు ఈక్విటీ సంస్థలకు మద్దతుగా రూ.10,000 కోట్లతో ప్రభుత్వ ప్రాయోజిత ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్ఓఎఫ్)ను ఏర్పాటు చేయాలి. సిడ్బీ సవరించిన నిబంధనల ప్రకారం, ఉత్పత్తి అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఇది తోడ్పడుతుంది.
- ఫ్యాక్టరింగ్‌పై నిషేధం, డంపింగ్ వంటి పరిస్థితులు చాలా ఎంఎస్ఎంఈలకు నిరర్థక ఆస్తుల్ని మిగుల్చుతున్నాయి. ఇలాంటి బాహ్య పరిస్థితుల్లో మార్పులున్న కష్టకాలంలోని యూనిట్లకు సాయం అందించేందుకు వీలుగా రూ.5,000 కోట్లతో బాధిత ఆస్తి నిధిని (డిస్ట్రెస్డ్ ఆసెట్ ఫండ్) ఏర్పాటు చేయాలి.
- ఎంఎస్ఎంఈలకు సూచించిన అంతర్గత పాలనా ప్రమాణాలకు సంబంధించిన స్వచ్ఛంద ధ్రువీకరణను పరిచయం చేయాలి.
- భారత ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కల్పన, ఆవిష్కరణ, ఎగుమతులు, ఆర్థిక వృద్ధి వంటి వాటిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎంఎస్ఎంఈలకు సంబంధించిన సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి సంస్థల అభివృద్ధి (ఎంఎస్ఎంఈడీ) చట్టం-2006లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సాయం చేయడంతో పాటు వాటి అభివృద్ధికి తోడ్పాటు అందించే అత్యున్నత ఆర్థిక సంస్థ సిడ్బీ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి వాటి ప్రోత్సాహం, అభివృద్ధికి దృష్టి సారించాలి.

సరైన ప్రణాళికతోనే 'విద్యుత్తు' ముందడుగు

టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్

దిల్లీ: విద్యుత్ వాహనాల (ఈవీ)కు మారడానికి మొత్తం వ్యవస్థ సంసిద్ధంగా ఉండేలా ప్రణాళిక అవసరమని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అందు కోసం బహుళ వార్షిక ప్రణాళిక అవసరమని అన్నారు. 2025 కల్లా అన్ని ద్విచక్ర వాహనాలు(150 సీసీ లోపు సామర్థ్యం గలవి), త్రిచక్ర వాహనాలు విద్యుత్‌తో నడిచేవే ఉత్పత్తి చేయాలన్న నీతి ఆయోగ్ ప్రతిపాదనను హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, టీవీఎస్ మోటార్, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా వంటి సంస్థలు వ్యతిరేకిస్తున్న విషయం విదితమే. 'ప్రభుత్వం, పరిశ్రమ కలిసి బహుళ వార్షిక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి. సామర్థ్యాలను, మౌలిక వసతులను సహకరించుకోవాలి. అప్పుడే అవరోధాలను తగ్గించుకోవడానికి వీలవుతుంద'ని చంద్రశేఖరన్ చెప్పుకొచ్చారు. మారుతీ సుజుకీ కూడా ఈవీలకు మారడం అనేది దీర్ఘకాల అంశమని.. స్వల్ప, మధ్యకాలంలో సీఎన్‌జీ వంటి ప్రత్యామ్నాయ ఇంధన సాంకేతికతలకు మద్దతు అందించాలని అభిప్రాయపడింది.

Eenadu epaper

భారత్‌తో సిరీస్ తర్వాత గేల్ వీడ్కోలు

మాంచెస్టర్: వెస్టిండీస్ డాషింగ్ ఓపెనర్ క్రిస్ గేల్ ప్రపంచకప్ తర్వాత భారత్‌తో జరగబోయే సిరీస్‌లో వీడ్కోలు చెప్పే అవకాశాలున్నాయి. ప్రపంచకప్ ముగిశాక రిటైర్ అవుతానని ముందే చెప్పిన గేల్.. తాజాగా తనకు మరో సిరీస్ ఆడాలని ఉందని అన్నాడు. "నా కెరీర్ ఇప్పుడే ముగియట్లేదు. మరిన్ని మ్యాచ్‌లు ఆడతాను. భారత్‌తో టెస్టు సిరీస్‌తో పాటు వన్డే, టీ20లు కూడా ఆడతాను. ప్రపంచకప్ తర్వాత నా ప్రణాళిక అదే" గేల్ పేర్కొన్నాడు. అయితే గేల్ నేరుగా తన ఆఖరి సిరీస్ భారత్‌తోనే అని చెప్పకపోయినా.. విండీస్ మీడియా మేనేజర్ ఫిలిప్ స్నూనర్ మాత్రం టీమ్ ఇండియా సిరీసే గేల్‌కు ఆఖరిదని స్పష్టం చేశాడు.

8 ప్రపంచకప్‌లో భారత్, వెస్టిండీస్ మ్యాచ్‌లు. ఐదు భారత్ నెగ్గితే.. వెస్టిండీస్ మూడు గెలిచింది.

మాకు ఆ జెర్సీలే కావాలి

లండన్: ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో పసుపు-నీలి రంగు జెర్సీలతో బరిలో దిగి విజయం సాధించడంతో అవి అదృష్ట జెర్సీలని శ్రీలంక నమ్ముతోంది. అందుకే వాటినే ధరించి మిగిలిన మ్యాచ్‌ల్లో ఆడాలని ఆ జట్టు నిర్ణయించింది. ఇందుకోసం లంక.. ఐసీసీ అనుమతి కూడా సంపాదించింది. సాధారణంగా ముదురు నీలం రంగు జెర్సీలను ధరించే శ్రీలంక ఆటగాళ్లు తర్వాత ఆడే మూడు మ్యాచ్‌ల్లో పసుపు, నీలి రంగు కలిసిన దుస్తుల్లో కనిపించనున్నారు. ప్రత్యేక విజ్ఞప్తి వల్ల శ్రీలంక ఈ జెర్సీలను ధరించేందుకు అనుమతి ఇస్తున్నామని ఐసీసీ పేర్కొంది.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	టై/ర	పా	నె.రేటు
ఆస్ట్రేలియా	7	6	1	0	12	+0.906
న్యూజిలాండ్	7	5	1	1	11	+1.028
భారత్	5	4	0	1	9	+0.809
ఇంగ్లాండ్	7	4	3	0	8	+1.051
బంగ్లాదేశ్	7	3	3	1	7	−0.133
పాకిస్థాన్	7	3	3	1	7	−0.976
శ్రీలంక	6	2	2	2	6	−1.119
వెస్టిండీస్	6	1	4	1	3	+0.190
దక్షిణాఫ్రికా	7	1	5	1	3	−0.324
అఫ్గానిస్థాన్	7	0	7	0	0	−1.634

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, పా: పాయింట్లు, నె: నెట్ రన్‌రేట్

ఛాంపియన్

126 భారత్, వెస్టిండీస్ ఆడిన వన్డేలు. భారత్ 59 గెలిస్తే.. విండీస్ 62 నెగ్గింది. రెండు మ్యాచ్‌లు టై కాగా.. మూడింట్లో ఫలితం తేలలేదు.

అజేయమే.. అయినా ఆందోళనే!

నేడు వెస్టిండీస్‌తో భారత్ పోరు

వదలని నెం.4, మిడిల్ సమస్య

మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

టోర్నీలో ఇప్పటిదాకా ఓటమే లేదు. ఆడిన మ్యాచ్‌లన్నింట్లోనూ విజయాలే. మరే జట్టుకూ తలవంచని, ఇప్పటికే సెమీస్ చేరిన ఆస్ట్రేలియాను సైతం సులువుగానే ఓడించేశారు. సెమీస్ బెర్తు సమీపంలోనే కనిపిస్తోంది. అయినా కూడా టీమ్‌ఇండియా కాస్త కంగారుగానే ఉంది. దీర్ఘ కాలంగా వేధిస్తున్న నంబర్ 4, మిడిలార్డర్ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ఫిట్‌నెస్ తలనొప్పులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ వ్యవధిలో నాలుగు మ్యాచ్‌లు ఆడబోతున్న టీమ్‌ఇండియా కొంచెం జాగ్రత్తగా ఆడి సెమీస్ బెర్తు ఖరారు చేసుకోవాలి. ఆలోపు ఆత్మవిశ్వాసం దెబ్బ తినకుండా చూసుకోవాలి. సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పసికూన అఫ్గానిస్థాన్ పరీక్షకు గురి చేసిన నేపథ్యంలో ప్రమాదకర వెస్టిండీస్‌తో గురువారం కోహ్లీసేన ఎలా ఆడుతుందన్నది ఆసక్తికరం. ప్రత్యర్థి ఎవరైనా సరే.. తక్కువగా అంచనా వేస్తే ఎంత ప్రమాదమో గత మ్యాచ్‌లో అనుభవమైంది కనుక కరీబియన్ జట్టుతో అప్రమత్తంగా ఉండాల్సిందే.

మాంచెస్టర్

వాళ్లతో జాగ్రత్త

ఆరు మ్యాచ్‌ల్లో ఒక్కటే నెగ్గి మూడే పాయింట్లతో ఉన్న వెస్టిండీస్ సెమీస్ చేరే అవకాశాలు చాలా తక్కువే. కానీ హిట్టర్లు, ప్రతిభావంతులైన ఫాస్ట్‌బౌలర్లతో నిండిన ఆ జట్టు ఎప్పుడూ ప్రమాదకరమే. ఇప్పుడా జట్టు సెమీస్ చేరాలంటే తెగించి ఆడాలి. కాబట్టి పోరాడితే పోయేదేముంది అన్నట్లుగా ఆ జట్టు హిట్టర్లు ఆడ్డదిడ్డంగా ఆడే ప్రయత్నం చేయొచ్చు. మొన్న న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో పూర్తిగా ఆశలు అడుగంటిన సమయంలో బ్రాత్‌వైట్ ఎంత గొప్పగా పోరాడాడో తెలిసిందే. అలాంటి హిట్టర్లు, పోరాట యోధులు కరీబియన్ జట్టులో చాలామందే ఉన్నారు. గేల్, హోప్, పూరన్, హెట్‌మయర్, బ్రాత్‌వైట్ వీళ్లందరితోనూ ప్రమాదమే. ఇక బౌలింగ్‌లో సీనియర్ కీమర్ రోచ్‌తో పాటు కాట్రెల్, ఒషానె థామస్ లాంటి యువ ఫాస్ట్‌బౌలర్లతో అప్రమత్తంగా ఉండాల్సిందే. కెప్టెన్ హోల్డర్ బ్యాటుతో, బంతితో సత్తా చాటగలడు.

ఆ ఇద్దరిలో ఒకరేనా?

భారత్ ఇప్పుడో తీయటి తలనొప్పి ఎదుర్కొంటోంది. బుమ్రాకు జోడీగా రెండో ఫాస్ట్‌బౌలర్‌గా ఎవరికి ఎంచుకోవాలనేదే ఆ తలనొప్పి. ఫామ్‌లో ఉన్న షమిని కాదని.. ఇంగ్లాండ్ పరిస్థితుల్ని బాగా సద్వినియోగం చేసుకోగలడని భువనేశ్వర్‌ను తొలి మూడు మ్యాచ్‌ల్లో ఆడించింది భారత్. అతను బాగానే రాణించాడు. అయితే పాక్‌తో మ్యాచ్‌లో గాయపడి అర్ధంతరంగా తప్పుకున్న భువి స్థానంలో గత మ్యాచ్‌కు షమిని ఎంచుకున్నారు. అతను చక్కటి ప్రదర్శన చేశాడు. హ్యాట్రిక్‌తో అదరగొట్టాడు. మరి వెస్టిండీస్ మ్యాచ్‌కు ఈ ఇద్దరిలో ఎవరిని ఎంచుకుంటారన్నది ఆసక్తికరం. మాంచెస్టర్‌లో వాతావరణాన్ని బట్టి చూస్తే ఒక స్పిన్నర్‌ను తగ్గించుకుని.. షమి, భువిలిద్దరినీ ఆడించాలన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మరి కోహ్లి ఏం చేస్తాడో చూడాలి.

వర్షం ముప్పు తక్కువే

పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్‌కు అతి ధ్యమిచ్చిన ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియమే వెస్టిండీస్‌తో పోరుకు వేదిక కాబోతోంది. పాక్‌తో మ్యాచ్‌కు ముందు వరుణుడు ఎంతగా భయపెట్టాడో తెలిసిందే. గురువారం వరుణుడి ప్రభావం ఉండకపోవచ్చని వాతావరణ శాఖ అంటున్నప్పటికీ.. మాంచెస్టర్‌లో రెండు మూడు రోజులుగా వర్షం పడుతుండటంతో ఆందోళన కలిగించే అంశం.

పిచ్: ఓల్డ్‌ట్రాఫోర్డ్ మైదానం మామూలుగా బ్యాటింగ్‌కే అనుకూలం. ఇక్కడ పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 336 పరుగులు చేయడం గమనార్హం. అయితే మ్యాచ్ రోజు మబ్బులు కమ్మి ఉండొచ్చని అంచనా. ఆ పరిస్థితుల్లో పేసర్ల ప్రభావం ఎక్కువ ఉండొచ్చు.

మిడిల్ గండం దాటేనా?

ప్రపంచకప్ అరంభానికి ముందు టోర్నీలో టీమ్‌ఇండియా అవకాశాల గురించి చర్చ జరిగిన ప్రతి సారీ అందరూ ఆందోళన వ్యక్తం చేసింది బ్యాటింగ్‌లో నాలుగో స్థానం, మిడిలార్డర్ గురించే. కీలకమైన నాలుగో స్థానానికి తగ్గ ఆటగాడిని తయారు చేసుకోకుండానే ప్రపంచకప్‌కు వచ్చింది టీమ్‌ఇండియా. చివరికి ఓపెనర్ అయిన రాహుల్‌ను ఆ స్థానంలో ఆడించింది. కానీ ధావన్ గాయపడటంతో నాలుగో స్థానంపై మళ్లీ అయోమయం నెలకొంది. ఆ స్థానంలో విజయ్ శంకర్‌ను ఆడిస్తే.. అతను న్యాయం చేయలేకపోతున్నాడు. పేరుకు అతను బ్యాటింగ్ ఆల్‌రౌండర్. ఆస్ట్రేలియా స్మిత్‌ను, ఇంగ్లాండ్ మోర్గాన్‌ను, న్యూజిలాండ్ రాస్ టేలర్‌ను ఆడిస్తున్నాయి నాలుగులో. అంత ముఖ్యమైన స్థానంలో ఇప్పటిదాకా 11 వన్డేలాడి ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయని శంకర్‌ను దించుతోంది భారత్. అవకాశాల్ని అతను సద్వినియోగం చేసుకోలేకపోతుండటంతో విమర్శలు చెలరేగుతున్నాయి. పాక్‌పై బ్యాటింగ్‌లో విఫలమైనా.. పరిస్థితులు కలిసొచ్చి రెండు కీలక వికెట్లు తీయడంతో శంకర్‌ను తర్వాతి మ్యాచ్‌కూ కొనసాగించారు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లో అతను బ్యాటుతో రాణించలేదు. బౌలింగ్‌లో అతడికి అవకాశమే దక్కలేదు. అతడి బదులు కార్తీక్ లేదా పంత్‌ల్లో ఒకరిని ఎంచుకోవాలన్న డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. గత మ్యాచ్‌లో ధోని బ్యాటింగ్ కూడా విమర్శల పాలైంది. కఠిన పరిస్థితుల్లో మిడిలార్డర్ ఏమాత్రం నిలుస్తుందో అన్న అనుమానాలు గత మ్యాచ్‌లో నిజమయ్యాయి. జాదవ్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడినా.. వికెట్ల మధ్య పరుగుతో ఫిట్‌నెస్‌పై సందేహాలు రేకెత్తించాడు. పాండ్య తేలిపోయాడు. విండీస్‌తో మ్యాచ్‌లో అయినా మిడిలార్డర్ జోరందుకుని జట్టులో ఆందోళన తగ్గిస్తుందేమో చూడాలి.

50 హార్దిక్ పాండ్యకు గురువారం నాటి మ్యాచ్ 50వ వన్డే. ఇంకో ఇద్దరిని బౌట్ చేస్తే 50 వికెట్ల క్లబ్‌లో చేరతాడు.

ఇంకో 61 పరుగులు చేస్తే వన్డేల్లో వెస్టిండీస్ టాప్‌స్కోరర్‌గా ఉన్న బ్రయాన్ లారా (10,405)ను క్రిస్ గేల్ (10345) అధిగమిస్తాడు.

61

విండీస్ భయపెట్టే జట్టు కాదు

హర్ష భోగ్లే

12థ్ మ్యాన్- అత్యవసర పరిస్థితులలో ఉపయోగపడతాడు
లిక్విడ్ ఫండ్స్ పెట్టుబడులు - అత్యవసరాల కోసం మెరుగైనవి
FRANKLIN TEMPLETON
9010340000 పంపి కాల్ బ్యాక్, iPhone X మరియు ఇతర బహుమతులు గెలుచుకునే అవకాశాన్ని పొందండి.
పెట్టుబడులకు ఆకర్షణీయ కొనడం.
మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. స్కీమ్‌కు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను జాగ్రత్తగా చదవండి.

భారత్‌ను అఫ్గానిస్థాన్ నిజంగా భయపెట్టింది. కానీ బౌలర్లు గట్టెక్కించారు. వెస్టిండీస్ జట్టు న్యూజిలాండ్‌కు చెమటలు పట్టించినా గెలవలేకపోయింది. అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్ భారత జట్టుకు మేలుకొలుపు. టోర్నీలో ఆ మ్యాచ్ వరకు భారత్ ఒత్తిడిని ఎదుర్కోలేదు. కొన్నిసార్లు భయం అప్రమత్తంగా ఉండేందుకు ఉపకరిస్తుంది. విండీస్ కొత్త బంతి బౌలర్లను రాహుల్ సమర్థంగా ఎదుర్కోగలిగితే భారత్ భారీ స్కోరు సాధించవచ్చు. వెస్టిండీస్ ప్రమాదకర జట్టు. 50 ఓవర్లు ఆడగలిగే సంకల్పం వారిలో ఉందా అన్నది ప్రశ్న. విండీస్ కాస్త ఆందోళన కలిగించే జట్టే. కానీ భయపెట్టే జట్టు కాదు.

వన్డేల్లో భారత్ నం.1

లండన్: ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానం సాధించింది. ప్రపంచకప్‌లో ఓటమి ఎరుగకుండా సాగుతున్న టీమ్‌ఇండియా 123 పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. టెస్టుల్లోనూ టీమ్‌ఇండియా నంబర్‌వన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. శ్రీలంక, ఆస్ట్రేలియా చేతిలో ఓడిన ఇంగ్లాండ్ (122) రెండు రేటింగ్ పాయింట్లు కోల్పోవడంతో భారత్ దాన్ని వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరింది. న్యూజిలాండ్ (116) మూడో స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా (112), దక్షిణాఫ్రికా (109) తర్వాత ర్యాంకులో నిలిచాయి.

గట్టి పోటీ తప్పదు

జాక్ కలిస్

ప్రపంచకప్‌లో మిగతా జట్ల కంటే భారత్ ఇంకా 2 మ్యాచ్‌లు వెనకుంది. సెమీస్‌కు మరింత పక్కాగా సన్నద్ధమయ్యేందుకు ఈ పరిణామం కోహ్లి సేనకు దోహదం చేస్తుంది. ఐతే వెంట వెంటనే మ్యాచ్‌లు ఆడటం ఆటగాళ్ల గాయాలకు దారితీస్తుంది. కొన్నేళ్ల క్రితం వెస్టిండీస్‌ను సులువుగా ఓడించేవాళ్లం. హోల్డర్ సారథ్యంలో ప్రస్తుత కరీబియన్ జట్టు విన్నంగా ఉంది. భారత్‌కు గట్టి పోటీనివ్వడం ఖాయం. ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాది పేలవ ప్రదర్శనే. ఈ వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటే మంచిదే. పూర్తిగా మారాల్సిన అవసరం లేదు. ఆలోచన విధానం మారితే చాలు. దక్షిణాఫ్రికా తర్వాతి పోరు శ్రీలంకతో. ఈ మ్యాచ్ దక్షిణాఫ్రికాకు నామమాత్రం కాగా శ్రీలంకకు అత్యంత కీలకం. ఇంగ్లాండ్‌పై అద్భుత విజయం తర్వాత శ్రీలంక జోరు మీదుంది. ఈ గెలుపు శ్రీలంక ఆశల్ని సజీవంగా ఉంచడంతో పాటు ప్రపంచకప్ సమీకరణాల్ని మార్చేసింది. నాలుగు సెమీస్ బెర్తులు కొలిక్కి వచ్చినట్టేనని గతవారం అనుకున్నా. ఇంగ్లాండ్ వైఫల్యాన్ని ఊహించలేదు. ఆ జట్ల సెమీస్ చేరుతుందా అన్నది చూడాలి!

THE ULTIMATE INVERTER BATTERY
EXIDE INVATUBULAR

ప్రపంచకప్‌లో టెన్నిస్ భామ

లార్డ్స్: ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా టెన్నిస్ భామ ఆష్లీ బార్టీ తళుక్కున మెరిసింది. ఇటీవల ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ విజేతగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య లార్డ్స్‌లో జరిగిన మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించింది. మ్యాచ్ ముగిశాక ఈ ప్రపంచ మహిళల నం.1 డ్రైస్సింగ్ గదిలో ఆటగాళ్లతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించింది. టెన్నిస్ కెరీర్ నుంచి మధ్యలో రెండేళ్ల విరామం తీసుకున్న బార్టీ క్రికెటర్‌గా అవతారమెత్తి మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో ఆడిన సంగతి తెలిసిందే.

కివీస్‌కు పాక్ పంచ్

న్యూజిలాండ్ జోరుకు బ్రేక్. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన పాకిస్థాన్.. టోర్నీలో మూడో విజయంతో సెమీ ఫైనల్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. షహీన్ అఫ్రిది సంచలన బౌలింగ్‌కు బాబర్ అజామ్ సూపర్ శతకం తోడవగా పాక్.. ఈ ప్రపంచ కప్‌లో కివీస్‌కు తొలి పరాజయాన్ని రుచిచూపించింది. ఇక టోర్నీలో అజేయ జట్టు భారత్ మాత్రమే.

చాంపియన్స్

- అజామ్ సెంచరీ
- మెరిసిన షహీన్
- న్యూజిలాండ్‌కు తొలి ఓటమి

బర్మింగ్‌హామ్

పాకిస్థాన్ అదరగొట్టింది. భారత్ చేతిలో పరాజయం తర్వాత వరుసగా రెండో విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో పాక్ 6 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. షహీన్ అఫ్రిది (3/28) విజృంభించడంతో మొదట కివీస్ 6 వికెట్లకు 237 పరుగులే చేయగలిగింది. నీషమ్ (97 నాటౌట్; 112 బంతుల్లో 5×4, 3×6), గ్రాండ్‌హోమ్ (64; 71 బంతుల్లో 6×4, 1×6) గొప్పగా పోరాడకుంటే ఆ జట్టు చాలా తక్కువ స్కోరుకే కుప్పకూలేది. బాబర్ అజామ్ (101 నాటౌట్; 127 బంతుల్లో 11×4), హారిస్ సోహైల్ (68; 76 బంతుల్లో 5×4, 2×6)ల అదిరే బ్యాటింగ్‌తో లక్ష్యాన్ని పాకిస్థాన్ 49.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి అలవోకగా చేదించింది.

టోర్నీలో ఐదు విజయాలతో సెమీస్‌కు చేరువలో ఉన్న న్యూజిలాండ్‌కు ఇదే తొలి ఓటమి.

మెరిసిన అజామ్: లక్ష్యం పెద్దదేమీ కాదు. కానీ సాధారణంగా చేదనలో అంత సౌకర్యంగా కనిపించని పాకిస్థాన్.. మూడో ఓవర్లోనే ఓపెనర్ ఫకర్ జమాన్ (9) వికెట్‌ను కోల్పోయింది. 11వ ఓవర్లో ఇమాముల్ హక్ (19) ఔటయ్యేటప్పటికి స్కోరు 44 పరుగులే. ఒత్తిడి పెంచేందుకు కివీస్‌కు చక్కని అవకాశం. కానీ అద్భుతంగా బ్యాటింగ్ చేసిన బాబర్ అజామ్ పాక్ ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచాడు. చక్కని షాట్లతో అలరించాడు. హఫీజ్ (32)తో మూడో వికెట్‌కు 76 పరుగులు జోడించడం ద్వారా ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన అతడు.. షామ్‌ను కొనసాగించిన హారిస్ సోహైల్‌తో కలిసి కివీస్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నాడు. అతడితో నాలుగో వికెట్‌కు 126 పరుగులు జోడించి పాక్ విజయాన్ని ఖాయం చేశాడు.

అదుపన్న నీషమ్: న్యూజిలాండ్‌కు నీషమే ఆపద్బాంధవుడు. పాక్ బౌలర్ల దాటికి ఓ దశలో 83 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాలోకి కూరుకుపోయిన జట్టును అతడు ఆదుకున్నాడు. గ్రాండ్‌హోమ్‌తో ఆరో వికెట్‌కు 132 పరుగులు జోడించి కివీస్‌కు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌ను ఆమిర్ రెండో ఓవర్లోనే దెబ్బతీశాడు. ఓపెనర్ గప్టిల్ (5)ను అతడు బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత యువ పేసర్ షహీన్ అఫ్రిది విజృంభించి కివీస్ వెన్ను విరిచాడు. తన వరుస ఓవర్లలో మన్రో (12), టేలర్ (3)ను వెనక్కి పంపిన అతడు.. ఇన్నింగ్స్ 13వ ఓవర్లో లేథమ్ (1)నూ ఔట్ చేశాడు. కాసేపు పతనాన్ని అడ్డుకున్న కెప్టెన్ విలియమ్సన్ (41; 69 బంతుల్లో 4×4) ఇన్నింగ్స్‌ను కుదుటపరిచే ప్రయత్నం చేశాడు. కానీ నీషమ్‌తో ఐదో వికెట్‌కు 37 పరుగులు జోడించిన అతణ్ని లెగ్ స్పిన్నర్ షాదాబ్ ఖాన్ (1/43) ఔట్ చేశాడు. ఆ దశలో నీషమ్ దృఢ సంకల్పంతో ఆడాడు. గ్రాండ్‌హోమ్‌తో ఒక్కో పరుగే జోడిస్తూ ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. గ్రాండ్‌హోమ్ కూడా చక్కగా బ్యాటింగ్ చేశాడు. పాక్ బౌలర్లు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చివరికి 48వ ఓవర్లో గ్రాండ్‌హోమ్ రనౌట్‌తో ఈ భాగస్వామ్యానికి తెరపడింది. శాంట్నర్ (5 నాటౌట్)తో అభేద్యమైన ఏడో వికెట్‌కు నీషమ్ 22 పరుగులు జోడించాడు.

షహీన్ అఫ్రిది (3/28)

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: గప్టిల్ (బి) ఆమిర్ 5; మన్రో (సి) హారిస్ (బి) షహీన్ అఫ్రిది 12; విలియమ్సన్ (సి) సర్ఫ్‌రాజ్ (బి) షాదాబ్ 41; రాస్ టేలర్ (సి) సర్ఫ్‌రాజ్ (బి) షహీన్ అఫ్రిది 3; లేథమ్ (సి) సర్ఫ్‌రాజ్ (బి) షహీన్ అఫ్రిది 1; నీషమ్ నాటౌట్ 97; గ్రాండ్‌హోమ్ రనౌట్ 64; శాంట్నర్ నాటౌట్ 5; ఎక్స్‌ట్రాలు 9 **మొత్తం:** (50 ఓవర్లలో 6 వికెట్లకు) **237**

వికెట్ల పతనం: 1-5, 2-24, 3-38, 4-46, 5-83, 6-215

బౌలింగ్: హఫీజ్ 7-0-22-0; ఆమిర్ 10-0-67-1; షహీన్ అఫ్రిది 10-3-28-3; ఇమాద్ వసీమ్ 3-0-17-0; షాదాబ్ ఖాన్ 10-0-43-1; వాహబ్ రియాజ్ 10-0-55-0

పాకిస్థాన్ ఇన్నింగ్స్: ఇమాముల్ హక్ (సి) గప్టిల్ (బి) ఫెర్గూసన్ 19; ఫకర్ జమాన్ (సి) గప్టిల్ (బి) బౌల్ట్ 9; బాబర్ అజామ్ నాటౌట్ 101; హఫీజ్ (సి) ఫెర్గూసన్ (బి) విలియమ్సన్ 32; హారిస్ సోహైల్ రనౌట్ 68; సర్ఫ్‌రాజ్ నాటౌట్ 5; ఎక్స్‌ట్రాలు 7 మొత్తం: (49.1 ఓవర్లలో 4 వికెట్లకు) **241**

వికెట్ల పతనం: 1-19, 2-44, 3-110, 4-236

బౌలింగ్: బౌల్ట్ 10-0-48-1; హెన్రీ 7-0-25-0; ఫెర్గూసన్ 8.1-0-50-1; గ్రాండ్‌హోమ్ 2-0-12-0; శాంట్నర్ 10-0-38-0; నీషమ్ 3-0-20-0; విలియమ్సన్ 8-0-39-1; మన్రో 1-0-9-0

పాకిస్థాన్ 1992 = 2019

తొలి మ్యాచ్‌లో ఓటమి.. రెండో మ్యాచ్‌లో విజయం.. మూడో మ్యాచ్ వర్షార్పణం.. ఏడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై గెలుపు..! 2019 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పయనమిది. విచిత్రమేంటంటే.. పాకిస్థాన్ ప్రపంచ ఛాంపియన్‌గా ఆవిర్భవించిన 1992లో కూడా ఆ జట్టు ప్రయాణం అచ్చం ఇలాగే సాగింది. వరుసగా ఏడు మ్యాచ్‌ల ఫలితాలు పునరావృతం కావడం.. పైగా రెండు ప్రపంచకప్‌ల్లోనూ మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగించే విషయమే. ఆనాటి ప్రపంచకప్‌లో మాదిరిగానే ఈసారి పాకిస్థాన్ తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో పరాజయంపాలైంది. అప్పుడు తన ఏడో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై గెలిచి సెమీస్‌లో అడుగుపెట్టింది పాక్. ఈ సారి న్యూజిలాండ్‌నే ఓడించి సెమీస్ అవకాశాలు మెరుగు పరుచుకుంది. ఇంకా చాలా సారూప్యతలే ఉన్నాయి. 1992లోలానే ఈసారి టోర్నీ రౌండ్ రాబిన్ పద్ధతిలో సాగుతోంది. 1992కు ముందు జరిగిన రెండు ప్రపంచకప్‌ల్లో భారత్, ఆస్ట్రేలియా విజేతలుగా నిలవగా.. ఈ ప్రపంచ కప్ ముందు రెండు టోర్నీల్లో అవే జట్టు గెలవడం విశేషం. అప్పుడు పాకిస్థాన్ ఆడిన ఆరో మ్యాచ్‌లో ఆమిర్ సొహైల్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలవగా.. ఈసారి హారిస్ సొహైల్ ఆ మనత దక్కించుకున్నాడు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ అభిమానులు అప్పటిలానే ఈసారి తమ జట్టు.. ప్రపంచకప్ ఎగరేసుకుపోతుందంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

పాక్ అప్పుడు ఇప్పుడు

1992	మ్యాచ్	2019
ఓటమి	1	ఓటమి
గెలుపు	2	గెలుపు
వర్షార్పణం	3	వర్షార్పణం
ఓటమి	4	ఓటమి
ఓటమి	5	ఓటమి
గెలుపు	6	గెలుపు
గెలుపు	7	గెలుపు

భారత నం.1 ఫీల్డర్ అతడే..

జాంటీ రోడ్స్

ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా మెరుగైన స్థానంలో ఉండటానికి రవిశాస్త్రి, విరాట్ కోహ్లి, ఆర్.శ్రీధర్‌లే కారణం. ఫిట్‌నెస్ ప్రమాణాలు అందుకుంటేనే జట్టులో చోటంటూ రవిశాస్త్రి మొదట్నుంచీ చెబుతున్నాడు. ప్రపంచ క్రికెట్లో అత్యుత్తమ ఫిట్‌నెస్ కోహ్లీదే. ఫిట్‌నెస్ మంత్రాన్ని పక్కాగా అమలు చేసే వ్యక్తి శ్రీధర్. ఇదే టీమ్‌ఇండియా విజయ సూత్రం. ఫిట్‌నెస్‌పై భారత్ చాలా కసరత్తులు చేస్తుంది. స్క్వేర్‌లెగ్.. ఫైన్‌లెగ్‌లో చాహల్, బుమ్రాలు డైవ్‌లు చేస్తూ అదనపు 2 పరుగుల్ని ఆపుతున్నారు. వన్డేల్లో ఈ పరుగులే కీలకం. కొన్ని ప్రమాణాలు నిర్దేశించి శ్రీధర్ భారత ఆటగాళ్లకు ర్యాంకింగ్స్ ఇస్తున్నాడు. అందులో నంబర్‌వన్ మరెవరో కాదు రోహిత్‌శర్మ. అందరిలా నేనూ ఆశ్చర్యపోయా. అయితే అతడు మిస్ ఫీల్డింగ్ చేయడం ఎప్పుడూ కనిపించదు. ప్రస్తుత ప్రపంచకప్‌లో పాకిస్థాన్ 16 క్యాచ్‌లు జారవిడించింది. ఇంగ్లాండ్ 42 మ్యాచ్‌ల్లో 10 క్యాచ్‌లు నేలపాలు చేసింది. ఇంగ్లాండ్ పరిస్థితులు పేసర్లకు లేదా బ్యాట్స్‌మెన్‌కు అనుకూలం. ఇలాంటి సందర్భాల్లో ఫీల్డింగ్ అత్యుత్తమంగా ఉండాలి. నా దృష్టిలో భారత జట్టులో అత్యుత్తమ ఫీల్డర్ రవీంద్ర జడేజా. అతడు డైవ్‌లు చేయకపోయినా వేగం ఎక్కువ. బుల్లెట్ వేగంతో త్రో విసురుతాడు. నిలకడగా వికెట్లను జంతి గిరాటేస్తుంది. కోహ్లి సైతం గొప్ప ఫీల్డరే.

ఐఓసీ సభ్యుడిగా నరిందర్ బత్రా



లాసన్నె: ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సభ్యుడిగా భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షుడు నరిందర్ బత్రా ఎన్నికయ్యాడు. బుధవారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 62 ఓట్లకు గాను అతనికి 58 ఓట్లు వచ్చాయి. ఐఓఏ అధ్యక్ష పదవితో పాటు ఐఓసీ సభ్యుడిగా ఎన్నికైన నరిందర్ ఆ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.

మేడిగడ్డ బ్యారేజీ వద్ద బ్రెజిల్, దక్షిణాఫ్రికా యూనివర్సిటీల ఆచార్యులు

కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన విదేశీ ఆచార్యులు

ఇదో అద్భుతమంటూ ప్రశంస

మహదేవ్‌పూర్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టును బుధవారం పలువురు విదేశీ ఆచార్యులు సందర్శించారు. వారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలానికి చేరుకొని ప్రాజెక్టు నిర్మాణాలను వీక్షించారు. బ్రెజిల్‌లోని ఫెడరల్ యూనివర్సిటీ ఆఫ్ పెరనంబకో ఆచార్యులు మారియో డో కర్మో సోబరల్, డా.కారిలియోన్ వన్సైనా లీన్స్ డీ అండ్రెడ పరియస్, దక్షిణాఫ్రికా దేశంలోని దర్బన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్‌కు చెందిన ఆచార్యులు ఫ్రెడ్‌లెస్ డీజీరియో, డా.మున్వరడ్డీ ముజురు, డా. జాన్సన్ ఫెట్రూసలు ప్రాజెక్టు నిర్మాణాలపై అధ్యయనం చేశారు. తమ దేశాల్లో నీరు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యకు పరిష్కారం కనుక్కునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తెలంగాణలో నీటి సమస్య పరిష్కారానికి ఇక్కడి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తోందని తెలుసుకొని ఇక్కడికి వచ్చామన్నారు. వరంగల్ ఎన్ఐటీకి చెందిన ఆచార్యులతో కలిసి మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి పంపుహౌజ్ నిర్మాణాలను తిలకించినట్లు చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు వారికి వివరించారు. ఇలాంటి ప్రాజెక్టును నిర్మించడం అద్భుతమని ఈ సందర్భంగా విదేశీ ఆచార్యులు ప్రశంసించారు.

నేడు 'కన్నెపల్లి' పంపుల ట్రయల్ రన్

మహదేవ్‌పూర్, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధానమైన కన్నెపల్లి పంపుహౌజ్‌కు చెందిన 10 పంపుల ట్రయల్ రన్‌ను గురువారం చేపట్టనున్నట్లు ప్రాజెక్టు ఈఎన్‌సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పంపుహౌజ్ నిర్మాణంలో మొత్తం 11 పంపులున్నాయి. ఇందులో ఆరో పంపు ట్రయల్‌రన్‌ను ఈ నెల 21న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మొదటగా నీటి నిల్వను మేడిగడ్డ బ్యారేజీలో చేపడుతుండగా.. ఇందుకోసం కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారానే నీటిని ఎత్తిపోయనున్నారు. కాళేశ్వరం వద్ద నీటి మట్టం పెరుగుతుండటంతో నీటిని ఎత్తిపోసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈఎన్‌సీ వెల్లడించారు.

నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయండి

లోక్‌సభలో పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత

ఈనాడు, దిల్లీ: తన లోక్‌సభ స్థానం పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల (జేఎన్‌వీ)ను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు డాక్టర్ బొర్లకుంట వెంకటేశ్ నేత కోరారు. బుధవారం లోక్‌సభ శూన్య గంటలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పేద, రైతు కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. రామగుండంలో ఎన్టీపీసీ, బొగ్గు గనులు ఉండడంతో కార్మిక కుటుంబాలూ ఎక్కువేనన్నారు. ప్రతి జిల్లాకు ఒక జవహర్ నవోదయ విద్యాలయం ఉండాలనే ప్రభుత్వ విధానం ప్రకారం వెంటనే ఈ రెండు జిల్లాలకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటి ఏర్పాటుకు అవసరమైన భూమి, భవనాలు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.

బీమా సొమ్ము సహా రూ.25 వేలు చెల్లించండి

- ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి వినియోగదారుల కమిషన్ ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న వాహనానికి సర్వేయర్ అంచనా వేసిన సొమ్ముతో సహా రూ.1.93 లక్షలు, పరిహారం కింద రూ.25 వేలు, ఖర్చుల కింద మరో రూ.7 వేలు యజమానికి చెల్లించాలంటూ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. కరీంనగర్‌కు చెందిన బాజాసాహిద్ హుస్సేన్ ఆషార్ తన స్వరాజ్ మజ్దా వాహనానికి రూ.4.10 లక్షలకు బీమా చేయించారు. ఈ వాహనం 2009లో ప్రమాదానికి గురై డ్రైవర్ మృతి చెందాడు. యజమాని ఇచ్చిన సమాచారం మేరకు బీమా కంపెనీ సర్వేయర్ నివేదిక రూపొందించారు. వాహన యజమాని మరమ్మతుల వ్యయానికి రూ.8.81 లక్షలవుతుందనే అంచనాతో, సంబంధిత పత్రాలను బీమా కంపెనీకి పంపారు. స్పందించిన బీమా కంపెనీ మరో సర్వేయర్‌తో నష్టం అంచనా వేయించింది. ఆయన నష్టాన్ని రూ.1.40 లక్షలుగా అంచనా వేసి నివేదిక ఇచ్చారు. దీనిపై బాజాసాహిద్ జిల్లా వినియోగదారుల పోరాన్ని ఆశ్రయించగా బీమా మొత్తంలో 75 శాతం (రూ.3.07 లక్షలు)మొత్తాన్ని 9 శాతం వడ్డీతో చెల్లించాలని, ఖర్చుల కింద రూ.2 వేలు ఇవ్వాలంటూ తీర్పు వెలువరించింది. దీనిపై ఓరియంటల్ ఇన్సూరెన్స్ కరీంనగర్ శాఖ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో అప్పీలు దాఖలు చేసింది. దీనిపై కమిషన్ అధ్యక్షుడు జస్టిస్ ఎంఎస్‌కే జైశ్వాల్ విచారణ చేపట్టి జిల్లా పోరం తీర్పును సవరించారు. వాహన నష్టంపై ఇద్దరు సర్వేయర్లు నివేదికలు ఇచ్చారన్న విషయాన్ని జిల్లా పోరం పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని ప్రస్తావించారు. వాహనానికి మరమ్మతులు చేసే ఉద్దేశం యజమానికి లేదని, బీమా సొమ్ము తీసుకోవాలనే ఉద్దేశంలోనే ఉన్నారని వ్యాఖ్యానించారు. సర్వేయరు అంచనా వేసిన రూ.1.40 లక్షలతోపాటు నగదు నష్టం రూ.52 వేలు కలిపి రూ.1.93 లక్షలు చెల్లించాలని, పరిహారంగా రూ.25 వేలు, ఖర్చుల కింద రూ.7 వేలు చెల్లించాలని ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశించారు.

త్రివేణి సంగమానికి జలకళ

మహదేవ్‌పూర్, న్యూస్‌టుడే: ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. కన్నెపల్లి పంపుహౌజ్ నిర్మాణం వద్ద కట్ట వేయడంతో వరద నీరు దిగువకు వెళ్లకుండా నిలిచిపోయింది. దీంతో కాళేశ్వరం వద్ద నీటి ప్రవాహం పెరగడంతో వందిళ్లు, చిన్న చిన్న దుకాణాలు మునిగిపోయాయి. పుష్కర ఘాట్ మెట్ల వద్దకు నెమ్మదిగా నీరు చేరుతోంది. ప్రాణహిత ప్రవాహం సైతం పెరిగింది.

కాళేశ్వరంలో నీటి ప్రవాహం, నీట మునిగిన చిన్న దుకాణాలు

40 మంది విద్యార్థినులకు అస్వస్థత

నల్గొండ జిల్లా చందంపేట కస్తూర్బా పాఠశాలలో ఘటన

చందంపేట, న్యూస్‌టుడే: కలుషిత ఆహారం తిని 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కస్తూర్బా పాఠశాలలో బుధవారం చోటుచేసుకుంది. రోజు మాదిరిగా ఉదయం అల్పాహారం ఇవ్వాళ్లి ఉండగా అందుకు బదులుగా భోజనం అందించారు. ముక్కిపోయిన బియ్యం, కుళ్లిపోయిన కూరగాయలను వాడటంతో ఆహారం కలుషితమై విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు. సమాచారం అందుకున్న వైద్య బృందం పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు చికిత్సఅందించింది.

జమ్మూకశ్మీర్ అభివృద్ధిపై అమిత్‌షా సమీక్ష

ఈనాడు, దిల్లీ: కేంద్ర హోంమంత్రి హోదాలో తొలిసారి జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన భాజపా అధ్యక్షుడు అమిత్‌షా అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమల్లో ఉన్న పథకాలను సమీక్షించారు. శ్రీనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, రాష్ట్ర సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేయడం, మౌలికవసతుల కల్పన, సువరిపాలన, అన్నివర్గాలకు అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించడం, యువతకు ఉపాధికల్పన కార్యక్రమాలపై చర్చించారు.

ఆర్మూర్‌లో ఘన పతాక

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో వంద అడుగుల ఎత్తున రెపరెపలాడుతున్న జాతీయ పతాకం ఇది. 25 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు ఉన్న ఈ పతాకాన్ని పురపాలిక ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. క్లాక్‌టవర్ ముందు ఏర్పాటు చేసిన ఈ భారీ త్రివర్ణ పతాకకు ఆవిష్కర్తగా, క్లాక్‌టవర్ ప్రారంభకులుగా ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి వ్యవహరించారు.

– ఆర్మూర్, న్యూస్‌టుడే

బాలుడిపై శునకాల దాడి

బేరుమట్ల, న్యూస్‌టుడే: ఆడుకుంటున్న ఓ బాలుడిపై ఐదు శునకాలు సామూహిక దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లిలో బరిభద్రుల నవీన్(11) అనే బాలుడు తన ఇంటి ముందు ఆడుకుంటుండగా శునకాలు ఒక్కసారిగా దాడి చేసి తలపై చర్మాన్ని లాగేశాయి. కాళ్లపై పలుచోట్ల గాయపరిచాయి. తీవ్రంగా గాయపడిన నవీన్‌ను కుటుంబసభ్యులు వెంటనే చిట్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, అక్కడి నుంచి హన్మకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది.

శునకాల దాడిలో గాయపడిన నవీన్

నలుగురు విద్యార్థులు.. 8 మంది ఉపాధ్యాయులు

ఇది ఓ ప్రభుత్వ పాఠశాల. బుధవారం ఉదయం 9.30 గంటలు. ప్రార్థనలో నలుగురు విద్యార్థినులు.. వారికి తోడుగా 8 మంది ఉపాధ్యాయులు.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చాకుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిస్థితి ఇది. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవంటూ బోర్లులు దర్శనమిస్తున్నాయి. కానీ ఇక్కడ మాత్రం విద్యార్థులు లేక ఐదు బోసిపోయింది. చాకుంట పాఠశాలలో ముగ్గురు పదోతరగతి, ఒకరు ఏడో తరగతి విద్యార్థిని ఉండటం గమనార్హం. –ఈనాడు, కరీంనగర్

తగ్గిన సాగు విస్తీర్ణం

- 54 శాతం విస్తీర్ణంలోనే విత్తనాలు
- వ్యవసాయశాఖ తాజా నివేదిక

ఈనాడు, హైదరాబాద్: వర్షాలు లేక పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గినట్లు వ్యవసాయ శాఖ బుధవారం విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడించింది. ప్రస్తుత వానాకాలం(ఖరీఫ్) సీజన్‌లో ఇప్పటివరకు 8.22 లక్షల హెక్టార్లలో పంటలు సాగు కావాలి. కానీ 54 శాతం(4.45 లక్షల హెక్టార్ల)లోనే విత్తనాలు వేశారు. గతేడాది ఇదే సమయానికి సాగైన 6.46 లక్షల హెక్టార్లకన్నా 2.01 లక్షల హెక్టార్లు తగ్గడం గమనార్హం. వర్షాలు సరిగా పడక పంటల సాగు తక్కువగా ఉంది. ఇప్పటివరకు రాష్ట్ర సాధారణ వర్షపాతం 108 మిల్లీమీటర్లకు గాను 36 శాతం తక్కువగా కురిసింది. మొత్తం 23 జిల్లాల్లో సాధారణంకన్నా 20 నుంచి 70 శాతం వరకు వర్షపాతం లోటు ఏర్పడింది. ఆదిలాబాద్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో వర్షపాతం 60 శాతానికి పైగా లోటు ఏర్పడటంతో దుర్భిక్ష ఛాయలున్నాయి. ఆహార ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటల సాగు దారుణంగా తగ్గింది. వర్షాలు కురిసే అవకాశాలున్నందున సాగు విస్తీర్ణం సాధారణ స్థాయికి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా.

రాష్ట్రంలో ఇప్పటికి పంటల సాగు తీరు(హెక్టార్లు)

పంట	సాధారణం	సాగైంది
వరి	22,493	14,657
మొక్కజొన్న	83,911	15,463
జొన్న	13,141	10,620
పప్పుధాన్యాలు	99,705	26,755
ఆహారధాన్యాలు	2,19,297	67,495
నూనెగింజలు	64,040	16,984
పత్తి	5,41,185	3,44,142

Eenadu epaper

రా అధిపతిగా బాలాకోట్ వ్యూహకర్త

సామంత్ గోయల్‌కు పగ్గాలు • ఐబీ చీఫ్‌గా అర్వింద్

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం బుధవారం కీలక నియామకాలు చేపట్టింది. భారత గూఢచర్య సంస్థ.. రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్(రా) అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి సామంత్‌కుమార్ గోయల్‌ను నియమించింది. మరో కీలక పదవి అయిన ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి అర్వింద్‌కుమార్(59)ను నియమించింది. ప్రధానిసారథ్యంలోని కేబినెట్ నియామకాల కమిటీ వీటిని ఆమోదించిందని, వీరి పదవీ కాలం రెండేళ్లని సిబ్బంది మంత్రిత్వశాఖ ఉత్తర్వుల్లో తెలిపింది. ప్రస్తుత ఐబీ చీఫ్ రాజీవ్ జైన్ పదవీకాలం ఈ నెల 30తో ముగియనుండటంతో అర్వింద్ బాధ్యతలు చేపడతారు. శనివారంతో రా అధిపతి అనిల్ ధస్మాన పదవీ కాలం ముగియనుండటంతో సామంత్ బాధ్యతలు స్వీకరిస్తారు.

సామంత్ 1984 బ్యాచ్ పంజాబ్ కాడర్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం 'రా'లో ప్రత్యేక కార్యదర్శిగా పని చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో పుల్వామా ఉగ్రదాడులకు ప్రతిగా చేపట్టిన బాలాకోట్ వైమానిక దాడుల ప్రణాళికలు రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. ఉరీ ఉగ్రదాడులకు ప్రతీకారంగా 2016లో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన మెరుపు దాడుల వెనకా ఈయన పాత్ర కీలకం.

అర్వింద్‌కుమార్ 1984 బ్యాచ్ అసోం-మేఘాలయ కాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఐబీలో ప్రత్యేక డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1991 నుంచి ఐబీలో పని చేస్తున్నారు.

నేనేమీ కాంగ్రెస్ అధ్యక్షుడిని కాదు

నా నిర్ణయంలో మార్పు ఉండదు: రాహుల్

దిల్లీ: 'నేనేమీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని కాదు. నా నిర్ణయంలో మార్పు ఉండదు' అని పార్టీ ఎంపీలకు రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమి అనంతరం కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్టు రాహుల్ ప్రకటించారు. లోక్‌సభలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు బుధవారమిక్కడ సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే తమిళనాడు ఎంపీలు రాహుల్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. మిగతా ఎంపీలు వారికి మద్దతుగా మాట్లాడారు. కానీ, రాహుల్ మాత్రం ససేమిరా అన్నారు. కొత్త అధ్యక్షుడిని నియమించాలని ఇప్పటికే తాను పార్టీ వర్కింగ్ కమిటీని కోరానని, అయినా ఆ విషయంలో పురోగతి లేదని రాహుల్ అన్నట్టు సమాచారం.

దేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

తదనుగుణంగానే నడుచుకుంటాం: జయ్‌శంకర్

దిల్లీ: తమకు దేశ ప్రయోజనాలే ముఖ్యమని, రష్యా నుంచి ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థల కొనుగోలు సహా విదేశీ వ్యవహారాలన్నింటిలో అందుకు అనుగుణంగానే నడుచుకుంటామని అమెరికాకు భారత్ స్పష్టం చేసింది. మూడు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో మంగళవారం రాత్రి భారత్ చేరుకున్నారు. బుధవారం ఉదయమిక్కడ ప్రధాని మోదీతో సమావేశమైన ఆయన... అనంతరం విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్.జయ్‌శంకర్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా భారత విదేశాంగ వైఖరిని జయ్‌శంకర్ ఆయనకు తెలియజేశారు. అమెరికా ఆంక్షలు విధించినా రష్యా నుంచి ఎస్-400 క్షిపణి వ్యవస్థలు కొనుగోలు చేసేందుకు భారత్ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. చర్చల అనంతరం మంత్రులిద్దరూ మీడియాతో మాట్లాడారు.

విశ్రాంత ఉద్యోగికి రూ.100 కోట్ల ఆస్తులు!

జబల్‌పుర్: పదవీ విరమణ పొందేనాటికి సురేశ్ ఉపాధ్యాయ్ పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ విభాగంలో ఓ సబ్ డివిజనల్ స్థాయి అధికారి. అయితే, లెక్కల్లో చూపిన ఆదాయానికి, కలిగి ఉన్న ఆస్తులకు ఏ మాత్రం పొంతన లేదు. పలు ఫిర్యాదులు రావటంతో సోదాలు నిర్వహించిన మధ్యప్రదేశ్ ఆర్థిక నేర విభాగం అధికారులు ఆయన కూడగట్టిన ఆస్తులను చూసి నివ్వెరపోయారు. మంగళవారం నాటి దాడుల్లో రూ.100 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. భార్య, కుమారుడి పేర్ల మీద 70 ఎకరాల భూములున్నాయి. జేజీ బంగారం, 5 కేజీల వెండి, రూ.2.5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాజ్‌వర్ధన్ మహేశ్వరీ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీది దురహంకారం

- ఓటమిని జీర్ణించుకోలేకే ఈవీఎంలపై అనుమానాలు
- అమ్ముడుపోయారంటూ రైతులను అవమానిస్తారా?
- దుయ్యబట్టిన ప్రధాని నరేంద్ర మోదీ
- వచ్చేది నవభారతమేనని స్పష్టీకరణ

దిల్లీ: లోక్‌సభలో తన మాటలతో నిప్పులు చెరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజ్యసభలోనూ అదే వాగ్ధాటిని ప్రదర్శించారు. ప్రతిపక్షాన్ని గుక్క తిప్పుకోనివ్వకుండా చేశారు. తాను మాట్లాడట్లేదని విపక్షాలు విమర్శించిన అంశాలను ఆయన రాజ్యసభలో ప్రస్తావించారు. ప్రతిపక్ష కాంగ్రెస్ మీద విరుచుకుపడిన మోదీ.. ఎన్నికలకు సంబంధించిన విమర్శలకూ దీటుగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ పార్టీ తన దురహంకారం వల్లే ఓటమిని జీర్ణించుకోలేకపోతోందని, అందుకే ఈవీఎంలను అనుమానిస్తోందని విమర్శించారు. జమిలీ ఎన్నికల విషయంలోనూ వారి తీరు ఇలాగే ఉందని.. వాళ్లకు ఈ విషయం నచ్చినా నచ్చకపోయినా కసీసం చర్చకు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సమాధానంగా ఆయన బుధవారం కూడా దాదాపు గంటపాటు మాట్లాడారు. ప్రధాని ప్రసంగం తర్వాత ధన్యవాద తీర్మానాన్ని పార్లమెంటు ఆమోదించింది. లోక్‌సభలో ఈ తీర్మానం మంగళవారమే ఆమోదం పొందింది.

రైతులను అవమానిస్తారా?

భాజపాకు భారీ విజయాన్ని అందించినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలను అవమానిస్తోందని మోదీ మండిపడ్డారు. దీన్ని రైతులు, ప్రజాస్వామ్యం, దేశ ఓటమిగా వాళ్లు అభివర్ణిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో రైతులు రూ.2వేలకు అమ్ముడుపోయారని, మీడియా సాయంతోనే భాజపా ఎన్నికలలో నెగ్గిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారన్నారు. రైతులెవరూ అమ్మకానికి లేరని, వాళ్లు అమ్ముడుపోయారనడం 15 కోట్ల కుటుంబాలను అవమానించడమేనని దుయ్యబట్టారు. మీడియా అమ్ముడుపోయిందని చెబుతున్నప్పుడు తమిళనాడు, కేరళలోనూ అలాగే జరిగిందా అని సూటిగా ప్రశ్నించారు. అన్నీ తమ మనతలుగానే చెప్పుకొంటున్న కాంగ్రెస్ పార్టీ.. తొలిసారి రాజీవ్‌గాంధీ అసోం ఒప్పందాన్ని అంగీకరించిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదని ప్రధాని ప్రశ్నించారు.

ప్రభుత్వాన్ని అవమానిస్తే వారికి ఆనందం

రాజ్యసభ అనేది దేశ సమాఖ్య వ్యవస్థలో చాలా ముఖ్యమైనదని, అందులోని సభ్యులు ఆత్మవిమర్శ చేసుకుని.. చట్టాల రూపకల్పనలో సహకారం అందించాలని కోరారు. గతంలో రాజ్యసభలో ప్రభుత్వ నిర్మాణాత్మక పనులను అడ్డుకున్న పార్టీలను ఇటీవలి ఎన్నికలలో ప్రజలు తగిన విధంగా శిక్షించారన్నారు. ప్రతిపక్షాలకు ప్రశ్నించే హక్కు ఉంటుంది గానీ, పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకునే హక్కు ఉండబోదని మాజీ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చెప్పిన విషయాన్ని మోదీ ప్రస్తావించారు. తమకు రాజ్యసభలో అధిక్యం లేకపోవచ్చు గానీ.. ప్రజాతీర్పును సభలో గొంతు నొక్కకూడదని తెలిపారు. ప్రభుత్వాన్ని అవమానించడం ద్వారా ప్రతిపక్ష పార్టీలు రాజ్యసభలో ప్రత్యేక ఆనందం అనుభవిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడు గులాం నబీ ఆజాద్ 'పాత భారతదేశాన్నే' ఇవ్వాలని చెప్పిన విషయంపై మోదీ తీవ్రంగా మండిపడ్డారు. మన జీవితాలను సులభతరం చేసి, ఆదినీతిని అంతం చేసే నవభారతం వద్దని కొందరు అంటున్నారన్నారు. 'విలేకరుల సమావేశంలో కేబినెట్ నిర్ణయాలను చించి పారేసిన పాత భారతం కావాలా.. యుద్ధ నౌకలలో పిక్నిక్‌లకు వెళ్లిన రోజులు కావాలా, రోజుకో కొత్త కుంబకోణం వెలుగు చూడాలా, వేర్పాటువాద బృందాలకు నాయకుల మద్దతు ఉండి, రైలు టికెట్లు కావాలన్నా మధ్యవర్తులు తప్పని రోజులు కావాలా, గ్యాస్ కనెక్షన్లకు ఎంపీ లేఖలు తప్పనిసరిగా ఉండే రోజులు కావాలా, ప్రభుత్వశాఖలలో ఫ్యూన్ ఉద్యోగాలకు కూడా మౌఖిక పరీక్షలు నిర్వహించాలా'' అని ప్రశ్నించారు. దేశవాసులు ఆ పాత రోజుల్లోకి వెళ్లాలనుకోవడం లేదని, నవభారతం వచ్చి తీరుతుందని అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కూడా కాంగ్రెస్ నాయకుడేనని, అందువల్ల ఆ పార్టీ నాయకులు కసీసం ఒక్కసారైనా గుజరాత్‌లోని ఆయన విగ్రహాన్ని సందర్శించాలని సూచించారు.

ఇది మన వైఫల్యం

ఝార్ఖండ్లో ముస్లిం యువకుడిని కొట్టి చంపడం తనను చాలా బాధించిందని, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రధాని మోదీ చెప్పారు. ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, కేరళ.. ఇలా దేశంలో ఎక్కడ ఇలాంటి నేరాలు జరిగినా ఒకేలా స్పందించాలని, చట్టం తన పని చేయాలని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత కూడా బిహార్‌లో ఏఈఎస్ లాంటి వ్యాధులతో దాదాపు 130 మంది పిల్లలు మరణించడం సిగ్గుచేటని, ఇది వ్యవస్థ వైఫల్యమని అన్నారు. రాజ్యసభలో కొందరు ఝార్ఖండ్‌ను మూకదాడుల రాజధానిగా పేర్కొంటున్నారని, ఇలా ఒక రాష్ట్రం మొత్తాన్ని అవమానించడమేమిటని మోదీ ప్రశ్నించారు.

పురపాలక అధికారిపై క్రికెట్ బ్యాట్‌తో ఎమ్మెల్యే దాడి

ఇండోర్: మధ్యప్రదేశ్‌లో భాజపా సీనియర్ నేత కైలాస్ విజయ్‌వర్గియా కుమారుడు, ఎమ్మెల్యే ఆకాశ్ విజయ్‌వర్గియా ఓ పురపాలక అధికారిపై క్రికెట్ బ్యాట్‌తో దాడికి పాల్పడ్డారు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కడంతో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇండోర్‌లోని గంజి కాంపౌండ్ ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కూలగొట్టే క్రమంలో బుధవారం వాగ్వాదం చోటుచేసుకుంది. ఓ ఇంటిని కూలగొట్టేందుకు వెళ్లిన మున్సిపల్ సిబ్బందికి స్థానికుల నుంచి నిరసన ఎదురైంది. స్థానికులతో పాటు ఉన్న ఇండోర్-3 ఎమ్మెల్యే ఆకాశ్ కూల్చివేతను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆకాశ్ అనుచరులకు, అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఒక్కసారిగా వాతావరణం వేడెక్కడంతో ఆకాశ్ ఓ క్రికెట్ బ్యాట్ తీసుకొచ్చి మొబైల్‌లో మాట్లాడుతున్న ఓ అధికారిని కొట్టారు. ఆయన అనుచరులు కూడా ఆ అధికారిపై దాడిచేసి దూషించారు. పోలీసులు వెంటనే పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

ఎమ్మెల్యేకు బెయిల్ నిరాకరణ

పురపాలక అధికారిపై దాడి ఘటనలో ఎమ్మెల్యే ఆకాశ్ విజయ్‌వర్గియాను పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్ కోసం ఆయన పెట్టుకున్న విజ్ఞాపనను స్థానిక న్యాయస్థానం తిరస్కరించడంతో ఆకాశ్‌ను సాయంత్రం జైలుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యేతో పాటు మరో 10 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా ఈ ఘటనను ఆకాశ్ సమర్థించుకున్నారు. "బాజపాలో మాకు బోధించేదేమంటే.. ముందు విజ్ఞప్తి చేయడం, అనంతరం దాడి చేయడం." అని పేర్కొన్నారు.

కలలు కల్లలై.. తండ్రీకుమార్తె సమిధలై!

నదిని దాటితే కష్టాలేవీ ఉండవనుకున్నాడు! తమ కలల ప్రతిరూపమైన కుమార్తె బంగారు భవిష్యత్తుకు బాటలు వేయొచ్చనుకున్నాడు! కానీ, విధి వక్రించింది. ఆ తండ్రితోపాటు రెండేళ్ల కుమార్తె ప్రాణాలనూ బలీకొనుకుంది. మెక్సికోలోని టమౌలిపాస్ రాష్ట్రంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఎల్ సాల్వడార్‌కు చెందిన 25 ఏళ్ల ఆస్కార్ మార్టినెజ్ రామిరెజ్ తన భార్య, రెండేళ్ల కుమార్తె వాలెరియా కలిసి అమెరికాకు వలస వెళ్లాలనుకున్నాడు. అందులో భాగంగా మెక్సికోలోని రియో బ్రావో నదిని దాటాలని నిర్ణయించుకున్నాడు. కుమార్తెను ప్రమాదకరంగా తన టీషర్ట్‌లోకి చొప్పించుకొని, భార్యతో కలిసి ఆదివారం నదిలోకి దిగాడు. ప్రవాహం ఉధృతంగా ఉండటంతో రామిరెజ్, అతడి కుమార్తె నదిలో మునిగి మృత్యువాతపడ్డారు. అతడి భార్య మాత్రం ప్రాణాలతో ఒడ్డుకు చేరుకోగలిగింది.

।నుంచి సుప్రీంలో కొత్త రోస్టర్ విధానం

ఈనాడు - దిల్లీ

వేసవి సెలవుల అనంతరం జులై 1 నుంచి సుప్రీంకోర్టు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి కొత్త రోస్టర్ విధానాన్ని ప్రకటించారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాల(పిల్)ను ఇకపై సీనియర్ న్యాయమూర్తులతో కూడిన ఐదు ధర్మాసనాలు విచారించనున్నాయి. గతంలో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనంతో పాటు జస్టిస్ మదన్ బి లోకుర్ (ఈయన పదవీ విరమణ చేశారు) ధర్మాసనం మాత్రమే పిల్‌లను విచారించేది. తాజా రోస్టర్ విధానం ప్రకారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి ధర్మాసనంతో పాటు జస్టిస్ ఎస్ఏ బాబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ అరుణ్‌మిశ్ర, జస్టిస్ ఆర్ఎఫ్ నారీమన్ ధర్మాసనాలు కూడా పిల్‌లను వింటాయి. ఈ ధర్మాసనాలకు ఆయా వ్యాజ్యాలను ప్రధాన న్యాయమూర్తి కేటాయిస్తారు. ఎన్నికల అంశాలను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనంతోపాటు జస్టిస్ ఎస్ఏ బాబ్డే ధర్మాసనం కూడా విచారించనుంది. కోర్టు ధిక్కార వ్యాజ్యాలను జస్టిస్ అరుణ్ మిశ్ర, జస్టిస్ యు.యు.లలిత్ ధర్మాసనాలు విచారిస్తాయి. కొత్త రోస్టర్ ప్రకారం.. జస్టిస్ ఎంఎం శాంతన గౌదర్, జస్టిస్ అబ్దుల్ నజీర్ కూడా ధర్మాసనాలకు నేతృత్వం వహించనున్నారు.

ఆటో ప్రయాణం మరింత భద్రం!

దిల్లీ: రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించేవారిని లక్ష్యంగా చేసుకుని దోపిడీలు, అమాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సమస్యపై దృష్టి సారించిన 'గూగుల్ మ్యాప్స్'... ప్రయాణికుల భద్రతను పెంపొందించేలా సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఆటోలు, క్యాబ్‌లలో ప్రయాణించే వారి భద్రతకు డోకా లేకుండా 'స్టే సేఫర్' ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. "అనుకున్న దారిలో కాకుండా మరో మార్గంలోకి వాహనం వెళ్లగానే... వినియోగదారుల కుటుంబ సభ్యులు, మిత్రులకు వాహనం వెళ్తున్న మార్గాన్ని ఈ ఫీచర్ తెలియజేస్తుంది. అంతేకాదు. వాహనం ప్రస్తుతం ఎక్కడుందో తెలుసుకునేలా 'లైవ్ స్టేటస్'ను కూడా వారికి అందుబాటులో ఉంచుతుంది. తద్వారా ఆపదలో ఉన్నవారిని చేరుకోవడం సులభమవుతుంది" అని గూగుల్ మ్యాప్స్ ప్రొడక్ట్ మేనేజర్ ఆమంద బిషప్ తెలిపారు.

ఎలా పనిచేస్తుందటే...

క్యాబ్ లేదా ఆటో డ్రైవరు గూగుల్ సూచించిన మార్గాన్ని వీడి ఆర కిలోమీటరు దూరం ప్రయాణించగానే ఈ అప్లికేషన్ ప్రయాణికుల మొబైల్ ఫోన్‌ను మోగిస్తుంది. దారి తప్పారన్న సందేశంతో వారిని హెచ్చరిస్తుంది. ప్రయాణికులు ఆ నోటిఫికేషన్‌ను ట్యాప్ చేయడం ద్వారా అసలు మార్గానికి తాము ఎంతదూరంలో ఉన్నామో తెలుసుకోవచ్చు. ఆ వెంటనే 'లైవ్ లొకేషన్'ను బంధువులు, మిత్రులతో షేర్ చేసుకోవచ్చు.

'గూగుల్ మ్యాప్స్' కొత్త ఫీచర్

- స్మార్ట్‌ఫోన్‌లో తాజా వెర్షన్‌లోని 'గూగుల్ మ్యాప్స్' అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- చేరుకోదలచిన గమ్యస్థానానికి ప్రత్యామ్నాయ మార్గాలేంటో తెలుసుకునేందుకు 'గెట్ డైరెక్షన్స్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- తర్వాత 'స్టే సేఫర్' ఆప్షన్‌పై ట్యాప్ చేయాలి.
- అప్పుడు ఒక మెనూ బార్ తెరుచుకుంటుంది. అందులో 'షేర్ లైవ్ ట్రిప్' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకుని, దానిని మీకు ఇష్టమైన వ్యక్తుల ఫోన్ నంబర్లకు పంపాలి.
- 'గెట్ ఆఫ్-రూట్ అలర్ట్స్' ఆప్షన్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా... వాహనాన్ని డ్రైవరు నిర్దేశిత మార్గంలో తీసుకువెళ్తున్నాడో లేదో తెలుసుకోవచ్చు.

రూ.9,778 కోట్ల ఆస్తుల జప్తు

- 'స్టెర్లింగ్ బయోటెక్' మోసం కేసు

దిల్లీ: గుజరాత్‌కు చెందిన ఫార్మా సంస్థ.. స్టెర్లింగ్ బయోటెక్‌కు సంబంధించిన బ్యాంకు మోసం, మనీలాండరింగ్ కేసుల్లో రూ.9,778 కోట్ల విలువైన ఆస్తుల్ని ఈడీ జప్తు చేసింది. ఇందులో నైజీరియాలోని నాలుగు చమురు రిగ్గులు, ఓఎంఎల్ 143 అనే చమురుక్షేత్రం, తుల్జాభవాని, వరింద, భవ్య, బ్రహ్మణీఈటీసీ అనే పేర్లతో పనామాలో రిజిస్టరైన నాలుగు నౌకలు, సైట్‌ఎల్ఎల్సీ పేరుతో అమెరికాలో రిజిస్టరైన ఓ విమానం, లండన్‌లోని విలాసవంతమైన ఫ్లాట్ ఉన్నాయి. నౌకల హోల్డింగ్ కంపెనీగా అట్లాంటిక్ బ్లూవాటర్ సర్వీసెస్ నమోదైంది. సదరు ఆస్తుల జప్తునకు పీఎంఎల్ఏ చట్టం కింద ఆదేశాలు జారీ చేసినట్లు ఈడీ తెలిపింది. ఈడీ జారీ చేసిన అతిపెద్ద ఆస్తుల జప్త ఆదేశాల్లో ఇదొకటని అధికారులు తెలిపారు. ఇందులో ఎక్కువ భాగం విదేశాల్లోని ఆస్తులే ఉన్నాయి.

గుజరాత్ వడోదరకు చెందిన ఫార్మా కంపెనీ, దాని ప్రమోటర్లు నితిన్ సందేసరా, చేతన్ సందేసరా, దీప్తి సందేసరా రూ.8,100 కోట్ల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. వీరంతా పరారీలో ఉన్నారు. వీరికి ఉన్నత స్థాయి రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఈడీ, సీబీఐ, ఆదాయపన్ను విభాగం దర్యాప్తు నిర్వహిస్తున్నాయి. ఈ కేసులో ఈడీ గతంలో రూ.4,730 కోట్ల విలువైన ఆస్తుల్ని జప్తు చేసింది. స్టెర్లింగ్ గ్రూపు ప్రధాన ప్రమోటర్లు రుణంగా తీసుకున్న నిధుల్ని నైజీరియాలోని తమ చమురు వ్యాపారం కోసం తరలించడమే కాకుండా వ్యక్తిగత అవసరాలకూ వాడుకున్నారని ఈడీ తెలిపింది. దేశీయంగా, విదేశాల్లోని పలు సంస్థల ద్వారా రుణ నిధుల్ని దారిమళ్లించినట్లు పేర్కొంది. రుణాల్ని మంజూరు చేసేటప్పుడు ఆర్‌బీఐ విధించిన నిబంధనల్ని ఉల్లంఘిస్తూ రూ.4,500 కోట్ల నిధుల మేర ఎస్‌బీఎల్‌సీ లేఖల ద్వారా అవకతవకలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ తెలిపింది. సదరు కంపెనీ ఆంధ్రాబ్యాంకు నేతృత్వంలోని కన్సార్షియం నుంచి రూ.5,383 కోట్ల రుణాల్ని తీసుకోగా, ఇప్పుడవి నిరర్థక ఆస్తులుగా మారాయనే ఆరోపణలున్నాయి. మొత్తంగా రూ.8,100 కోట్ల మేర రుణమోసానికి పాల్పడినట్లు తేలింది. బ్యాంకు రుణ కుంబకోణం కేసుల ప్రమోటర్లు దేశీయంగా 249, విదేశాల్లో 96 డొల్ల కంపెనీల్ని ఏర్పాటు చేసినట్లు ఈడీ ఆరోపించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, అభియోగపత్రం ఆధారంగా ఈడీ బ్యాంకు రుణం మోసం కేసులో క్రిమినల్ కేసును నమోదుచేసింది. పరారీలో ఉన్న ప్రమోటర్లు విదేశాల్లో ఉన్నట్లు సమాచారం ఉండటంతో వారిని తీసుకొచ్చేందుకు భారత్ యత్నిస్తోంది.

ప్రతిపక్ష నేతను నియమించాలి

- స్పీకర్ తన చట్టబద్ధ విధి నిర్వర్తించాలి
- దిల్లీ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు

ఈనాడు, దిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేతను నియమించేలా స్పీకర్‌ను ఆదేశించాలని దిల్లీ హైకోర్టులో బుధవారం వ్యాజ్యం దాఖలైంది. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయవాదులు మన్మోహన్ సింగ్ నరులా, సుస్మితాకుమారి కోరగా.. అందుకు జస్టిస్ త్యాగీసింగ్, జస్టిస్ మనోజ్‌కుమార్ ఓఢ్రాలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ప్రతిపక్ష నేతను నియమించాల్సిన తన చట్టబద్ధమైన విధిని లోక్‌సభ స్పీకర్ నిర్వర్తించడం లేదని న్యాయవాదులు వాదించారు. ప్రతిపక్ష నేత పదవిని కోరుతున్న పార్టీ సభలో అతిపెద్ద ప్రతిపక్షమా కాదా అన్న విషయాన్ని మాత్రమే స్పీకర్ చూడాలన్నారు. లోక్‌సభలో ఒక సభ్యుడిని విపక్షనేతగా గుర్తించడం అన్నది రాజకీయాల కోసమో లేదా లెక్కలు చూసుకుని తీసుకోవాల్సిన నిర్ణయమో కాదని... ఇది చట్టబద్ధంగా తీసుకోవాల్సిన నిర్ణయమని చెప్పారు. 1977 నాటి పార్లమెంటు చట్టంలోని 'ప్రతిపక్ష నేత జీతభత్యాల' అంశం ప్రకారం. ప్రతిపక్షంలో అతిపెద్ద పార్టీ నాయకుడిని ప్రతిపక్ష నేతగా గుర్తించాలని మాత్రమే ఉందని వ్యాజ్యంలో పేర్కొన్నారు. ఆ చట్టంలో సభలో ఉన్న మొత్తం ఎంపీలలో 10% ఉన్న పార్టీనే ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలన్న నిబంధన లేదని గుర్తుచేశారు.

కొంచెం ఇష్టం... కొంచెం ఆశీర్వాదం

- పట్టణాల్లో మారుతున్న వివాహాల ముఖచిత్రం
- మహిళకు పెరుగుతున్న నిర్ణయాధికారం
- ఐరాస నివేదిక



ఐరాస: జీవిత భాగస్వామి ఎంపికలో ఆడపిల్లలే నిర్ణయాలు తీసుకుని.. పెద్దల అంగీకారంతో చేసుకుంటున్న వివాహాల సంఖ్య భారత్‌లో పెరుగుతున్నట్లు ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక వెల్లడించింది. పెద్దలు సూచించిన సంబంధాల్లో నుంచి తామే స్వయంగా ఎంపిక చేసుకుని, ఓ నిర్ణయం తీసుకుని వివాహబంధంలోకి అడుగుపెడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో ఈ పరిణామాలు అధికంగా కనిపిస్తున్నాయంది. ఒక్కమాటలో చెప్పాలంటే పూర్తిగా పెద్దలే కుదిర్చే పెళ్లిళ్ల స్థానంలో ఆడపిల్లలే యోచించి నిర్ణయించుకుంటున్న వివాహాలు పెరుగుతున్నాయన్నది ఐరాస నివేదిక సారాంశంగా ఉంది. ఈ మార్పు కాపురాల్లో కలహాలు, హింస తదితర అననుకూల పరిణామాలకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఐరాస నివేదిక అభిప్రాయపడింది. అంతేకాదు, కుటుంబ ఆర్థిక వ్యవహారాలు, కుటుంబనియంత్రణ తదితర కీలక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయానికి ప్రాధాన్యం లభిస్తోందని కూడా పేర్కొంది. 'ప్రపంచంలో మహిళల ప్రగతి 2019-2020-మారుతున్న ప్రపంచంలో కుటుంబ వ్యవస్థలు' పేరుతో మంగళవారం విడుదలైన నివేదిక ఈ వివరాలను వెల్లడించింది.

భారత్‌లో మెల్లమెల్లగా..

భారతదేశంలో పెళ్లిళ్లను పెద్దలే కుదర్చడం తరతరాలుగా వస్తోంది. ఇలాంటి సందర్భాల్లో కాబోయే భర్త ఎంపికలో తన మనోభీష్టాన్ని వ్యక్తపరచి ఓ నిర్ణయాన్ని వెలిబుచ్చే అవకాశం అమ్మాయిలకు చాలా తక్కువగా ఉంటోందని కూడా ఐరాస నివేదిక విశ్లేషించింది. తన కాబోయే భర్తను ఏకంగా పెళ్లిపీటల మీదే తొలిసారి చూసే సందర్భాలూ అనేకం. అయితే, ఈ పరిస్థితి కాలక్రమేణా మారుతూ వస్తోందని ఐరాస పేర్కొంది. ముఖ్యంగా పట్టణప్రాంతాల్లో ఈ మార్పు విస్పష్టంగా కనిపిస్తోందని తెలిపింది. ఇక, సంబంధాల ఎంపికలో మాత్రమే కుటుంబ సభ్యుల సాయాన్ని తీసుకుని, వారి సూచనలను జాగ్రత్తగా పరిగణించి...యువతులే స్వయంగా అన్ని అంశాలను బేరీజు వేసుకుని చూసి మరీ నిర్ణయాలు తీసుకుంటున్న సందర్భాలూ పెరుగుతున్నాయి.

» నిర్ణయాత్మక పాత్రలో..

సొంతనిర్ణయం, పెద్దల ప్రమేయం కలగలిసిన పెళ్లి చేసుకున్న సందర్భాల్లో ఆ సంసారంలో కీలక నిర్ణయాల్లో మహిళ పాత్ర బలంగా ఉంటోంది. పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకున్న వారి కంటే ఇలాంటి పెళ్లి చేసుకున్న మహిళలకు ఆర్థిక, కుటుంబ నియంత్రణ, ఎంతమంది సంతానం ఉండాలి తదితర అంశాలపై తమదైన నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ మూడురెట్లు అధికంగా ఉన్నట్లు ఐరాస విశ్లేషించింది. ఎవరి తోడూ లేకుండా అనుకున్నప్పుడు తన బంధుమిత్రులను కలుసుకోవడానికి వెళ్లే అవకాశాలూ రెండు రెట్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇక, సొంతనిర్ణయంతో చేసుకున్న పెళ్లిళ్లలో మహిళలపై గృహహింస కూడా దాదాపు తక్కువేనన్నది ఐరాస విశ్లేషణ ఉంది.

» తగ్గని వరకట్నం..

భారత్, బంగ్లాదేశ్‌లలో చట్టాలు చేసినా...ఉద్యమాలు నడిపినా కూడా వరకట్న సమస్య కొనసాగుతూనే ఉందన్నది ఐరాస నివేదిక సారాంశంగా ఉంది. దక్షిణాసియాలో వరకట్న ప్రభావం తగ్గలేదు. భారత్‌లో ఆర్థిక సరళీకరణలతో వరకట్న దురాచారం సంపన్నశ్రేణి నుంచి మధ్య తరగతికీ, హిందువుల్లోని వివిధ కులాలకు, క్రైస్